సాక్షి 24|7

కృష్ణాజిల్లా

గురువారం 24-8-2017





మధ్యాహ్న భోజనంలోకి వారంలో మూడు రోజులు గుడ్డు..విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేస్తున్నాం.. గుడ్డు తిని వెరీ గుడ్డుగా చదువుకోవాలి. ఇదీ ప్రభుత్వ ఆర్భాటం..ఈ మాటలు వినడానికి చాలా పొష్టికంగా ఉన్నాయి. కానీ పాఠశాలలకు వెళ్లి పిల్లల పళ్లెంలో చూస్తే గుడ్డు ఎక్కడబ్బా అని వెతుక్కోవాల్సిన పరిస్థితి. గాడిద గుడ్డు ఇంకెక్కడ నుంచి తెచ్చి పెట్టాలి.. వచ్చేదే ఇవి..ఇచ్చేదే ఇవి..ఇదీ ఏజెన్సీ నిర్వాహకుల నిట్టూర్పు.

గాడిద గుడ్డు



ఈ ఫొటోలోని విద్యార్థిని పేరుపోగు ఏసమ్మ. గుంటూరు జిల్లా వినుకొండలో ఎనిమిదో తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం కింద ఇచ్చిన ఉడికించిన గుడ్డు పైన పెచ్చులు ఊడిరాలేదు. బలవంతంగా పెచ్చులు తీయగా, లోపల సగం గుడ్డు మాత్రమే ఉంది. గతంలో పెద్ద గుడ్డు ఇచ్చే వారని, ప్రస్తుతం చిన్నవి ఇస్తున్నారని ఏసమ్మ తెలిపింది. గుడ్లు ఉడికించిన తర్వాత వాసన వస్తున్నాయని చెప్పింది.

6,735	కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలు
6.91 లక్షలు	రెండు జిల్లాల్లోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేస్తున్న పిల్లలు
50 క్యాలరీలు	25 గ్రాముల గుడ్లు ఇస్తుండటంతో 50 క్యాలరీల పోషకాలు కూడా అందని పరిస్థితి
70 క్యాలరీలు	45 గ్రాముల బరువైన గడ్డు ఇస్తే 70 క్యాలరీల పోషకాలు అందుతాయి

13లో



మహా గణపతిం భజే..

■ విజయవాడ గాంధీనగర్‌లోని జింఖానా మైదానంలో 72 అడుగుల భారీ మట్టి వినాయకుడు కొలువుదీరాడు. ఢూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యాన నిర్వహించే వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా వినాయకుడి విగ్రహాన్ని సిద్ధం చేశారు. శుక్రవారం నుంచి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించి... విగ్రహం ఉన్న చోటే నిమజ్జనం చేస్తారు.

కాయ్.. రాజా కాయ్

- నంద్యాల ఉప ఎన్నిక ఫలితంపై రాజధానిలో ఆసక్తి
- రూ.150కోట్లకు చేరుకున్న బెట్టింగులు
- 28వ తేదీకి రూ.300 కోట్లకు పెరుగుతుందని అంచనా

12లో

నవ ప్రకాశం

ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బ్రిటీష్ పాలకుల తుపాకీ తూటాలకు ఎదురు నిలిచిన మహనీయుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు విద్యార్థులకు సూచించారు.

వివరాలు లోపలి పేజీలు, మెయిన్‌లో



■ విజయవాడ సిద్ధార్థ మహిళా కళాశాలలో టంగుటూరి జయంతి వేడుకలకు హాజరైన విద్యార్థినులు, ఆకట్టుకున్న డప్పు ప్రదర్శన



ఫొటోలు : కందుల చక్రపాణి

■ తుమ్మలపల్లి కళాక్షేత్రం ఎదుట ప్రకాశం పంతులు విగ్రహం వద్ద జరిగిన వేడుకలకు హాజరైన విద్యార్థులు

అందరికి రుణాలు ఇవ్వాల్సిందే

రికవరీకి వెళితే ఓ బ్యాంక్ మేనేజర్‌ను చితక్కొట్టారు. యూనిట్లు పెట్టకుండానే రుణాలు ఇవ్వమంటున్నారు. బకాయిలు ఎగ్గొట్టిన వారికి కొత్తగా సబ్సిడీ రుణాలు ఇవ్వాలా? హౌసింగ్ లోన్ ఉన్న వాళ్లకి కొత్తలోన్లు ఇస్తే తిరిగి కట్టగలరా?. రుణ లబ్ధిదారుల ఎంపిక, కేటాయింపు ఇబ్బందిగా ఉంటోంది. ఓబీఎంఎంఎస్ సాఫ్ట్‌వేర్ సమస్యను పరిష్కరించాలి. - బ్యాంకర్లు

గత ఏడాది 2,281 యూనిట్లకు రుణాలు మంజూరు చేయాలన్నది లక్ష్యం. మీరు (బ్యాంకర్లు) ఇచ్చింది 1,105 యూనిట్లే. ఈ ఏడాది 4,287 యూనిట్లు మంజూరు చేయాలన్నది లక్ష్యం. నగర పాలక సంస్థ వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ చేసింది రూ.70 కోట్లు. రుణాల మంజూరు ఆధారంగా డిపాజిట్లు మారుస్తాం. లక్ష్యాన్ని చేరుకోని బ్యాంకర్లపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తాం. - కమిషనర్ జె.నివాస్



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ జె.నివాస్

- అనవసర అపోహలొద్దు
- లోన్లు ఇవ్వకపోతే మా డిపాజిట్లు మార్చేస్తాం
- బ్యాంకర్ల సమావేశంలో కమిషనర్
- నేటి నుంచి రుణ లబ్ధిదారుల ఎంపిక సదస్సులు

విజయవాడ సెంట్రల్ : లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాల్సిందేనని కమిషనర్ జె.నివాస్ స్పష్టం చేశారు. నగరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు సంబంధించి టౌన్ లెవల్ బ్యాంకర్ల సమావేశాన్ని బుధవారం కౌన్సిల్ హాల్లో నిర్వహించారు. గత ఏడాది బ్యాంకర్లు రుణాలు సక్రమంగా మంజూరు చేయకపోవడంతో 800 మంది ఎస్సీ లబ్ధిదారులు నష్టపోయారన్నారు. ఈ ఏడాది నిర్ధేశిత లక్ష్యాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేయాల్సిందేనన్నారు. ధ్రువీకరణ పత్రాలు, సాల్వెన్సీ, నోడ్యూస్ సర్టిఫికెట్ల పేరుతో లబ్ధిదారుల్ని ఇబ్బందులు పెట్టొద్దన్నారు. అత్యధిక రుణాలు మంజూరు చేసిన బ్యాంకుల్లోనే కార్పొరేషన్ డిపాజిట్లు వేయడం జరుగుతుందని తెలిపారు. అనవసర అనుమానాలు వీడి సానుకూల దృక్పథంతో ఆలోచన చేయాలన్నారు. కొన్ని బ్యాంకుల అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్‌బీఐ నుంచి ఉన్నతాధికారులు రాకపోవడంపై ప్రశ్నించారు. రుణాల మంజూరుకు సంబంధించి 24, 28, 29 తేదీల్లో సర్కిళ్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 30వ తేదీలోపు లబ్ధిదారుల్ని ఖారారు చేసి వచ్చే నెలాఖరులోపు నూరుశాతం రుణాలను అందించాల్సిందేనన్నారు.

బ్యాంకులు ఎవరి సొత్తూ కాదు

లోన్ రికవరీకి వెళ్లిన ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ మేనేజర్‌ను ఒక లబ్ధిదారుడు చితక్కొట్టాడని ఫిర్యాదు చేసినా చర్యలు లేవని ఓ బ్యాంకరు ఆరోపించడంపై మేయర్ కోనేరు శ్రీధర్ తీవ్రంగా స్పందించారు. పరిస్థితి అంతవరకు ఎందుకొచ్చిందో చెప్పాలన్నారు. కార్పొరేషన్ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకొనేవారిమన్నారు. నగరంలో 180 బ్యాంకులు ఉన్నాయి. గత ఏడాది లక్ష్యంలో సగం మాత్రమే రుణాలు మంజూరు చేశారు. సమీక్ష సందర్భంగా మంత్రికి సమాధానం చెప్పలేకపోయా. బ్యాంకు ఎవరి సొత్తు కాదు. పేదలకు రుణాలు అందించి ఆర్థిక అభివృద్ధి చేయాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందని చెప్పారు. ఈ ఏడాది 16,600 మంది దరఖాస్తు చేసుకుంటే 4,227 మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. డెప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణారావు మాట్లాడుతూ రుణాల మంజూరులో బ్యాంకర్లు ఇబ్బందులు పెడుతున్నారని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారన్నారు. మీ సహకారం ఉంటేనే పూర్తిస్థాయిలో రుణాలను అందిచగలుగుతామని పేర్కొన్నారు. అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ పీవో ఎంవీ.సత్యనారాయణ, బీసీ, కాపు కార్పొరేషన్ ఏఈఈ సుబ్రహ్మణ్యం, మైనార్టీ కార్పొరేషన్ అధికారి ఫర్జనాబేగం, రుణ మంజూరు స్క్రీనింగ్ కమిటీ మెంబర్ కె.అనూరాధ, టీడీపీ ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా చర్యలు

కలెక్టర్ బి.లక్ష్మీకాంతం



విజయవాడ : జిల్లాలో గృహ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యకార్యదర్శి దినేష్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో గృహ నిర్మాణాల్లో ప్రగతిని వివరించారు. కొంతమంది లబ్ధిదారుల బ్యాంక్ కోడ్ నంబరులో దోషాలు ఉన్నందున వాటిని సరిచేసి గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్టీఆర్ గ్రామీణ పథకంలో 40 శాతం ప్రగతి సాధించామని, శుక్రవారం నాటికి 50 శాతం చేరుకోవటం జరుగుతుందని చెప్పారు. గృహ నిర్మాణంలో నిర్ధేశించిన లక్ష్యాలను ఆగస్టు 31 నాటికి చేరుకుంటామని పేర్కొన్నారు. సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ పథకం కింద ఇప్పటికే 394 యూనిట్లు మంజూరు చేశామని, సెప్టెంబర్ 15 నాటికి లక్ష్యాలు సాధించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీడియా కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, డీఆర్వో ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈవోగా కె.శ్రీదేవి



చిలకలపూడి (మచిలీపట్నం) : జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా కె.శ్రీదేవిని నియమిస్తూ బుధవారం పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి జీవో ఆర్‌టీ నంబరు 567ను విడుదల చేశారు. ఇప్పటి వరకు జిల్లా పరిషత్ ఇన్‌చార్జి సీఈవోగా ఎన్‌వీవీ సత్యనారాయణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలోపూర్తిస్థాయిలో సీఈవోగా పనిచేసిన బి.నాగార్జునసాగర్ బదిలీ అయిన అనంతరం ఇన్‌చార్జిగా పశుసంవర్ధకశాఖ జేడీ టి.దామోదరనాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్‌వీవీ సత్యనారాయణ ఇన్‌చార్జిలుగా పనిచేశారు. పూర్తిస్థాయిలో కె.శ్రీదేవిని సీఈవోగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీదేవి 2007లో ప్రకాశం జిల్లా డీపీవోగా ఉద్యోగపర్వం ప్రారంభించారు. అనంతరం బాపట్ల ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్, కాళహస్తి ట్రైనింగ్ సెంటర్లలో పనిచేశారు. గుంటూరు డీపీవోగా పనిచేస్తూ మళ్లీ బాపట్ల ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించారు. అక్కడి నుంచి కృష్ణా జిల్లా సీఈవోగా వచ్చారు.

‘లిఫ్ట్’లను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది


మాట్లాడుతున్న రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు వై.కేశవరావు

చందర్లపాడు (నందిగామ) : రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. స్థానిక రామాలయంలో బుధవారం ఏపీ రైతు సంఘం చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ఎత్తిపోతల పథకం అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు వై.కేశవరావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కృష్ణా నదిలో డ్రెజ్జింగ్ చేపట్టడం వల్ల ఎత్తిపోతల పథకాలకు కలుగుతున్న అనర్థాలపై సమావేశంలో ప్రధానంగా చర్చించారు. లిఫ్ట్‌లకు నీరందేల ప్రత్యామ్నాయ మార్గాలను చూపిన తరువాత డ్రెజ్జింగ్ చేసుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయమై రానున్న రోజుల్లో రైతులతో కలసి మరిన్ని పోరాటాలు చేస్తామని వెల్లడించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్య చౌదరీ మాట్లాడుతూ డ్రెజ్జింగ్ వల్ల ఉస్తేపల్లి నుంచి ఏటూరు వరకు ఉన్న లిఫ్ట్‌లకు నీరందడం లేదన్నారు. సమావేశంలో రైతు సంఘ నేతలు ఆంజనేయులు, యార్లగడ్డ జోయ, తుమ్మల నాగేశ్వరరావు, సీపీఎం నేత చనమోలు సైదులు, సయ్యద్ ఖాశిం, నందిగామ ఏఎంసీ మాజీ చైర్మన్ పాలేటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వీనులవిందుగా సినీ సంగీత విభావరి

విజయవాడ కల్చరల్ : ప్రమోద ఆర్ట్స్, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ, తెలుగు కళావాహిని సంస్థలు సంయుక్తంగా గాంధీనగర్‌లోని కౌతా పుర్ణానందం విలాస్‌లో బుధవారం నిర్వహించిన సినీ సంగీత విభావరి వీనులవిందుగా సాగింది. టంగుటూరి ప్రకాశం జయంతి సందర్భంగాగాయకులు దేశభక్తి గీతాలను ఆలపించారు. సూరంపూడి సీతారాం, మీనాకుమారి, టీవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలను చింతకాయల చిట్టిబాబు ప్రారంభించారు. శ్రీకళాభారతి అధ్యక్షుడు శింగం శెట్టి పెద బ్రహ్మం పాల్గొన్నారు. గురువారం హనుమంతరాయ గ్రంథాలయంలో సినీ సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చందన సురేష్ తెలిపారు.

కార్యదర్శికి మూడేళ్లు జైలు

అవనిగడ్డ : చల్లపల్లి మండలం లక్ష్మీపురం సొసైటీలో నిధులు దుర్వినియోగానికి పాల్పడిన కేసులో కార్యదర్శి పంచకర్ల కన్యానాగేశ్వరరావుకు మూడేళ్ల జైలుశిక్ష విధిస్తూ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి హెచ్.అమరరంగేశ్వరరావు బుధవారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. సొసైటీలో 2003లో నిధులు దుర్వినియోగం చేసిన ఘటనపై నాగేశ్వరరావుతో పాటు 17 మందిపై కేసు నమోదైంది. ఈ మేరకు రికార్డులు తారుమారు చేసినందుకు రెండేళ్లు, సంస్థను మోసం చేసినందుకు రెండేళ్లు, నిధులు దుర్వినియోగానికి మూడేళ్లు ఏకకాలంలో శిక్షలు అనుభవించేలా జడ్జి తీర్పు చెప్పారు. వీటితో పాటు రూ.10 వేలు జరిమానా విధించగా, మిగిలిన 17 మందిపై నేరం రుజువు కాకపోవడంతో కేసు కొట్టివేశారు.

పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం


- లక్ష్మి మార్కెటింగ్ గోడౌన్‌లో ప్రమాదం
- ఆహుతైన గృహోపకరణాలు
- షార్ట్‌సర్క్యూట్ కారణమని ప్రాథమిక నిర్ధారణ

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమం) : వన్‌టౌన్‌లో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. రద్దీగా ఉండే పాతబస్తీలో బుధవారం చోటుచేసుకున్న ఈ ప్రమాదం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఇమామ్ పంజా వీధిలోని దివ్య కాంప్లెక్స్ భవనంలో మహావీర్ జోగురాజ్‌షా లక్ష్మి మార్కెటింగ్స్ పేరుతో గృహోపకరణాల వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాడు. భవనం కింద దుకాణం కొనసాగుతుండగా మొదటి అంతస్తులో గోడౌన్‌గా వాడుకుంటున్నారు. గోడౌన్‌లో సాయంత్రం 6.30 గంటల సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో చిన్నపాటి మంటలు కనిపించాయి. స్థానికుల సాయంతో వాటిని ఆర్పుతుండగా మంటలు పెద్దవయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అందరూ మంటలు నిలిచిపోయాయనుకొని వెనుతిరిగారు. అయితే రాత్రి 8 గంటల సమయంలో మళ్లీ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది మళ్లీ వచ్చి రాత్రి పది గంటల వరకు మంటలను అదుపు చేసేందుకు శ్రమించాల్సివచ్చింది. అగ్నిప్రమాదంతో గోడౌన్ శ్లాబు కూలిపోయింది.

సుమారు రూ.25 లక్షల నష్టం?

అగ్నిప్రమాదం వల్ల సుమారుగా పాతిక లక్షల మేర ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చని వ్యాపారులు చెబుతున్నారు. దుకాణ యజమాని మాత్రం అంచనా వేయలేమన్నారు. సీఐ కాశీవిశ్వనాథ్, ఎస్‌ఐ వర్మ మంటలు ఆర్పడంలో అగ్నిమాపక శాఖతో కలిసి పనిచేశారు.


మొదటి అంతస్తులో ఎగసిపడుతున్న మంటలు


మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు కార్బన్‌డైయాక్సైడ్‌ను చల్లుతున్న అగ్నిమాపక సిబ్బంది

పోరాటయోధుడు ప్రకాశం పంతులు

కోనేరు సెంటర్ (మచిలీపట్నం) :

తెల్లదొరల గుండెల్లో దడ పుట్టించిన పోరాటయోధుడు ప్రకాశం పంతులు అని పలువురు వక్తలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశంపంతులు జయంతి వేడుకలు మచిలీపట్నంలో బుధవారం ఘనంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, విద్యా సంస్థలు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. జిల్లా అధికారులు.. విద్యార్థులతో కలిసి స్థానిక రేవతి సెంటర్ నుంచి కోనేరు సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కోనేరు సెంటర్‌లో టంగుటూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రకాశం పంతులు పాత్రను వివరించారు. బందరు ఆర్డీవో పి.సాయిబాబు మాట్లాడుతూ దేశభక్తి, నిస్వార్థ సేవ ప్రకాశం పంతులుకు అలంకారాలు అని కొనియాడారు. బందరు తహసీల్దార్ బి.నారదముని





ప్రకాశం పంతులు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు (ఇన్‌సెట్‌లో) ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మాట్లాడుతూ నిస్వార్థ సేవకుడు ప్రకాశం పంతులు అన్నారు. డీవైఈవో గిరికుమారి, ఎంఈవో దుర్గారావు, మున్సిపల్ స్కూల్స్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, పట్టణంలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

టంగుటూరి ధైర్యసాహసాలు ఆదర్శం

టంగుటూరి ప్రకాశం పంతులు ధైర్యసాహసాలు మనందరికీ ఆదర్శప్రాయమని జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్.సాయికృష్ణ అన్నారు. టంగుటూరి జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఎస్పీ మాట్లాడుతూ తెల్లదొరలకు ఎదురు తిరిగి కాల్చుకోమంటూ గుండె చూపించిన ధైర్యశాలి ప్రకాశంపంతులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శేఖర్, ఏఎస్పీ బిడివి సాగర్, ఏఆర్ డీఎస్పీ బి.నారాయణరావు, ఆర్ఐలు కృష్ణంరాజు, నాగిరెడ్డి, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకాశం పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అడిషనల్ ఎస్పీ సాయికృష్ణ తదితరులు

కల్తీనెయ్యి తయారీ కేసులో ఇద్దరు అరెస్టు



నిందితులను మీడియాకు చూపుతున్న ఏసీపీ, ఎస్ఐ

మధురానగర్ (విజయవాడ సెంట్రల్) : నగరంలో కల్తీ ఎక్కడ జరిగినా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, కల్తీ జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే దాడులు చేసి చర్యలు తీసుకుంటామని ఏసీపీ వీవీ నాయుడు తెలిపారు. అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సింగ్‌నగర్‌లో లక్ష్మీ ఘీ కంపెనీ పేరుతో కల్తీ నెయ్యి తయారుచేస్తున్న కేసులో నిందితులు కొలుసు సుబ్రహ్మణ్యం, గొరిపర్తి శ్రీనివాసరావును బుధవారం అరెస్టు చేశామని, రిమాండ్‌కు పంపిస్తున్నామన్నారు. ఇప్పటికే వీరిపై కల్తీ కేసులు ఉండటంతో కఠిన చర్యలు తీసుకోనున్నామన్నారు. తాము దాడి చేసినప్పుడు కల్తీ నెయ్యితోపాటు ఖాళీ 10, 50, 100 గ్రాముల నెయ్యి సాచెట్‌లు లభించాయని చెప్పారు. ఖాళీ ప్యాకెట్లలో కల్తీ నెయ్యిని ప్యాక్ చేసి విక్రయిస్తున్నారన్నారు. కల్తీ వ్యాపారాలు ఎక్కువగా శివారు ప్రాంతాల్లో జరుగుతున్న దృష్ట్యా తాము ప్రత్యేక దృష్టిసారించామని తెలిపారు. అలాగే, మైనర్ బాలికపై అత్యాచారం ఘటనలో నిందితుడు కాళ్ల ఆదిబాబు (50)ను అరెస్టుచేసి అతనిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టామని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం దుకాణంలో చోరీ యత్నం

కంకిపాడు : బంగారం దుకాణంలో చోరీ యత్నం జరిగిన సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలోని పొట్టి శ్రీరాములు రోడ్డులో బీ.రవికుమార్ బంగారం దుకాణం నడుపుతున్నాడు. మంగళవారం రాత్రి వ్యాపారం పూర్తి చేసుకుని షట్టరు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు. బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో దుకాణం షట్టరు తెరిచి ఉండటంతో స్థానికులు సమాచారం ఇవ్వటంతో రవికుమార్ దుకాణం వద్దకు వచ్చి చూశారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. షట్టరు పూర్తిగా తెరుచుకోకపోవటంతో చోరీకి వచ్చిన వ్యక్తులు వదిలేసి వెళ్లిపోయారని, ఆభరణాలు పోలేదని షాపు యజమాని పోలీసులకు తెలిపారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ మెడలో గొలుసు చోరీ

విస్సన్నపేట (తిరువూరు) : నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు అపహరించిన ఘటన మండలంలోని కలగర గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మోటపోతుల రాణి బుధవారం ఉదయం నడుచుకుంటూ పొలంలోకి వెళ్తుండగా వెనుక నుంచి ద్విచక్రవాహనంపై హెల్మెట్ ధరించి వచ్చిన ఇద్దరు వ్యక్తులు గొలుసు చోరీ చేశారు. బండిపై వెనుక కూర్చున్న వ్యక్తి రాణి మెడలోని గొలుసు గట్టిగా లాగే ప్రయత్నం చేశాడు. బాధితురాలు మెడలోని గొలుసు గట్టిగా పట్టుకుని కిందపడిపోయింది. మంగళసూత్రాలు ఆమె చేతిలోనే ఉండగా, మూడు కాసుల బంగారు నానుతాడు దుండగులు తీసుకెళ్లారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

పోలీస్‌స్టేషన్ ఆవరణలో మహిళ ఆత్మహత్యాయత్నం

మధిర (ఖమ్మంజిల్లా) : మధిర టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో కృష్ణా జిల్లా గంపలగూడెం మండలం సత్యాలపాడుకు చెందిన ప్రైవేట్ సర్వేయర్ పాయం నాగలక్ష్మి అలియాస్ కల్పన అలియాస్ చంద్రకళ(29) అనే మహిళ ఉరి వేసుకుని బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. మధిరలోని బంజార కాలనీకి చెందిన కంపరాజు లక్ష్మయ్య ఖమ్మంలోని ఓ హోటల్‌లో సప్లయర్‌గా పనిచేస్తున్నాడు. అతడి కొడుకులు సుధాకర్, రాజశేఖర్ ఎంబీఏ, ఎంటెక్ పూర్తిచేశారు. ఈ క్రమంలో వారికి సర్వేయర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పిన కల్పన.. పలు దఫాలుగా లక్ష్మయ్య నుంచి రూ.5లక్షల వరకు వసూలు చేసినట్లు బాధితుడు మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు విచారణ కోసం చంద్రకళను మధిర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఆమె బాత్‌రూమ్‌కు వెళ్లి తన చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు టౌన్ ఎస్ఐ బెంద్రం



చికిత్స పొందుతున్న చంద్రకళ

తిరుపతిరెడ్డి తెలిపారు. అనంతరం ఆమెను ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆ మహిళను వైరా ఏసీపీ ఎం.శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. అయితే, ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

నేడు తేలనున్న ‘పంచాయితీ’

- తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ మార్పు వ్యవహారం కొలిక్కి
- సమన్వయ కమిటీ సమావేశంలో నిర్ణయం

తిరువూరు : తిరువూరు నగర పంచాయతీ చైర్‌పర్సన్ మార్పు వ్యవహారం గురువారం తేలనుంది. ఈనెల 19న నియోజకవర్గ కన్వీనర్ నల్లగట్ల స్వామిదాసు అధ్యక్షతన జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఒకటో వార్డు కౌన్సిలర్ మోదుగు రాజకుమారి అనుచరులు చైర్‌పర్సన్ మార్పు విషయమై తమకిచ్చిన హామీని నెరవేర్చాలని పట్టుబట్టారు. కౌన్సిల్ ఎన్నిక నాడు తమకు రాతపూర్వకంగా చైర్‌పర్సన్ పదవి కేటాయిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చని పక్షంలో తమ అనుచరులతో సహా పెట్రోలు పోసుకుని ఆత్మాహుతికి పాల్పడతామని హెచ్చరించారు. దీంతో కంగుతిన్న టీడీపీ నేతలు హుటాహుటిన పార్టీ జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు, ఎంపీ కేశినేని నానితో చర్చించి ఈనెల 27న సమన్వయ కమిటీ సమావేశపరచి తుది నిర్ణయం తీసుకోవాలని భావించారు. అయితే, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు 24న అత్యవసర సమావేశం నిర్వహించి నగర పంచాయతీ చైర్‌పర్సన్ మార్పు వ్యవహారం తేల్చేయాలని భావిస్తున్నారు.



చైర్‌పర్సన్ కృష్ణకుమారి



పదవి కోరుతున్న రాజకుమారి



పోటీలో ఉన్న కమలభారతి

మధ్యేమార్గం అన్వేషిస్తున్న నేతలు

నగర పంచాయతీ చైర్‌పర్సన్ మార్పు తప్పనిసరైతే ఎస్సీల్లో రెండో వర్గానికి ఒక ఏడాది అవకాశం కల్పించాలని నియోజకవర్గ సమన్వయ కమిటీ భావిస్తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే 14వ వార్డు కౌన్సిలర్ జంగా కమలభారతికి ఒక ఏడాది, ఆ తర్వాత ఒకటో వార్డు కౌన్సిలర్ మోదుగు రాజకుమారికి అవకాశం లభిస్తుందని చెబుతున్నారు.

తిరువూరు ‘దేశం’పై అధిష్టానం సీరియస్

పార్టీ నాయకులు సమస్యను అధిష్టానం పైకి నెట్టేయడంతో జిల్లా పార్టీ సీరియస్‌గా ఉంది. నగర పంచాయతీ కౌన్సిల్‌లో నెలకొన్న అసమ్మతిని చల్లార్చి చైర్‌పర్సన్ మార్పుపై తుది నిర్ణయం తీసుకోకుండా చూస్తున్న స్థానిక నేతలపై త్వరలో క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలుస్తోంది.

సాక్షి
మన కైకలూరు
4 కృష్ణాజిల్లా | గురువారం | ఆగస్టు | 24 | 2017
రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : బి.శ్యామలరాజు - 9010855504 ;
ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



ఈ రోజు

విద్యుత్ బిల్లుల చెల్లింపు

- **కైకలూరు :** మండలంలోని నత్తగుళ్లపాడు, శీతనపల్లి గ్రామాల్లో ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ శ్రీనివాస రావు చెప్పారు.
- **ముదినేపల్లి రూరల్ :** మండలంలోని వాడవల్లి,నారాయణపురం గ్రామాల్లో ఉదయం 9గంటలనుంచి విద్యుత్‌బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ మన్నన్ తెలిపారు.
- **మండవల్లి:** మండలంలోని పెరికెగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిది గంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్.వి. సురేష్ తెలిపారు.


వీఐపీ డైరీ

- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.
- **ముదినేపల్లి రూరల్ :** ఎంపీడీవో కె.మణికుమార్ ముదినేపల్లి,తహసీల్దార్ ఎం.సూర్యారావు వడాలి గ్రామాల్లో జర్నీ స్మార్ట్ విలేజ్ కార్యక్రమాల్లో పాల్గొంటారు.
- తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఎంపీడీవో వి. పూర్ణచంద్రరావు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

గంగానమ్మ గుడి వద్ద భారీ అన్నసమారాధన

కైకలూరు : శ్రావణ మాసంలో జరిగే బైపాస్‌రోడ్ శ్రీ గంగానమ్మ జాతర మహోత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం భారీ అన్నసమారాధన జరిగింది. మొత్తం 1200 మంది అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ముందుగా ఆలయ నిర్వాహకులు తులశి పూర్ణచంద్రరావు, శ్యామలాగౌరి దంపతులు అమ్మవారికి పూజలు చేసి అన్నసమారాధన ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు, కె.వి.ఎన్.ఎం.నాయుడు, జట్టి శ్యామ్, సింహాద్రి రాంబాబు, పచ్చిగోళ్ల రాజా, నల్లగొపుల చలపతి, చందు, నిమ్మల సాయి, పంజా నాగు, కొల్లి బాబి, మానికొండ రాజేష్, పాండురంగారావు, నరసింహారావు, సుబ్బారావు, ఫణి పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :
- వెంకటరమణ : ఆనందో బ్రహ్మ
- విజయలక్ష్మి : జయజానికి నాయక
- మాగంటి : వివేకం

ముదినేపల్లి:
- పూర్ణిమా థియేటర్ : లై

సమస్యల్లో సంపన్నుల కాలనీ!

- ప్రధాన రహదారి నిర్మాణం హుళక్కే
- అంతర్గత రోడ్లు అధ్వానం
- డ్రెయినేజీ వ్యవస్థ లేదు
- దోమల స్వైరవిహారం
- ఎన్జీవోస్ కాలనీ దుస్థితి

కైకలూరు : పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా మారింది కైకలూరు ఎన్జీవోస్ కాలనీ పరిస్థితి. సంపన్నుల కాలనీగా పేరున్న ఇక్కడ అన్ని హంగులతో పెద్ద పెద్ద భవనాలు కనిపిస్తాయి. లోపలికి అడుగుపెడితే గుంతలమయంగా రహదారులు, కంపు గొడుతున్న డ్రెయిన్లు దర్శనమిస్తాయి. కైకలూరు ఎంప్లాయిస్ కో–ఆపరేటీవ్ బిల్డింగ్ సొసైటీ పేరుతో 210 మంది సభ్యులతో 1978 డిసెంబరు 27న కాలనీ ఏర్పాటు చేసుకున్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఆక్వా రైతులు, రిటైర్డ్ ఉద్యోగులు నివశిస్తున్నారు. కాలనీలో ప్రధాన రహదారిని కులపుకుని 23 అంతర్గత రహదారులున్నాయి. వర్షం కురిస్తే ప్రధాన రహదారిపై నీరు చేరుతుంది. వర్షపునీటిలో గుంతలను గమనించక వాహనదారులు కింద పడుతున్నారు. ఇటీవల కాలనీ ప్రారంభంలో కొద్ది దూరం సీసీ రోడ్డు నిర్మించారు. తిరిగి పనులు జరగలేదు. వర్షపు నీరు పారే అవకాశం లేకపోవడంతో కాలనీలో ప్రతి ఏటా ఇదే సమస్య పునరావృతమవుతోంది.



కాలనీలో నిలిచిన డ్రెయినేజీ నీరు

కదలని నీరు.. వదలని దోమలు..

కాలనీలో అసలు పక్కా డ్రెయినేజీ వ్యవస్థ లేదు. వాడకపు నీరు పైపులను పోల్‌రాజ్ పంట కాల్వలోకి వదులుతున్నారు. ఇదే నీటిని పంచాయతీ తాగునీటి చెరువులోకి వదులుతున్నారు. ఇక నీటి నిల్వ కారణంగా దోమలు వృద్ధి చెందుతున్నాయి.

కాగితాలతోనే కాలక్షేపం..

కాలనీ ప్రజలు రోడ్లు, డ్రైయిన్లు ఏర్పాటు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు కాగితాల అర్జీలు అందిస్తున్నా ఫలితం ఉండడం లేదు. పూర్వపు పంచాయతీరాజ్ మంత్రి అయ్యన్నపాత్రుడుకి, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. ఇటీవల కాలనీకి వచ్చిన ఎంపీ మాగంటి బాబుకు ఇక్కడ పరిస్థితిని వివరించారు. ఎంపీ నిధుల నుంచి రోడ్డు నిర్మాణానికి కేటాయిస్తానని ఎంపీ చెప్పారు. ఎన్జీవోస్ కాలనీ రోడ్డు నిర్మిస్తే రైల్వేస్టేషన్ నుంచి జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్టాండు వరకు బైపాస్‌గా ఉపయోగపడుతుంది. ఇప్పటికైనా రోడ్డును నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

కాలనీ కనిపించదా?



అధికారులు, ప్రజాప్రతినిధులకు కాలనీలో సమస్యలు కనిపించడం లేదు. పక్కా డ్రెయినేజీ వ్యవస్థ లేని కారణంగా విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయి. ఇప్పటికైనా కాలనీలో సమస్యలను పరిష్కరించాలి.

– బొడ్డు నోబుల్, కాలనీ డెవలప్‌మెంటు కమిటీ, అధ్యక్షుడు

ప్రధాన రహదారి నిర్మించండి



అధికారులు ముందుగా కాలనీలో ప్రధాన రహదారిని నిర్మించాలి. ఇటీవల ఈ రహదారి నిర్మాణానికి రూ.85 లక్షలతో ప్రతిపాధనలు తయారు చేశారు. కాలనీలో అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయి. అత్యవసరంగా ప్రధాన రహదారిని నిర్మించాలి.

– పి.వి.గంగాధరరావు, ఎన్జీవోస్ కాలనీ చైర్మన్

రూ. 13 లక్షలతో రోడ్లు



కాలనీలో నాలుగు సీసీ రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. నియోజకవర్గ ఎమ్మెల్యే నిధులు రూ.5లక్షలు, పంచాయతీ నిధులు రూ.8లక్షలతో వీటిని త్వరలో నిర్మిస్తాం.డ్రెయినేజీ నీరు పారుదలకు పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

– డి.లక్ష్మీనారాయణ, పంచాయతీ ఈవో, కైకలూరు

అనుమతులు రద్దు చేయాలి

ముదినేపల్లి రూరల్ : దళితుల నివాసాలకు సమీపంలో చెరువు తవ్వకానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని దళితులు, సరిహద్దు రైతులు కోరారు.స్థానిక అంబేడ్కర్ నగర్ సమీపంలో చెరువు తవ్వడానికి చేస్తున్న ప్రయత్నాలను కొంతకాలంగా వీరు అడ్డుకుంటున్నారు. దీనిపై మీకోసం కార్యక్రమంలో చెరువు తవ్వకానికి అనుమతులు రద్దు చేయాలంటూ ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా అధికారులు మత్స్యశాఖ కైకలూరు ఏడీ సుధాకర్‌ను విచారణ చేయాలని ఆదేశించారు. చెరువుతవ్వే పరిసర ప్రాంతాలను ఏడీ బుధవారం పరిశీలించారు. సీపీఎం నేతలు ఆర్.సి.పి.రెడ్డి, మురాల రాజేష్ మాట్లాడుతూ చెరువు తవ్వకంతో సరిహద్దు రైతులకు పంటలు పండవని, దళితులకు తాగునీరు దొరకదని ఏడీకి తెలిపారు. సరిహద్దు రైతులు చెరువు తవ్వడానికి వీల్లేదంటూ అభ్యంతరం తెలిపారు. దీనిపై అధికారులకు నివేదిక పంపిస్తానని ఏడీ తెలిపారు. ముదినేపల్లి , మండవల్లి మండలాల ఏఫ్‌డీవోలు హేమానంద్, గణపతి ఏడీ వెంట ఉన్నారు.



ఏడీతో మాట్లాడుతున్న సీపీఎం నేతలు

ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టొద్దు

ముదినేపల్లిరూరల్ : రాష్ట్రంలోని దళితుల ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు టీడీపీ దళిత నేతలు తాకట్టు పెట్టొద్దని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నిమ్మగడ్డ భిక్షాలు అన్నారు. ముదినేపల్లిలో బుధవారం మాట్లాడుతూ టీడీపీకి చెందిన దళిత నేతలు జూపూడి ప్రభాకర్, వర్ల రామయ్య ముఖ్యమంత్రి మెప్పు కోసం వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌ను అకారణంగా విమర్శించడం తగదన్నారు. దళితులను కించపరిచేలా ముఖ్యమంత్రి, మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నా ఖండించలేని అసమర్ధులైన జూపూడి, వర్లకు జగన్‌ను విమర్శించే అర్హత లేదన్నారు. దివంగత మహానేత వైఎస్ హయాంలో దళితులకు ఎంతో మేలు జరగ్గా చంద్రబాబు హయాంలో అవమానాలు ఎదురవుతున్నాయన్నారు.దీనిని గుర్తించి టీడీపీ దళిత నేతలు ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి పదవుల కోసం పాకులాడొద్దని హితవు పలికారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రూ.లక్ష జరిమానా

కైకలూరు : మద్యం సేవించి వాహనాలు నడిపిన 50 కేసుల్లో నిందితులకు రూ.లక్ష జరిమానాను కైకలూరు మేజిస్ట్రేట్ ఎం.సత్యకుమారి విధించారని కోర్టు గుమస్తా రమేష్‌రాజు బుధవారం చెప్పారు. కైకలూరు కోర్టు పరిధిలోని కైకలూరు టౌన్, రూరల్, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల పోలీసు స్టేషన్ల పరిధిలో ఒక్కో స్టేషన్‌లో 10 కేసులు నమోదయ్యాయి. విచారణ చేసిన మేజిస్ట్రేట్ మద్యం సేవించి వాహనం నడిపిన ఒక్కో వ్యక్తికి రూ.2000 జరిమానా విధించారు.

నేడు విగ్రహాల పంపిణీ

ముదినేపల్లి రూరల్ : వినాయకచవితి ఉత్సవాల సందర్భంగా ముదినేపల్లి,మండవల్లి మండలాల్లోని గ్రామాల ఉత్సవాల నిర్వాహకులకు ఉచితంగా వినాయక విగ్రహాలు గురువారం పంపిణీ చేస్తామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు బుధవారం తెలిపారు. ఉత్సవాలకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ప్రతి యేటా విగ్రహాలు ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ముదినేపల్లి, మండవల్లి మండలాల వారికి పెరికెగూడెం డాల్ఫిన్ పాలిమర్స్ కంపెనీలో ఉదయం నుంచి పంపిణీ చేస్తామన్నారు. నిర్వాహకులు నేరుగా వచ్చి తీసుకెళ్లాలని కోరారు.

ధీశాలి ఆంధ్రకేసరి


కైకలూరు గ్రంథాలయంలో టంగుటూరికి నివాళి


బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో టంగుటూరికి నివాళి

కైకలూరు : బ్రిటీష్ పాలకులను అత్యంత సహసోపేతంగా ఎదురించిన తొలి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ సాధనలో పయనించాలని పలువురు వక్తలు కోరారు. ప్రభుత్వ ఆదేశాలతో ఆయన జయంతిని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఇంటి వెంకట రామారావు ఆధ్వర్యంలో టంగుటూరి చిత్ర పటానికి నివాలులు అర్పించారు. ఏఎంసీ చైర్మన్ సామ్రల శివకృష్ణ, జెడ్పీటీసీ బొమ్మనబోయిన విజయలక్ష్మి, టీడీపీ నేత వీరాబత్తిన సుధా పాల్గొన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు శ్రీనునాయక్ టంగుటూరికి నివాళులు అర్పించారు. డీటీ రాంబాబు, ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద టంగుటూరి చిత్రపటానికి ఎంపీపీ బండి సత్యవతి పూలమాల వేశారు. ఎంపీడీవో డి.దివాకర్ నివాళి అర్పించారు. డిగ్రీ కాలేజీలో టంగుటూరి జయంతిని జరిపారు. ప్రిన్సిపాల్ ఉదయ ప్రకాశం, అధ్యాపకులు సంతోష్, లావణ్య, బాలసుబ్రహ్మణ్యం, నాగభూషణం టంగుటూరి చరిత్రను విద్యార్థులకు వివరించారు.

ఘనంగా టంగుటూరి జయంత్యుత్సవాలు

బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..

డెల్టా రైతాంగం కోసం ప్రకాశం బ్యారేజీ నిర్మాణంలో టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు జాతి ఎన్నటికీ మర్చిపోదని బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు అడవి వెంకట కృష్ణ మోహన్ అన్నారు. గాంధీబొమ్మ సెంటర్‌లో టంగుటూరి చిత్ర పటం వద్ద ఆయన ఘన నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ న్యాయవాదిగానూ ప్రకాశం సేవలు అందించారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవడమే టంగుటూరికి మనమిచ్చే నివాళి అన్నారు. బ్రాహ్మణ సంఘం నాయకులు శేషగిరి, ముత్తురి ప్రసాద్, బందా సత్యనారాయణ, అడవి శివప్రసాద్, సి.హెచ్.శంకరశాస్త్రి, గిరి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల వలసలు అరికట్టండి

ముదినేపల్లి రూరల్ : గ్రామంలోని పాఠశాల విద్యార్థులు ఇతర పాఠశాలలకు వలసలు వెళ్లకుండా అరికట్టాలని మండలంలోని అల్లూరు గ్రామస్తులు జెడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.రత్నశ్రీని బుధవారం కోరారు. గతేడాది వరకూ ఈ హైస్కూల్లో ఇంగ్లిష్ మీడియం ఉండేది. ఈ మీడియంలో 50మంది లోపు మాత్రమే విద్యార్థులున్నందున ఈ ఏడాది నుంచి ఇంగ్లిష్ మీడియం తొలగించారు.దీంతో ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారు. టీడీపీ నేతలు దావు నాగరాజు,రెడ్డి రాధిక, పలువురు గ్రామస్తులు ప్రధానోపాధ్యాయురాలితో మాట్లాడారు. విద్యార్థుల సంఖ్య పెంచి ఇంగ్లిష్ మీడియం తిరిగి ప్రవేశపెట్టేలా కృషి చేస్తామని, అప్పటివరకూ విద్యార్థులు ఇతర స్కూళ్లకు వెళ్లకుండా చూడాలని కోరారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు



ముదినేపల్లి రూరల్ : వినాయకచవితి ఉత్సవాల నిర్వాహకులు నిబంధనలు పాటించి ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేందుకు సహకరించాలని లేకుంటే చర్యలు తప్పవని గుడివాడ రూరల్ సీఐ జి.శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని ఉత్సవాల నిర్వాహకులతో పోలీస్ స్టేషన్లో ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలోబుధవారం సమావేశాన్ని నిర్వహించారు. పందిర్లు, మైక్, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ ఉత్సవాలు,నిమజ్జనాల్లో అశ్లీల ప్రదర్శనలకు ఎలాంటి అనుమతులు ఉండవన్నారు.

విద్యార్థికి ప్రతిభా పురస్కారం



మండవల్లి : మండవల్లి హైస్కూల్ పదో తరగతి విద్యార్థికి బుధవారం ప్రతిభా పురస్కారం అందజేశారు. 2015–16 ప్రతిభా పురస్కార్ అవార్డుకు కె.ఆదిత్యసాయిరాం ఎంపికయ్యాడు. ప్రధానోపాధ్యాయుడు వి.పవన్‌కుమార్ అతనికి అవార్డు బహూకరించారు. హెచ్ఎం మాట్లాడుతూ అవార్డులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రతి విద్యార్థి అవార్డులు పొందడానికి కృషి చేయాలని సూచించారు.

లిటిల్ ఫ్లవర్స్‌కు పతకాలు



ముదినేపల్లి రూరల్ : స్థానిక లిటిల్ ఫ్లవర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ బలుసు రఘురామయ్య బుధవారం తెలిపారు. జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ రైల్వే ఇనిస్టిట్యూట్‌లో పోటీలు జరిగినట్లు చెప్పారు. జిల్లాస్థాయిలో శలా చందుశ్రీ, గురుజ సాయి భాస్కర్, చర్లంక నిఖిత బంగారు పతకాలు సాధించారన్నారు. వీరితోపాటు పోటీలో పాల్గొన్న రొంపిచర్ల నిత్యశ్రీముగ్ధ, కోటప్రోలు ధనుష్ సాయి వెండి పతకాలు ప్రశంసా పత్రాలు పొందారని ప్సారు. విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ సాయిసుమిత్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆర్ఎంపీల చట్టబద్ధతపై హర్షం

కైకలూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించడంపై రూరల్ ప్రాక్టిషనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కైకలూరు, మండవల్లి మండలాల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణారావు, ఎం.విజయ్‌కుమార్ బుధవారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 40 సంవత్సరాలుగా చట్టబద్ధతపై పోరాటం చేస్తున్నామన్నారు.

ఉచితంగా వినాయకుని విగ్రహాలు


ఆటపాక ఐస్ ఫ్యాక్టరీ వద్ద వినాయకుని విగ్రహాల పంపిణీ చేస్తున్న డీఎన్నార్, కుటుంబ సభ్యులు

ఆటపాక (కైకలూరు) : విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ చేరాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆటపాక డీఎన్నార్ ఐస్ ఫ్యాక్టరీలో ప్రతి ఏటా మాదిరిగా కైకలూరు, కలిదిండి మండలాలకు ఉచితంగా వినాయకుని విగ్రహాలను బుధవారం పంపిణీ చేశారు. డీఎన్నార్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు మొత్తం 207 విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. మండవల్లి, ముదినేపల్లి మండలాలకు గురువారం ఉదయం 10 గంటలకు మండవల్లి మండలం పెరికేగూడెం డాల్ఫిన్ ఫ్యాక్టరీలో పంపిణీ చేస్తామన్నారు. డీఎన్నార్ సతీమణి వీరకుమారి, కుమారులు వినయ్‌కుమార్, శ్యామ్‌కుమార్, కోడళ్లు అనుపమ, స్వాతి, వైఎస్సార్ సీపీ నాయకులు నిమ్మల సాయి, శింగంశెట్టి రాములు పాల్గొన్నారు.

బూత్ కమిటీలు నియమించాలి

లోకుమూడి(మండవల్లి) : గ్రామాల్లో బూత్ కమిటీలు నియామకం చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని లోకుమూడిలో వెంకటరమణ నివాసం వద్ద నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ బూత్ కమిటీలు వేయాలని ఆదేశించారు.మండల పార్టీ అధ్యక్షుడు పోకల జోగిరాజు, చల్లగుళ్ళ శోభనాద్రిచౌదరి, తలారి వెంకటస్వామి, ఎంపీపీ బండి లక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, సున్న రమాదేవి, మార్కెట్‌యార్డు చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్, సయ్యపురాజు గుర్రాజు, కొత్తూరి విఠల్, పూల రాజి పాల్గొన్నారు.

ఎరువుల యాజమాన్యం పాటించాలి

ముదినేపల్లిరూరల్ : సార్వా వరిసాగులో ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి కె.విద్యాసాగర్ రైతులకు సూచించారు. మండలంలోని సంకర్షణపురంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. అవగాహన లేకుండా ఎరువుల వినియోగం వల్ల అధిక వ్యయంతో పాటు సాగు పరంగా నష్టాలు వస్తున్నాయని చెప్పారు. ఎక్కువ మోతాదులో కాంప్లెక్స్ ఎరువులు వాడవద్దని తెలిపారు. నాట్లు వేసిన తరువాత మొదటి విడతగా ఎకరానికి 25కిలోల యూరియా,10కిలోల పొటాష్ వేయాలన్నారు. రెండోవిడతగా యూరియా25, పొటాష్5 కిలోలవంతున వేస్తే సరిపోతుందన్నారు.కలుపు నివారణ తరువాత మాత్రమే ఎరువులు వేసుకోవాలని సూచించారు. ఏఈవో కె.సురేంద్ర, ఎంపీఈవోలు వరలక్ష్మి, శ్రీనివాస్, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగిన ఇంటర్వ్యూలు


నమోదు చేయించుకుంటున్న అభ్యర్థులు

ముదినేపల్లిరూరల్ : వివిధ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు సంబంధించి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు రెండోరోజైన బుధవారం ప్రశాంతంగా సాగాయి. టోకెన్లు ఇచ్చి ప్రాధాన్యత వారీగా ఇంటర్వ్యూలు జరిగేలా ఎంపీడీవో కె.మణికుమార్ చర్యలు తీసుకున్నారు.దీంతో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా కేటాయించిన సమయానికి ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీపీ పోసినకుమారి, జెడ్పీటీసీసభ్యురాలు భూపతి నాగకళ్యాణి, జన్మభూమి కమిటీ సభ్యులు పోసిన పాండురంగారావు, చలసాని జగన్మోహనరావు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు.పెదగొన్నూరు, పెదతుమ్మిడి ఇండియన్ బ్యాంక్, కోరుకొల్లు ఎస్‌బీఐ శాఖల అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్



మండవల్లి : మండలంలోని భైరవపట్నం శోభనాద్రిపురంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ బుధవారం అందజేశారు.పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు నగేష్, కృష్ణమోహన్ మాట్లాడుతూ వ్యాక్సిన్ ద్వారా పిల్లల గుండె వ్యాధులు సమస్యలు నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ అందజేయాలని సూచించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందించాలని కోరారు. 61 మంది పిల్లలకు వ్యాక్సిన్ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

భవిష్యం



మేషం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. సన్నిహితుల నుంచి సహాయం. వాహనయోగం. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.

వృషభం: రుణయత్నాలు. ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో స్వల్ప వివాదాలు. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు. ఆరోగ్యభంగం.

మిథునం: దూర ప్రయాణాలు. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు గందరగోళం. దైవదర్శనాలు

కర్కాటకం: పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. ఆర్థిక ప్రగతి. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు పదోన్నతులు.

సింహం: ప్రయాణాలు. రుణయత్నాలు. పనులలో జాప్యం. బంధువులు, మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

కన్య: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో గౌరవం. ఇంటర్వ్యూలు అందుతాయి. ఉద్యోగులకు పదోన్నతులు. వ్యాపారాలు లాభిస్తాయి.

తుల: ప్రయాణాలు వాయిదా. శ్రమాధిక్యం. పనులు మందగిస్తాయి. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపారాలు సామాన్యమే. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు.

వృశ్చికం: ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు. వ్యాపారాలు పుంజుకుంటాయి. బంధువుల కలయిక. విందు వినోదాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు.

ధనుస్సు: పాతమిత్రుల కలయిక. ఇంటర్వ్యూలు అందుతాయి. ఆసక్తికరమైన సమాచారం. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహంగా సాగుతాయి.

మకరం: కుటుంబంలో చికాకులు. బంధువుల నుంచి ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఖర్చులు. ఉద్యోగ, వ్యాపారాలలో మార్పులు ఉండవచ్చు.

కుంభం: వ్యవహారాలు నిరాశ కలిగిస్తాయి. దూరప్రయాణాలు. అనుకోని ధనవ్యయం. ఉద్యోగులకు పనిభారం. వ్యాపారాలు మందగిస్తాయి. సోదరుల కలయిక.

మీనం: పనులలో విజయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. ఒక సమాచారం సంతోషం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలు మరింత ఉత్సాహంగా సాగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ.300 దర్శనం టికెట్లు ఈ నెల 28వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** అక్టోబర్ 9వ తేదీ నుంచి నవంబర్ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబర్ నెల లో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాద పద్మారాధన :** ప్రతి మంగళ వారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6గంటల రకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ మోస్తరు గా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టు మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	–3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	–7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	–15 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	–5 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– 250 ఖాళీ
వసంతోత్సవం	–150 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	–200 ఖాళీ

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

జేకేసీలో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మధురానగర్ : మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జవహర్ నాలెడ్జి సెంటర్‌లో శిక్షణ పొందుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెలగా జోషి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జేకేసీ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు అవసరమైన అర్థమెటిక్, రీజనింగ్, కమ్యునికేషన్ స్కిల్స్ తదితర అంశాలలో మూడు నెలలపాటు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వ సర్టిఫికెట్‌ను ఇవ్వటంతో పాటు జేకేసీ నిర్వహించే క్యాంపస్ ఇంటర్వ్యూలకు ఆహ్వానించటంతో పాటు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఏదైనా కళాశాలలో డిగ్రీ, పీజీ చదువుతున్న వారు, పూర్తిచేసినవారు శిక్షణకు దరఖాస్తు చేయటానికి అర్హులని వెల్లడించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కళాశాలలోని జేకేసీ సెంటర్‌లో స్వయంగాకానీ 9908732042 నంబర్‌లో కానీ సంప్రదించవచ్చని వివరించారు. ఈ అవకాశాన్ని యువతీ యువకులు వినియోగించుకోవాలన్నారు.

ఢిల్లీ వెళ్లిన దుర్గగుడి ఈవో...?

ఇంద్రకీలాద్రి : దుర్గగుడి ఈవో సూర్యకుమారి బుధవారం ఢిల్లీ వెళ్లినట్లు సమాచారం. అర్జున వీధిలో దేవస్థానం ఏర్పాటు చేస్తున్న రాతి శిలాతోరణం విషయం విధితమే. అర్జున వీధిలోని అక్కన్న, మాదన్న గుహల వద్ద రాతి శిలా తోరణం నిర్మాణానికి పురావస్తు శాఖ అభ్యంతరం వ్యక్తం చేయడమే కాకుండా పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు వెళ్లింది. ఈ నేపథ్యంలో దుర్గగుడి ఈవో సూర్యకుమారి పురావస్తు శాఖ అధికారులను కలిసి శిలా తోరణం నిర్మాణం గురించి వివరించేందుకు ఢిల్లీ వెళ్లినట్లు తెలిసింది.

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు గురువారం కాకినాడలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడలో ఉంటారు.
- కలెక్టర్ బి. లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు, జాయింట్ కలెక్టర్–2 డి మార్కండేయులు, జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ విజయవాడలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు.
- తెల్లవారుజామున 3 గంటలకు దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ.
- ఉదయం 6–00 గంటలకు యాగశాల లో నవగ్రహ హోమం
- ఉదయం 6 –00, 10–45, 4–45 గంటలకు త్రికాలార్చన పూజ
- ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు రుద్రహోమం
- ఉదయం 9 గంటలకు లక్ష కుంకు మార్చన, శ్రీచక్రనవార్చన, శాంతి కళ్యాణం, ఛండీహోమం
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయినీ
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన
- సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన
- సాయంత్రం 6 గంటలకు పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత.

ఇంద్రకీలాద్రి

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	: 91, 99, 110
చికెన్ విత్ స్కిన్	: 176
చికెన్ విత్ స్కిన్‌లెస్	: 186

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దేశ పశ్చిమ తీరం వెంబడి చెదురుమదురుగా ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.

గుంటూరు/విజయవాడ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

35.3°/23.8° / 34.3°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.7	28.5
కోల్‌కతా	31.8	26.8
బెంగళూరు	28.6	20.6
ముంబై	31.6	26.4
చెన్నై	35.9	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	36.9/28.4	శ్రీకాకుళం	34.4/25.5
అనంతపురం	35.4/24.2	విజయనగరం	34.4/25.5
చిత్తూరు	35.3/26.0	విజయవాడ	34.3/25.2
తిరుపతి	35.3/26.0	ఖమ్మం	34.2/21.6
కడప	35.2/27.5	వరంగల్	32.9/25.0
గుంటూరు	35.2/23.8	విశాఖపట్నం	32.7/26.5
కర్నూలు	35.1/25.0	హైదరాబాద్	32.7/23.8
ఏలూరు	34.8/26.3	రంగారెడ్డి	32.7/23.8
రాజమండ్రి	34.8/26.3	మహబూబ్‌నగర్	32.7/23.0
తాడేపల్లిగూడెం	34.8/26.3	కరీంనగర్	31.8/25.6
ఒంగోలు	34.7/26.1	మెదక్	31.4/21.2
కాకినాడ	34.6/26.0	నిజామాబాద్	30.5/23.8
నల్లగొండ	34.5/24.0	ఆదిలాబాద్	29.8/22.1

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	నిరీక్షణ
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00	మనసులో మాట
ఉ.11.30	పొలిటికల్ కారిడార్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజీన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే
రా.11.30	న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బామ్మ బాట బంగారు బాట
ఉ.09.30 మౌనరాగం
మ.12.00 పెళ్ళాంతో పనేంటి
మ.03.00 మా అన్నయ్య బంగారం
రా.09.00 నిన్నే ప్రేమిస్తా




మూవీస్ నౌ
ఉ.07.15 ఇమ్మోర్టల్స్
ఉ.08.55 స్పిసిస్
ఉ.10.45 చైల్డ్స్ ప్లే 2
మ.02.30 టుమారో నెవర్ డైస్
రా.10.50 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.10.49 ఎక్స్ఎక్స్ఎక్స్
మ.12.55 ద డార్క్ నైట్
మ.03.26 ఘోస్ట్ షిప్
సా.04.56 ద హ్యాంగోవర్-2
రా.11.26 ద రింగ్



స్టార్ గోల్డ్
ఉ.07.05 ఇన్‌సైడియస్
మ.12.45 గోల్‌మాల్ 3
మ.03.50 తక్దీర్‌వాలా
సా.06.55 జాలీ ఎల్.ఎల్.బి.2
రా.10.00 దబాంగ్ 2



మా మూవీస్
ఉ.07.00 హ్యాపీ హ్యాపీగా
ఉ.09.00 రామదండు
మ.12.00 కరెంట్
మ.03.00 చారులత
సా.05.00 దేశముదురు



జీ సినిమా
ఉ.08.24 మాణిక్య
ఉ.11.27 మర్ద్
మ.02.57 అపరిచిత్: ద స్ట్రేంజర్
రా.09.00 రివాల్వర్ రాజా
రా.11.55 క్షత్రియ ద ఫైటర్

'బంజరు' కథ.. రైతుల వ్యథ!

- విమానాశ్రయం అభివృద్ధి పేరుతో భూములు గుంజుకున్న వైనం
- బంజరు భూములకు నష్టపరిహారం ఇవ్వని ప్రభుత్వం
- భూములు కోల్పోయిన 70 నుంచి 80 మంది రైతులు
- జీవనాధారం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు


ఎయిర్‌పోర్టు విస్తరణలో సాగుదారులు కోల్పోతున్న బంజరు భూములు

గన్నవరం : దశాబ్దాలుగా బంజరు భూములను సాగు చేసుకుంటూ పొట్ట నింపుకుంటున్న పేదల పరిస్థితి విమానాశ్రయ విస్తరణ వల్ల అయోమయంగా మారింది. ఈ ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రైతుల నుంచి పెద్ద ఎత్తున్న భూములను సమీకరించింది. వీరందరికీ రాజధాని ప్రాంతంలో ప్లాట్లు కేటాయిస్తామని చెప్పిన ప్రభుత్వం, బంజరు భూముల సాగుదారులకు మాత్రం ఎటువంటి పరిహారం ప్రకటించలేదు. దీంతో ఏళ్ల తరబడి భూమిని నమ్ముకుని బతుకుతున్న వీరందరూ జీవనాధారం కోల్పోయారు. విస్తరణకు భూములు ఇచ్చిన రైతులతో పాటు తమను కూడా ఏదో విధంగా ఆదుకోవాలని సాగుదారులు పలుమార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను కలిసి విజ్ఞప్తి చేశారు. అయితే ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎటువంటి హామీ లభించకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

40 ఎకరాలకుపైనే..

ఎయిర్‌పోర్టును రెండు దశల్లో అభివృద్ధి చేసేందుకు కేసరపల్లి, బుద్ధవరం, అజ్జంపూడి, అల్లాపురం, దావాజిగూడెం, చిన్నఆవుటపల్లి, పెద్దఆవుటపల్లి గ్రామాల్లో సుమారు 690 ఎకరాలను ప్రభుత్వం సేకరించింది. మరో 60 ఎకరాల వరకు రోడ్లు, పంట కాలువలు, చెరువులు ప్రభుత్వ బంజరు భూములు ఉన్నాయి. వీటిలో సుమారు 40 ఎకరాల వరకు బంజరు భూములను పేదలు అక్రమించుకుని మూడు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్నారు. ఒక్కొక్క సాగుదారుడి కింద పది నుంచి 70 సెంట్ల వరకు బంజరు భూములు ఉన్నాయి. దీనిపై వచ్చే ఫంట దిగుబడులతో రైతుల కుటుంబ పోషణ సాగుతోంది. వీరందరూ పట్టాలు కోసం ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ ప్రయోజనం లేకుండాపోయింది. అయితే వీరి నుంచి కొంత కాలం పాటు పన్ను వసులు చేసిన రెవెన్యూ అధికారులు, ఎయిర్‌పోర్టు భూసమీకరణ నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి నిలిపివేశారు. ఇప్పుడు విమానాశ్రయ విస్తరణ వల్ల ఈ బంజరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఎయిర్‌పోర్టుకు అప్పగించింది. దీంతో సాగుదారులైన పేదల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రభుత్వం చేపట్టిన భూసమీకరణలో వీరి పేర్లను పరిగణనలోకి తీసుకోకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ భూముల్లో రన్‌వే విస్తరణ కోసం మట్టితో మెరక పనులు చేపట్టడంతో కనీసం తాము సాగు చేస్తున్న భూములకు ముందస్తు సర్వే అయినా నిర్వహించాలని కోరుతున్నారు.

ప్రభుత్వం స్పందించాలి

ఎయిర్‌పోర్టు విస్తరణ గ్రామాల్లో సుమారు 70 నుంచి 80 మంది వరకు పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన బంజరు భూముల సాగుదారులు ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన భూములు కోల్పోతున్న వీరందరూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. గతంలో మల్లవల్లి, కొండపావులూరు చేపట్టిన భూసేకరణలో బంజరు భూముల సాగుదారులకు ప్రభుత్వం కనీస పరిహారం చెల్లించింది. అదే విధంగా తమకు కూడా సాగు విస్తీర్ణం ఆధారంగా పరిహారం గానీ, భూములు కానీ కేటాయించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఇటీవల బుద్ధవరంలో జరిగిన ఎయిర్‌పోర్టు నిర్వాసితుల సమావేశంలో ఎమ్మెల్యే, ఆర్డీవో దృష్టికి కూడా సాగుదారులు తీసుకెళ్లారు.

తాతల కాలం నుంచి సాగు



మా తాతల కాలం నుంచి గ్రామ సమీపంలోని 70 సెంట్ల బంజరు భూమిని సాగు చేసుకుంటున్నాం. ఇప్పుడు ఎయిర్‌పోర్టు విస్తరణ కోసం ఈ భూమిని తీసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి పరిహారం చెల్లించలేదు. కనీసం సర్వే కూడా చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి.

–వేల్పూరి వెంకటబసవరావు, బుద్ధవరం

కుటుంబానికి ఆధారం



మూడు దశాబ్దాలుగా 30 సెంట్ల బంజరు భూమిని సాగు చేసుకుంటున్నాం. ఏడేళ్ల క్రితం నా భర్త చనిపోవడంతో ప్రస్తుతం కుటుంబ పోషణ కోసం ఆ భూమిపైనే ఆధారపడ్డాం. ఇప్పుడు ఉన్న పొలాన్ని తీసుకుంటే మా పరిస్థితి ఏమిటి. ప్రభుత్వం మానవతాదృక్పథంతో స్పందించి మాకు పరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

– తాడిపర్తి వెంకటరత్నం, బుద్ధవరం

మండవల్లి మాజీ సర్పంచ్ దారుణ హత్య

మండవల్లి : మండవల్లి మాజీ సర్పంచ్ బోడావుల కృష్ణారావును దారుణంగా హత్య చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అందరికీ వివాహాలు అయ్యాయి. అతనికి 10 ఎకరాల చేపల చెరువు ఉంది. కృష్ణారావు చెరువుపై కాపలాదారుడిగా ఉన్న కైకలూరు మండలం ఆచవరానికి చెందిన దుర్గారావు కుటుంబంతో సహా చెరువు గట్టుపై కాపురం ఉంటున్నాడు. చెరువులో చేపలు పట్టి ఎండగట్టారు. మంగళవారం రాత్రి 1 గంట సమయంలో చెరువు వద్ద ఉన్న మోటారును దొంగలు పట్టుకుపోతున్నారు రమ్మని కృష్ణారావుకు కాపలాదారుడు దుర్గారావు ఫోన్ చేశాడు. దీంతో కృష్ణారావు చెరువు వద్దకు మోటారుసైకిల్‌పై బయలుదేరాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో కృష్ణారావు భార్య బంధువులకు ఫోన్ చేసి విషయం తెలిపింది. దీంతో బంధువులు రాత్రి నుంచి గాలింపు మొదలుపెట్టారు. ఉదయం సమాచారం అందడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఉదయం 9 గంటలకు మృతదేహాన్ని గుర్తించారు.



మాజీ సర్పంచ్ కృష్ణారావు మృతదేహం, (ఇన్‌సెట్‌లో) కృష్ణారావు (ఫైల్)

కత్తితో తలపై నరికారు

మాజీ సర్పంచ్ తన చేపల చెరువు వద్దకు వెళ్లకుండానే కత్తితో తలపై వెనుక నుంచి నరికినట్లు తెలుస్తోంది. తల వెనుక బలమైన గాయాలు ఉన్నాయి. ఆయన మృతదేహాన్ని అయ్యవారిరుద్రవరం వెళ్లే రోడ్డులో ఒక చెరువు గట్టుపై పడేశారు. కృష్ణారావు దివ్యాంగుడు. కాలు సక్రమంగా ఉండదు. అందరిలా నడవలేరు. ఇది అవకాశంగా తీసుకుని దుండగులు వెనుక నుంచి నరికినట్లు భావిస్తున్నారు. మృతుడి మోటార్ బైక్‌ను అయ్యవారిరుద్రవరం నుంచి కొర్లపాడు వెళ్లే రహదారి వద్ద వదిలివెళ్లారు.

హత్యపై పలు అనుమానాలు

మాజీ సర్పంచ్ కృష్ణారావు హత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాపలాదారుడు కొంత సొమ్ము మాజీ సర్పంచ్‌కు ఇవ్వవలసి ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చేపల చెరువును వేరే వారికి లీజుకు ఇచ్చానని, ఈ నెల 23 నుంచి కొత్తగా లీజుదారుడు వస్తాడు కాబట్టి, ఖాళీ చేసి వెళ్లవలసిందిగా కాపలాదారుడు దుర్గారావుకు మాజీ సర్పంచ్ చెప్పినట్లు అనుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు సమచారం. హత్యకు పలు కారణాలు ఉన్నట్లు భావిస్తున్నారు. పోలీసులు హత్య ఉదంతాన్ని ఛేదిస్తే నిజాలు నిగ్గతేలుతాయి.

సీఐ ఆధ్వర్యంలో విచారణ

కైకలూరు సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో మండవల్లి ఎస్‌ఐ ఎ.మణికుమార్ కేసు విచారణ చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కైకలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఆహార కల్తీపై నిరంతరం దాడులు జరగాలి

- ఏఐసీపీవో రాష్ట్ర అధ్యక్షుడు సురేష్

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : రాష్ట్రంలో జరుగుతున్న ఆహార పదార్థాల కల్తీలను అరికట్టేందుకు దాడుల ప్రక్రియ నిరంతరం జరగాలని ఆల్ ఇండియా కన్సూమర్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ (ఏఐసీపీవో) రాష్ట్ర అధ్యక్షుడు కె.సురేష్ డిమాండ్ చేశారు. పెట్రోలు, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 19, 20 తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరిగిప ఏఐసీపీలో జాతీయ స్థాయి శిక్షణ తరగతుల్లో సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం విజయనగర్ కాలనీలోని ఏఐసీపీవో రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సదస్సు వివరాలను వెల్లడించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రాల అధ్యక్షులకు జాతీయ సమావేశంలో దిశానిర్దేశం చేసినట్లు తెలిపారు. పెట్రోలు, డీజిల్ వంటి నిత్యావసర వస్తువులను జీఎస్టీ చట్టం పరిధిలోకి తేవాలని, భారత ప్రభుత్వాన్ని కోరుతూ త్వరలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఓ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. వినియోగదారుల హక్కులపై రాష్ట్రంలో విస్తృతంగా సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు.

డెంగీ లక్షణాలతో రైల్వే ఉద్యోగి మృతి



పాత ఆర్‌ఆర్‌పేట (పూర్ణానందంపేట) : డెంగీ లక్షణాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం పాత ఆర్‌ఆర్‌పేటలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పాత రాజరాజేశ్వరిపేట జుడీషియల్ కాలనీలో నివాసముండే అడపాక సాంబమూర్తి (46) రైల్వే ఉద్యోగి. 10 రోజుల క్రితం జ్వరం రావడంతో రైల్వే హాస్పటల్‌లో చికిత్స కోసం వెళ్లగా డెంగీ లక్షణాలు ఉన్నాయంటూ నగరంలోని ఓ ప్రైవేటు హాస్పటల్‌కు పంపారు. అయితే ఐదు రోజుల నుంచి రక్తంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గుతూ వచ్చాయి. సాంబమూర్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఉపాధ్యాయురాలు మృతి



హనుమాన్‌జంక్షన్ రూరల్ : బాపులపాడు మండలం నారాయణపురం ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయురాలు బేతపూడి మేరి ఫ్లోరెన్స్ రాణి (47) డెంగీ వ్యాధి లక్షణాలతో మంగళవారం మృతి చెందారు. వీరవల్లికి చెందిన ఆమె రెండు రోజులుగా తీవ్రమైన జర్వంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం చిన్నవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ వైద్యశాలకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బేతపూడి మేరి ఫ్లోరెన్స్ రాణి వైరస్ జర్వం, డెంగీ వ్యాధి లక్షణాలతో మృతి చెందారు. ఆమె స్వగ్రామమైన కోడూరుపాడుకు మృతదేహాన్ని తరలించగా, జెడ్పీటీసీ సభ్యురాలు కైలే జ్ఞానమణి, ఎంఈవో కేఎస్ జాన్సస్, సర్పంచి వేమూరి ఆగస్తీనమ్మ, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు నివాళి అర్పించారు.

వసతి గృహంలో జేసీ పల్లెనిద్ర

విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసిన జేసీ



అవనిగడ్డ : ఎస్సీ బాలుర వసతిగృహంలో జేసీ గంధం చంద్రుడు పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి వసతి గృహాన్ని పరిశీలించిన జేసీ వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. తరువాత పులిగడ్డ గ్రామాన్ని జేసీ సందర్శించారు. తరువాత వసతి గృహంలో ఆయన రాత్రికి పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎంపీపీ బండే నాగవెంకటకనకదుర్గ, తహసీల్దార్ ఆశయ్య, ఎంపీడీవో సునీతాశర్మ, వార్డెన్ ఆర్.ప్రసాద్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు, వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

మెట్ట భూములను బంగారు భూములుగా మార్చేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విశేష కృషి చేశారు.. సుమారు రూ.300 కోట్లతో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు పూర్తి చేశారు.. ఆ పథకాలు నేడు గాలిలో దీపాలుగా మారాయి.. కృష్ణానదిలోని సంపుల వద్దకు నీరు రాకపోవడం.. కిలోమీటరుకు పైగా పొక్లెయినర్‌తో కాలువలు తీస్తున్నా ఉపయోగం లేకపోవడం.. వెరసి పెదకూరపాడు నియోజకవర్గంలో కోట్లతో నిర్మించిన పథకాలు నిరుపయోగంగా మారాయి.


త్యాళ్లూరు ఎత్తిపోతల పథకానికి నీరందక నదిలో తవ్విన కాలువ

ఉత్తపోతల పథకాలు

- నీరందక నిరుపయోగంగా మారిన వైనం
- సాగునీరు అందని పరిస్థితి
- ఇబ్బంది పడుతున్న రైతులు

అమరావతి: నియోజకవర్గంలో సాగు నీరందించేందుకు ధరణికోట, బలుసుపాడు, 75త్యాళ్ళూరు, అత్తలూరు, మునుగోడు, దిడుగు, పొందుగల ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. వీటి కింద 16390 ఎకరాలు ఉన్నాయి. ప్రస్తుతం సాగుకు నీరందని పరిస్థితి. బలుసుపాడు ఎత్తిపోతల పథకం 3091 ఎకరాల ఆయకట్టుకు, ధరణికోట ఎత్తిపోతల పథకం ద్వారా 2413 ఎకరాల ఆయకట్టుకు, 75త్యాళ్లూరు ఎత్తిపోతల పథకం ద్వారా 4469ఎకరాల ఆయకట్టుకు, సాగునీరు అందుతుంది. అలాగే అత్తలూరు ఎత్తిపోతల పథకం నుంచి 1330 ఎకరాల ఆయకట్టుకు, దిడుగు ఎత్తిపోతల పథకం ద్వారా 2650 ఎకరాల ఆయకట్టుకు, పొందుగల ఎత్తిపోతల పథకం 500 ఎకరాల ఆయకట్టుకు, మునగోడు ఎత్తిపోతల పథకం ద్వారా 1937 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంది.

నదిలో నీరందకపోవటం పెద్ద సమస్య

ప్రస్తుతం ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన కృష్ణానదిలో సంపుల వద్దకు నీరు కోసం సుమారు కిలోమీటరుకు పైగా ప్రత్యేకంగా పొక్లెయినర్ ద్వారా కాలువలు తీయిస్తున్నా ఉపయోగం ఉండటం లేదు. మిర్చి పంట సాగులో భాగంగా మొక్కలు నాటుకోవటానికి, వరినాటు వేయటానికి అవసరమైన నీటిని ఎత్తిపోతల పథకాలు అందించలేని పరిస్థితి. ప్రస్తుతం నదిలో భూగర్భ జలాలు తగ్గి నీటిలోతు తక్కువగా ఉండటం వల్ల ఎత్తిపోతల పథకాల మోటార్లలోకి నీటితోపాటు రాళ్లు, ఇసుక చేరటంతో మరమ్మతులకు వేలాది రూపాయల ఖర్చు చేయాల్సి వస్తుంది.

లిఫ్టులకూ ఇబ్బంది

గతంలో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఇసుక రీచ్‌ల్లో ఇష్టారాజ్యంగా డ్రెడ్జర్లతో తవ్వకాలు జరపటం వల్లే వందల కోట్ల రూపాయలతో నిర్మించి, లక్షలాది ఎకరాలకు సాగు నీరందిస్తున్న 15వరకు ఉన్న ఎత్తిపోతల పథకాలకు నీరందటం లేదు.

పులిచింతలలో నీరు లేదు

గతేడాది పులిచింతల ప్రాజెక్టులో నీరు ఉండటంతో ఏడాది మొత్తం విడతల వారిగా నీరు వదలగా, లిఫ్టుల ద్వారా రైతులకు ఇబ్బంది లేకుండా సాగునీరు వచ్చింది. ఈ ఏడాది ప్రస్తుతం నీరు లేకపోవటంతో పంటలను కాపాడుకోవటం ఎట్లా అని రైతుల్లో ఆందోళన మొదలైంది.

నిర్వహణకు నిధుల కరవు

గతంలో ఎత్తిపోతల పథకాలలో పాతవాటికి మరమ్మతులు, నిర్వహణ ఖర్చులను రైతు కమిటీలకు నిధులు మంజూరు చేసేవారు. ప్రస్తుతం ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవటంతోపాటు రైతులకు సమృద్ధిగా నీరందించలేక పోవటంతో వారి నుంచి వసూళ్లు కూడా రాక లిఫ్టు ఇరిగేషన్ నిర్వాహకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.


దిడుగు ఎత్తిపోతల నదిలో తవ్విన కాలువ

మిరప చేలు తడపటం ఎట్లా



ఈ ఏడాది ఇప్పటికీ నదిలో నీరు లేదు. మిర్చిపైరుకు తడులు పెట్టాలంటే భయమేస్తోంది. పదిహేనేళ్ల క్రితం మిర్చిపైరుకు సాగునీరు కోసం వేల రూపాయలు ఖర్చుతో ట్యాంకర్ల ద్వారా పెట్టుకున్నాం. మళ్లీ ఆ పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాం.

– మొకరాల ప్రేమ్‌కుమార్, ఆయకట్టు రైతు, మునగోడు

నీరందించటం కష్టమే



నాగార్జునసాగర్, శ్రీశైలం, పులిచింతల ప్రాజెక్టులలో నీరులేదని తెలుస్తోంది. దీంతో రైతుల దగ్గర నీటితీరువా వసూలు చేయాలన్నా చేయలేని పరిస్థితి. నీరు అందించలేకపోతే మరిన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎత్తిపోతల నిర్వహణ కష్టమే.

– భవిరిశెట్టి హనుమంతరావు, చైర్మన్, బలుసుపాడు ఎత్తిపోతల పథకం

కమిటీలే చూసుకోవాలి

ఎత్తిపోతల పథకాలకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. మరమ్మతులు, నిర్వహణ రైతు కమిటీలే చూసుకోవాలి. ప్రస్తుతం ఎత్తిపోతల పథకాలకు 16 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నాం. ఈ ఏడాది నీరందించటంపై కార్యాచరణ రూపొందించ లేదు.

– రాజు, ఏఈ, ఏపీఎస్ఐడీసీ

ఆకట్టుకున్న యంత్రాల ప్రదర్శన


యంత్రాల వివరాలు తెలుసుకుంటున్న జేడీఏ

గుంటూరు రూరల్ : చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, అదేవిధంగా రైతులకు అదనపు ఆదాయాన్ని కలిగిస్తాయని కమిషనరేట్ ఫామికనైజేషన్ జేడీఏ హరిబాబుచౌదరి తెలిపారు. బుధవారం మండలంలోని నల్లపాడు గ్రామంలోని ఏపీ ఆగ్రోస్ ప్రభుత్వ సంస్థలో మిత్ర ఆగ్రో మిషనరీస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల పునరుద్ధరణ యంత్రాలతో సులభతరంగా చిరుధాన్యాల శుద్ధి చేసే ప్రదర్శనను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఏపీ ఆగ్రోస్ స్టేట్ మేనేజర్ విద్యాసాగరరావు అధ్యక్షత వహించారు. హరిబాబచౌదరి మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలతో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అర్జించవచ్చన్నారు. చిరుధాన్యాలైన కొర్రలు, ఆరికెలు, వరిగెలు తదితరాలు వరికంటే 10 రెట్లు పొట్టు ధృడంగా ఉంటుందని అందువల్ల ప్రత్యేక యంత్రాల ద్వారా పొట్టును వదిలించినటయితే మార్కెట్‌లో అధిక ధరను రైతులు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మిత్ర ఏజెన్సీ ద్వారా 7 జిల్లాల్లో 44 మండలాలను ఎంపిక చేసిందని ఆయా మండలాల రైతులకు చిరుధాన్యాల సాగు, వాటి పునరుద్ధరణపై అవగాహన కల్పించి వాటిని శుద్ధి చేసి మార్కెట్‌లోకి మార్కెట్ ధరను పొందేందుకు చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటును చేపట్టిందన్నారు. అనంతరం యంత్రాల పనితీరును పరిశీలించారు. మిత్రా ఆగ్రోస్ ఏజెన్సీస్ ప్రొప్రయిటర్ బాలసుబ్రమణ్యం, ఏవో మధు, జిల్లా రీజినల్ మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి హ్యుందాయ్ వెర్నా కొత్త వెర్షన్



భవానీపురం (విజయవాడ): కుశలవ హ్యుందాయ్ లబ్బీపేట షోరూంలో హ్యుందాయ్ ది నెక్స్టట జనరేషన్ వెర్నా (ఐదోతరం) వెర్షన్‌ను బుధవారం మార్కెట్‌లోకి ప్రవేశ పెట్టారు. సంస్థ డైరెక్టర్ చుక్కపల్లి సిద్ధార్థ, జనరల్ మేనేజర్ అబ్దుల్ బాసిత్, సుందరం ఫైనాన్స్ మేనేజర్ ఎస్‌డీఎన్ శ్రీనివాస్, ఎస్‌బీఐ మేనేజర్ డాక్టర్ ప్రసాద్, హెచ్‌డీఎఫ్‌సీ మేనేజర్ ఎ.పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ ది నెక్స్టట జనరేషన్ వెర్నా 1.6 లీటర్ పెట్రోల్, డీజిల్ ఇంజన్‌తో ఆకర్షణీయమైన ధరలలో రూ.7.99 – 12.61 లక్షల (ఎక్స్ షోరూం) మధ్య లభిస్తాయన్నారు. ఆకర్షణీయమైన డిజైన్, బెస్ట్ ఇన్ సెగ్మెంట్ ఫీచర్స్, సన్‌రూఫ్, 7.0 ఎవిఎన్, క్రూస్ కంట్రోల్స్, 6 ఎయిర్‌బ్యాగ్స్, వెంటిలేటెడ్ సీట్లు, డైమండ్ కట్ ఎర్రైవల్స్, ప్రొజక్టెడ్ హెడ్ ల్యాంప్, మూడు ఏళ్ల అన్ లిమిటెడ్ వారెంటీ, సరికొత్త కలర్స్‌తో అందుబాటులో ఉన్నాయని వివరించారు. వెర్నా కొత్త వెర్షన్ ప్రారంభ ధరలు మొదటి 20000 వినియోగదారులకు మాత్రమే వర్తిస్తాయని, అనంతరం కొత్త ధరలు నిర్ణయిస్తామని హ్యుందాయ్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వినియోగదారులను కోరారు. సేల్స్ మేనేజర్ ఎమ్.వెంకటేశ్వరరావు, సేల్స్ కన్సల్టెంట్స్, ఫైనాన్షియర్స్ పాల్గొన్నారు.

ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు గుర్తింపు

సీఐఐ ఏపీ చైర్మన్ జేఎస్ఆర్‌కే ప్రసాద్



మొగల్రాజపురం (విజయవాడ తూర్పు): దేశ ఆర్థికాభివృద్ధిలో నవకల్పనలే కీలకమని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సి.ఐ.ఐ.) ఆంధ్రప్రదేశ్ చైర్మన్ జె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అన్నారు. పి.బి.సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం ప్రారంభమైన ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపుతోపాటుగా విలువ ఉంటుందన్నారు. యువత విభిన్నమైన ఆలోచనలతో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సామాజిక కోణంలో సమస్యల పరిష్కారానికి వినూత్న ఆలోచనలతో పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలన్నారు. గ్లోబల్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో తరుణ్, సిద్ధార్థ కళాశాల డీన్ రాజేష్, సిద్ధార్థ అకాడమీ సభ్యురాలు శశికళ, డైరెక్టర్ బాబూరావు సదస్సులో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసిన టీడీపీ

వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకుడు కోగంటి ధనుంజయ


సమావేశంలో మాట్లాడుతున్న ధనుంజయ

కూరాడ (గుడ్లవల్లేరు) : రాష్ట్రంలో ప్రజా సమస్యల్ని గాలికి వదిలేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు నంద్యాల ఉప ఎన్నికల వద్ద తిష్ట వేసి తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకుడు కోగంటి ధనుంజయ అన్నారు. బుధవారం సాయంత్రం ఆయన కూరాడ వైఎస్సార్ సీపీ నేత మహారెడ్డి మురళీకృష్ణ నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కేవలం డబ్బు, మద్యాన్ని ఎరగా చూపి గెలిచేందుకు టీడీపీ నేతలు సర్వశక్తులు ఒడ్డుతున్నారని ఆరోపించారు. నంద్యాల, కాకినాడ ఉప ఎన్నికల్లో తమ పార్టీ అఖండ విజయాన్ని సాధించటం తథ్యం అన్నారు. టీడీపీకి అంతిమ రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కోటప్రోలు నాగు, పార్టీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు తాళ్లూరి మాధవ్ పాల్గొన్నారు.

కల్చరల్ సెంటర్‌ను సందర్శించిన రాఘవయ్య

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : స్థానిక జమ్మిచెట్టు సెంటర్‌లో ఉన్న ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతిని రాష్ట్ర ప్రభుత్వ వాస్తు, సాంస్కృతిక సలహాదారుడు రాఘవయ్య బుధవారం సందర్శించారు. సెంటర్‌లో జరుగుతున్న ప్రాచీన రాతప్రతులు, నాణేలు, స్టాంపులు, అరుదైన ఆయుర్వేద, ధర్మశాస్త్ర గ్రంథాల ప్రదర్శనను తిలకించారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రెండున్నరేళ్లుగా నిర్వహించిన సాంస్కృతిక, చిత్ర, నాట్య కార్యక్రమాలతో పాటు అంతర్జాతీయ కవి సమ్మేళనం గురించి, చరిత్రను భవిష్యత్ తరాల వారికి అందించడానికి చేపట్టిన పరిశోధనల గురించి కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ఆయనకు వివరించారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు జి.పద్మశేఖర్, బి.ధర్మారావు ఆయన వెంట ఉన్నారు.

‘టాటా ఏస్’ నూతన మోడళ్ల విక్రయాలు ప్రారంభం



భవానీపురం (విజయవాడ పశ్చిమ) : టాటా మోటార్స్ ఏస్ మూడు నూతన మోడల్స్ విక్రయాలను బుధవారం ప్రారంభించారు. భవానీపురం పున్నమిఘాట్ వద్ద ఉన్న బొబ్బూరి గ్రౌండ్స్‌లో టాటా మోటార్స్ రాష్ట్ర హెడ్ రవి ఉపాధ్యాయ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. జిప్ ఎక్సెల్ (6.3ఎఫ్‌టీ), ఏస్ ఎక్సెల్ (8.2 ఎఫ్‌టీ), మెగా ఎక్సెల్ (8.2 ఎఫ్‌టీ) వాహనాలను 15 శాతం ఎక్స్‌ట్రా లోడ్ బాడీతో మార్కెట్‌లోకి ప్రవేశపెట్టామని తెలిపారు. కొనుగోలుదారులకు ఈ వాహనాలు ఎంతో లాభదాయకంగా ఉంటాయన్నారు. అలాగే, వారెంటీతోపాటు ప్రొలైఫ్ ఇంజన్ అందుబాటు ధరల్లో ఇస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఏస్ నూతన మోడల్స్ బుక్ చేసుకున్న కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టాటా మోటార్స్ రాష్ట్ర ప్రొడక్ట్ హెడ్ శ్రీకాంత్, టెరిటరీ సేల్స్ మేనేజర్స్ నసీరుద్దీన్, అమీర్, జాస్పర్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ జగదీష్, బొబ్బూరి భూపాల్, సేల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన స్టాండింగ్ కమిటీ ఎన్నిక

విజయవాడ సెంట్రల్ : విజయవాడ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎంపిక పూర్తయింది. టీడీపీకి ఆరుగురు సభ్యులతో కొత్త కమిటీ ఏర్పాటైనట్లు కమిషనర్ జె.నివాస్ బుధవారం ప్రకటించారు. ఆత్కూరి రవికుమార్ (45వ డివిజన్) దేవినేని అపర్ణ (2వ డివిజన్), బుగతా ఉమామహేశ్వరి (56వ డివిజన్), కొనపర్తి వెంకటేశ్వరరావు (38 డివిజన్), కొత్తా రమాదేవి (12వ డివిజన్), ఎదుపాటి రామయ్య (28వ డివిజన్)తో నూతన కమిటీ ఎంపికైంది. సెంట్రల్ నియోజక వర్గానికి చెందిన ఆత్కూరి రవికుమార్ రెండోసారి కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. కొత్త కమిటీని పలువురు టీడీపీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు అభినందించారు. సెప్టెంబర్ మొదటి వారంలో తొలి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు సమాచారం.

- అభివృద్ధికి నోచని పర్యాటక ప్రాంతం
- సినిమా షూటింగ్‌లు, పర్యాటకులతో నిత్యం సందడే
- వెక్కిరిస్తున్న అసంపూర్తి రహదారి, రిసార్ట్స్ దిమ్మలు
- చంద్రబాబు హంసలదీవి పర్యటనకు సంవత్సరం



నేటికి అసంపూర్తిగానే ఉన్న సంగమ రహదారి

హంసలదీవి..
అభివృద్ధి ఎండమావి

కోడూరు (అవనిగడ్డ) :

హంసలదీవి కృష్ణా సాగర సంగమ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు అడ్డుగా ఉన్న అటవీశాఖ నిబంధనలను సడలించి, అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు ప్రయత్నాలు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు గుప్పించిన హామీలు బూడదలో పోసిన పన్నీరే అయ్యాయి. ఏడాది గడిచిందే గానీ, సంగమం వద్ద నేటి వరకూ ఎలాంటి అభివృద్ధి పనులూ జరగలేదు. గత ఏడాది కృష్ణా పుష్కరాల సమయంలో ఆగస్టు 18న చంద్రబాబు సాగర సంగమ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన తీరంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ హంసలదీవి క్షేత్రం ఎంతో పవిత్రమైనదని, ఈ ప్రాంతాన్ని సందర్శించడం తన పూర్వ జన్మసుకృతంగా భావిస్తున్నట్లు చెప్పారు. సంగమ ప్రాంతాన్ని అభయారణ్య ప్రాంతం నుంచి మినహాయించేలా కేంద్ర అటవీశాఖ అధికారులలతో చర్చిలు జరిపి, వెంటనే ఇక్కడ అభివృద్ధి పనులు మొదలు పెడతామని తెలిపారు. చూడటానికి అతిసుందరమైన ప్రాంతం కేవలం సాగరసంగమం ఒకటేనని, ఇలాంటి ప్రదేశాన్ని ‘వన్ ఆఫ్ దీ బెస్ట్ టూరిజం’ స్పాట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పుష్కర భక్తుల సాక్షిగా ఆయన హామీ ఇచ్చారు.

సీన్ కట్ చేస్తే..

చంద్రబాబు పర్యటన ముగిసి ఏడాది గడిచినా నేటి వరకూ సంగమం వద్ద ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదు. పుష్కరాల సమయంలో నిలిచిన సంగమ రహదారి అసంపూర్తిగా ఉండి నేటికీ పర్యాటకులను వెక్కిరిస్తోంది. రిసార్ట్స్ నిర్మాణ దిమ్మలు, సగంలో ఆగిపోయిన విద్యుత్ లైన్ పనులు కూడా ముందుకు సాగలేదు. సంగమం వద్దకు రోజురోజుకూ యాత్రికుల సంఖ్య పెరుగుతోంది కానీ, వసతులు లేకపోవడంతో పర్యాటకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తీరంలో తాగేందుకు కనీసం తాగు నీరు కూడా లేదు. పాలకాయతిప్ప కరకట్ట దగ్గర నుంచి సముద్రం వరకూ ఉన్న రహదారి పూర్తిగా గుంతలు పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు కనీసం మరుగుదొడ్లు లేకపోవడం ఈ ప్రాంత దుస్థితిని వివరిస్తుంది. తీరంలో ఉన్న డాల్ఫిన్, విశ్రాంతి భవనాలను అటవీశాఖ అధికారులు తమ అధీనంలోకి తీసుకుని, ఎప్పుడు తాళాలు వేసి ఉంచడంతో నిరుపయోగంగా మారాయి. ఈ సమస్యలతో సంగమ ప్రాంతం కొట్టుమిట్టాడుతున్నా, సీఎం ఇచ్చిన హామీలు మరిచారని దివివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టి, హామీలను నెరవేర్చాలని కోరుతున్నారు.



తీరంలో వెక్కిరిస్తున్న రిసార్ట్స్ దిమ్మలు



గత ఏడాది పుష్కరాల్లో హంసలదీవి వద్ద కృష్ణమ్మకు పూజలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

దేశభక్తిని చాటిన నృత్య ప్రదర్శనలు

ఘనంగా టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

విజయవాడ కల్చరల్ : అందరిలో స్ఫూర్తినింపిన నింపిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు. ఆయన జయంతి సందర్భంగా ఊయ్యూరు శ్రీవిశ్వశాంతి విద్యాసంస్థల చిన్నారులు నృత్య నీరాజనం అందించారు. ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన అంశాలు నేత్రపర్వంగా సాగాయి. చైర్మన్ మాదాల సుబ్రహ్మణ్యేశ్వరరావు పర్యవేక్షణలో జగతి సిగలో, మా తుజే సలామ్, వందేమాతరం, లంబాడా, ముద్దుగారే యశోద తదితర గీతాలకు నృత్యాలను అభినయించారు. నృత్య దర్శకత్వం ఘంటసాల పవన్‌కుమార్ నిర్వహించారు.

మహనీయుడు ప్రకాశం పంతులు

మహనీయుడు ప్రకాశం పంతులు అని మంత్రి దేవినేని ఉమమహేశ్వరరావు కొనియాడారు. సభా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రకాశం పంతులు గురించి వివరించారు. సీనియర్ పాత్రికేయుడు, ప్రకాశం పంతుల వద్ద కార్యదర్శిగా పనిచేసిన తుర్లపాటి కుటుంబరావు, జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ తదితరులు ప్రసంగించారు. ప్రకాశం పంతులు పాత్రధారి ఫజీవుల్లాను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డి.విజయభాస్కర్, పరకాల ప్రభాకర్ అభినందించారు. నగరానికి చెందిన 21 మంది స్వాతంత్ర్య సమరయోధులను అతిథులు సత్కరించారు. కార్యక్రమలను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ విజయభాస్కర్ నిర్వహించారు.



మహనీయుల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



కాలం కాంతి కంటే వేగంగా పరిగెడుతుంటే.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతుంటే.. అప్పటిదాకా డామినేట్ చేసినవి కొన్ని కాలచక్రంలో మరుగునపడతాయి. ఇంకొన్ని కరిగిపోతాయి. అలాంటి జ్ఞాపక చక్రం మనముందు మెదిలినప్పుడు ప్రతి ఒక్కరికీ గుంటూరు మాయాబజార్ కళ్ల ముందు తప్పక మెదులుతుంది. పాత కాలం నాటి బైకులే కాదు.. కార్ల అన్ని రకాల విడిభాగాలు ఇక్కడ కోకొల్లలు. అంతేకాదు.. క్షణాల్లో ఏ బైకునైనా రిపేరు చేస్తారు కాబట్టి దీన్ని మాయా బజార్ అంటారు.


మాయాబజార్ ఇదే..

పాతగుంటూరు (గుంటూరు పశ్చిమ) : పాత వాహనాలు, స్పేర్ పార్టులు కావాలంటే మనకు వెంటనే గుర్తొచ్చేది గుంటూరు నగరంలోని లాల్‌బహదూర్ మార్కెట్. దీన్నే మాయాబజార్ అని కూడా అంటారు. ఈ పాత వస్తువుల వ్యాపారాన్ని ఆసరాగా చేసుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వందల కుటుంబాలు జీవిస్తున్నాయి. కొత్తపేట పరిధిలోని మాయబజార్‌లో సుమారు 60ఏళ్ల కిందట ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి, ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సందర్శించారు. నిరుపేదలు జీవించేందుకు ఈ ప్రాంతాన్ని వారికి కేటాయించారని వ్యాపారులు చెబుతున్నారు. అప్పటి నుంచి దీనికి లాల్‌బహదూర్ మార్కెట్‌గా పేరు పెట్టారు. ఏదో మాయ చేసినట్టుగా.. ఎటువంటి బైక్‌ను అయినా నిమిషాల్లో రిపేర్ చేసి ఇస్తారు కాబట్టి.. ఈ ప్రాంతానికి మొదట్లో మాయాబజార్ అని పేరొచ్చింది.

ఎంతోమందికి జీవనోపాధి

ఆరు దశాబ్దాలుగా ఇక్కడ పాత వాహనాలు, వాహనాల విడిభాగాలు అమ్మే వ్యాపారం జరుగుతోంది. ఈ మార్కెట్‌లో వాహనాలకు సంబంధించి లేని వస్తువు అంటూ ఏది ఉండదు. పాత టూ, త్రీ, ఫోర్ వీలర్‌కు సంబంధించిన పాత వస్తువులను విక్రయించే సుమారు వందకుపైగా దుకాణాలు ఇక్కడ ఉన్నాయి. హెడ్ రిపేర్, క్రాంక్ రిపేర్ చేసే 25 దుకాణాలు ఉన్నాయి. పాత టైర్లు అమ్మే 50కి పైగా దుకాణాలు ఉన్నాయి. ప్రత్యక్షంగా వెయ్యిమంది వరకూ దీనిపై ఆధారపడి జీవిస్తుంటే, పరోక్షంగా నగరంలోని సుమారు 3వేల నుంచి 4వేల మంది మెకానిక్‌లు కుటుంబాలతో బతుకుతున్నారు. గుంటూరు నగరమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మెకానిక్‌లు, వినియోగదారులు ఇక్కడకు వచ్చి సెకండ్‌హ్యాండ్ వస్తువులను కొంటారు.

వసతులు శూన్యం

నగరపాలక సంస్థ, ఎమ్మెల్యే నిధి, దుకాణదారుల ఆధ్వర్యంలో 1999వ సంవత్సరంలో లాల్‌బహదూర్ మార్కెట్‌లో 88 గదులతో నూతన కాంప్లెక్స్ ఏర్పాటైంది. అప్పటినుంచి నగరపాలక సంస్థకు అద్దె రూపంలో ఆదాయం సమకూరుతున్నా, మౌలిక వసతులు(మరుగుదొడ్లు, నీటి వసతి) కల్పించకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అద్దె చెల్లింపులు సక్రమంగా చెల్లిస్తున్నా వసతులు కల్పించట్లేదు. ఈ మార్కెట్‌లో ఒకరిద్దరు తప్ప అంతా మైనారిటీలే ఉన్నారు. వారసత్వంగా ఈ వృత్తినే కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు టూ, త్రీ వీలర్‌కు చెందిన పాత సామగ్రి విక్రయిస్తుంటే, మరికొందరు నాలుగు చక్రాల వాహనాల వ్యాపారం చేస్తున్నారు. వీరిలో అధికశాతంలో నిరక్షరాస్యులే. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందడంలేదని వ్యాపారులు చెబుతున్నారు. మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

వేలంలో పాడుకుంటారు

ఆర్టీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో ద్విచక్ర వాహనాల ఆక్షన్ పెట్టినపుడు వ్యాపారులంతా కలిసి పాటపాడి దక్కించుకుంటారు. వాటిలో పనికొచ్చే వాహనాలను మార్కెట్‌లో అమ్ముతారు. కొన్నింటిలో పనికొచ్చే పార్టులు తీసి వాటిని సెకండ్ హ్యాండ్ వస్తువులుగా అమ్ముతారు. చేతక్, బాక్సర్, సుజుకి, యమహా, ఎన్‌ఫీల్డ్ బులెట్, రాజ్‌దూత్, కవాస్కి వంటి వాహనాలకు కూడా ఇక్కడ సెకండ్ హ్యాండ్ వస్తువులు దొరుకుతాయి.


మాయాబజార్‌లో కుప్పలుగా పోసిన పాత బైకులు, కార్లు







కష్టపడితేనే జీవనం

ఉదయం నుంచి సాయంత్రం వరకూ పాత వాహనాలను పగలగొట్టి విడిభాగాలను బయటికి తెస్తేనే మాకు జీవనోపాధి. దశాబ్దకాలంగా ఈ ప్రాంతంలో పనిచేసి జీవిస్తున్నా.

– షేక్ అలీమ్,
కార్మికుడు



ఆదరణ ఉంది

50ఏళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్నా. బేరింగ్‌ల కోసం ఇతర రాష్ట్రాల నుంచి మెకానిక్‌లు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. వాహనాల స్పేర్ పార్టులకు ఇప్పటికీ గిరాకీ ఉంది. అందుకే దీన్నే నమ్ముకుని జీవిస్తున్నాం. వసతులు కల్పిస్తే బాగుంటుంది.

– మిర్జా హిదాయితుల్లా,
ఓల్డ్ బేరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు



వసతులు కల్పించండి

మార్కెట్‌లో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. మరుగదొడ్లు, నీటి వసతి లేకపోవడంతో అసౌకర్యానికి గురవుతున్నాం. వెంటనే వసతులను కల్పించాలని కోరుతున్నా.

– రజాక్.
వ్యాపారి



పదం పలికితే పరవశం
భారతీయ కళలకు
మొట్టమొదటి అమ
శ్రీమద్భగవద్గీత, స
నాట్యశాస్త్రం అధ్యం
వచ్చిన ఆమె 'సాక్షి'

రస రమ్యం

సాక్షి : నాట్యం ఏ వయస్సు
సౌమ్య : నా ఐదో ఏటనే.
యజ్ఞనారాయణశర్మ, నాన
టరామశర్మ నాట్యం చేయ
పాడుకుంటూ, అడుగులు
నాన్నగారు నాకు ఆ వయ
ప్రారంభించారట.
సాక్షి: కూచిపూడికి సంబం
కోర్సులు చేశారా?
సౌమ్య : కూచిపూడిలో ఎ
లోని గంధర్వ మహావిద్యా
బీబీఎం పూర్తయ్యాక ఎం
యూనివర్సిటీ ఆఫ్ గ్లోబల్
'గౌరవ డాక్టరేట్' ప్రదాన
దనంపై పీహెచ్‌డీ చేయాల
సాక్షి : నాన్నగారితో కలిసి
కల్పనలు ఏమైనా ఉన్నాయ
సౌమ్య : కూచిపూడిలో య
భారతి, అమరావతి నృత్య
కలిసి పనిచేశాను.





సబ్‌కా మాలిక్ ఏకో హై

పర్యావరణ హితమే సర్వమత సారమని నిరూపించారు ఆ ముస్లిం విద్యార్థులు. జీఈవీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో బుధవారం మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఈవీ ప్రాజెక్టు అధినేత వీరమాచనేని రంగప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. కెమికల్స్‌తో చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే ఉపయోగించాలని, అందుకోసమే తాము యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో ఈనెల 25 తేదీ వరకూ ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకూ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. పటమట సూర్య విద్యానికేతన్‌లోని ముస్లిం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అటుగా వెళ్లేవారికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

నాట్యం.. సౌమ్యం

...ం, పాదం కదిలితే అద్భుతం. ప్రపంచవ్యాప్తంగా వేదికలెన్నో వరించి తరించిన పరవశాల అద్భుతం పేరే భాగవతుల సౌమ్య. ...ం సుసంపన్నమైన చిరునామాగా, చిరకాలంగా వర్ధిల్లుతున్న ఈమె 'భాగవతుల' వంశంలో నాట్యానికి అంకితమైన ...మ్మాయి. తండ్రి భాగవతుల వెంకటరామశర్మ దగ్గర తన ఐదో ఏటనే నాట్యాభ్యాసం ప్రారంభించింది. మహిషాసురమర్దిని, ...రస్వతిపూజ వంటి విలక్షణ అంశాలను అక్కున చేర్చుకుంది. నర్తిస్తూ, బోధిస్తూ, తండ్రితో కలిసి నృత్య దర్శకత్వం వహిస్తూ, ...యనం చేస్తూ విజయవాడ ఖ్యాతిని ఖండాంతరం చేస్తున్నారు సౌమ్య. ఇటీవల విజయవాడలో ప్రదర్శన ఇచ్చేందుకు ...తో కొద్దిసేపు మాట్లాడారు.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ



మహిషాసుర మర్దనిగా సౌమ్య

Interview

...్యలో ప్రారంభించారు?
... తాతగారు భాగవతుల ...న్నగారు భాగవతుల వెంక...డం చూసి, నేను కూడా ... వేసేదాన్నట. అది చూసి ...సులోనే నాట్యం నేర్పడం

...ధించి ఏమైనా

...ంఎ, భరతనాట్యంలో పూణె ...్యలయ నుంచి ఎంఏ చేశాను. ... ఇంగ్లిష్ చదువుకున్నాను. ...్ పీస్, పాండిచ్చేరి వారు ...ం చేశారు. కూచిపూడిలో కొత్త ...ని ఉంది.

... చేసిన నృత్య ...మా?

...క్షగానాలు, జోగిని, సమైక్య...్య రూపకాలకు నాన్నగారితో

సాక్షి : వివాహం కాగానే మహిళలు కుటుంబానికే అంకితమైపోతారు. మీరెలా సమర్థించుకుంటున్నారు?

సౌమ్య : తల్లిదండ్రులతో పాటు మావారు కూడా నన్ను ప్రోత్సహిస్తున్నారు. మాకు ఒక అబ్బాయి. ఒకటో తరగతి చదువుతున్నాడు. ఇంటికి, నాట్యానికి సమప్రాధాన్యత ఇస్తున్నాను.

సాక్షి : నేటితరం నాట్యం పట్ల అంకితభావం కోల్పోతున్నారు. అందుకు కారణం?


సౌమ్య : గతంలో ఉన్న అంకితభావం ఈరోజుల్లో లేదు. ప్రస్తుతం ఉన్న విద్యావిధానం కూడా ఇందుకు కొంత కారణం. తల్లిదండ్రులు కళలకు ద్వితీయ ప్రాధాన్యత ఇస్తున్నారు. గురువులకు గౌరవ మర్యాదలు ఇవ్వడం కూడా తగ్గిపోయింది. నాలుగైదు అంశాలకే ప్రదర్శనలు ఇవ్వాలనుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా నాట్యాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెడితే విద్యార్థులకు నాట్యంపై శ్రద్ధ కలిగే అవకాశం ఉండొచ్చు.

సాక్షి : మీ నాట్య ప్రయాణం గురించి..

సౌమ్య : ఇప్పటివరకు దేశవిదేశాల్లో నాలుగైదువేల ప్రదర్శనలిచ్చాను. 'కళామండపం'లో విజిటింగ్ టీచర్‌గా వెళ్తుంటాను. మైసూరు దసరా ఉత్సవాల్లో, తంజావూరు బృహదీశ్వరాలయం, దుబాయ్ షాపింగ్‌మాల్‌లో నాట్యం చేయడం ఒక మధురానుభూతి. అన్నిచోట్లా నాట్యం చేస్తూ వివరిస్తాను. సమైక్యాంధ్రప్రదేశ్ నిర్వహించిన కూచిపూడి యక్షగాన పోటీల్లో పాల్గొన్న మొత్తం 30 బృందాల్లో ప్రథమస్థానంలో నిలిచాం. ఢిల్లీ స్కూల్‌లో మూడురోజుల పాటు కూచిపూడి ప్రాధాన్యాన్ని వివరించాను. 'సరస్వతి' నృత్యరూపకం విజయవాడలో మొదటిసారి ప్రదర్శించాను.

సాక్షి : కూచిపూడిలో వింత పోకడలు కనిపిస్తున్నాయి? సంప్రదాయ నాట్యం అవుతుందా?

సౌమ్య : కూచిపూడితో ఫ్యూజన్, ఫీట్లు చేయకూడదు. డ్యాన్స్ డ్రస్ వేసుకుని.. సినిమా పాటలకు నర్తించడం, కేన్ రింగులు, కుండలు, మేకులు, గాజు పెంకులపై నాట్యం చేసి కరతాళ ధ్వనులు అందుకుంటూ అదే కూచిపూడి అంటుంటే బాధగా అనిపిస్తుంది. కూచిపూడి జతులను విలక్షణంగా ప్రదర్శించినా కొత్తదనమే అవుతుంది కదా. 'తరంగం' నర్తించేటప్పుడు తలపై చెంబు కూడా ఉండకూడదన్నారు డాక్టర్ వెంపటి చినసత్యం గారు. పళ్లెం మీద కేవలం ఒక్క నిమిషం మాత్రమే నాట్యం చేయాలన్నారు.



ఏయే అంశాలు ఇష్టపడతారు?

స్త్రీశక్తికి నిదర్శనమైన 'మహిషాసురమర్దని', 'ఇదిగో విశ్వమోహిని' లో మోహిని చాలా ఇష్టం. శ్రీమద్భగవద్గీత, రామాయణం, వివేకానంద, అన్నమయ్య ఎన్ని చేసినా నాకు 'కృష్ణుడు' అంటే విపరీతమైన భక్తి. శ్రీమద్భగవద్గీతలో కృష్ణ వేషధారణకు 'స్వర్ణసిద్ధేంద్రయోగి' ప్రప్రథమ పురస్కారం అందుకున్నాను.



■"ONE SITTING" COMPLETE B.Tech, DIPLOMA, Ph.D., L.L.B., D/B Pharma, Any DEGREE, P.G., 10th, INTER in 6MONTHS. ✆ : 9014122266 [B-581145]

■**Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నక ల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-884471]

■**అతి తక్కువ ఫీజులతో** APOS & NIOS **ద్వారా** డైరెక్ట్ 10th ఒకే సం॥లో ఇంటర్, డిగ్రీ, శ్రీ కృష్ణ దేవరాయ, రాయలసీమ, గీతమ్, ఆలీఘర్, ముస్లీం యూనివర్శిటీల ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA, B.Li.Sc, M.Li.Sc., ఆథరైజ్డ్ స్టడీ & ఎగ్జామినేషన్ సెంటర్, VJR డిగ్రీ కాలేజ్, NTR సర్కిల్, విజయవాడ. 92480 10203, 98498 48988 [G-597369]

COACHING

■**KR's Academy : Inter, Maths,** Phy, Che (I.P.E. & OBT) Mogalraj puram & 6th - 10th, Tuitions in Currency Nagar ✆ 98485 58159, 81431 96636 [B-1278]

HOME TUTIONS

■**Navabharath Maths Home** Tuitions IX, X (State & CBSE) +1, +2 (CBSE) Jr & Sr. Inter, Eamcet, JEE, IIT, B.Tech, CA-CPT ✆ 9866814416. [B-599189]



FLAT FOR SALE

■**SFT 3,300/లకే VJA బందర్‌రోడ్డు** దగ్గరలో తాడిగడపలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌస్, జిమ్, హోం థియేటర్, RO వాటర్, సోలార్ వాటర్ తదితర సౌకర్యాలతో 2 & 3 BHK లగ్జరీ అపార్ట్‌మెంట్లు గృహప్రవేశానికి సిద్ధం గా కలవు. ✆ 73372 43565, 94401 20033 [B-1105]

HOUSE FOR SALE

■**విజయవాడ, పాత రాజరాజేశ్వరిపేట,** మెయిన్ రోడ్డులో తూర్పు ఫేసింగ్ 224 చ॥గ॥లలో ఇల్లు అమ్మబడును. సంప్ర॥ ✆ 9291516411. [B-609297]

PLOT FOR SALE

■**కంచికచర్ల ఊరులో ఇళ్ళ ప్రక్కన** చ॥గ॥ 5,500/- మాత్రమే మరియు మైలవరం హైవే ప్రక్కన ఇళ్ళ మధ్యలో చ॥గ॥ 2,500/- సంప్ర ✆ 89197 42927 [B-454]

■**అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500** గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

■**శ్రావణమాసం ఆఫర్ : 10 గ్రా॥ గోల్డ్+ రిజి.ఫ్రీ.** నున్నకి 5 కి.మీ. దూరంలో హైవేకి (150 మీటర్లు) దగ్గర్లో ప్లాట్స్. గజం 7200 విలువ చేసేది. కేవలం 4,300/-మాత్రమే✆ 9703767152,7416774365 [B-457]

■**విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ॥గ॥ రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 95051 83218 [B-399]



HOUSE (OR) SITE WANTED

■**గుడివాడనందు 150 చ॥గ॥ల నుండి 200** చ॥గ॥లలో ఉన్న ఇండివిడ్యూవల్ హౌస్ కొనడానికి కావలెను మరియు పెదపారుపూడిలో 5 లేక 6 సెంట్లలో నిర్మించిన ఇల్లు లేదా స్థలము కావలెను. సంప్ర : ✆ 76740 45459 [B-884133]



■**LED, LCD, ఫ్రిజ్‌లు, ACలు** అన్ని కంపెనీలు, సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCDలు, సోనీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036 [B-453]

BUSINESS OFFER



■**CNC Milling & CNC Lathe** Available for dies making & Job works. Contact : Ramesh Auto Industries Pvt Ltd., ✆ 90529 97777 [B-450]

■**డైస్ తయారీచేయుటకు CNC** మిల్లింగ్ మరియు CNC లేత్ కొండపల్లి నందు కలవు. సంప్రదించగలరు. ✆ 90529 97777 [B-451]

■ **పుట్టగొడుగుల పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే** ఉంటూ నెలకు అధిక ఆదాయం సంపాదించండి. మీరుపెంచే పుట్టగొడుగులు మేము కొంటాము. ప్రభు మష్రుమ్స్ ప్రాడక్ట్స్ 9392371493 [G-597251]

GOLD FINANCE



■**బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■**బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■**బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■**Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మిపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]


WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా **8-10 KG** ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

REPAIRS



■కేశవ ఎలక్ట్రానిక్స్ **Samsung, Sony, LG,** LED, LCD అన్ని కంపెనీల TVలను మీ ఇంటి వద్దనే రిపేరు చేయబడును మరియు అమ్మబడును / కొనబడును. ✆ 93932 63555. [B-599070]



■ **Foton Decors** (విజయవాడ) సంస్థ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన 3డి స్టూడియో మ్యాక్స్ డిజైనర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్ కావలెను. టూ వీలర్ తప్పనిసరి ✆ 93464 19999 [B-92]

■ **10th / Inter / Deg / చదివిన** టెలికాలర్స్ / రిసెప్షనిస్టులు / ఆఫీస్ అసిస్టెంట్స్ కావలెను. ✆ 94912 01181, 0866-2571129 [B-609293]

■ **కృష్ణాజిల్లా, ముదినేపల్లి, కైకలూరు** ఏరియాలో ప్రముఖ టైల్స్ ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. వ॥ 25 టు 50లోపు ✆ 92463 25282 [B-599197]

■ **ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీకి సెక్యూరిటీ గార్డ్స్** కావలెను. మంచి జీతము + PF + వీక్లీఆఫ్. 10th, H 5'.5", 26తేది ఉ॥ 9 గం॥ షుగర్ ఫ్యాక్టరీలో ఇంటర్వ్యూ. ✆ 80080 22446 [B-1798]

■ **రూ. 1500/-కే డి.టి.పి., ఫొటోషాప్,** ఇంటర్‌నెట్ టైపింగ్ నేర్పించి వెంటనే ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగం ఇప్పించబడును. ✆ 96768 96788 [B-13]

■ **మచిలీపట్నం గోల్డ్‌కవరింగ్ షాపులో ఆర్గనైజర్గా** చేయుటకు డిగ్రీ కలిగిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. స్థానికులకు మాత్రమే. మంచి జీతం, సం : 9290844754 [B-579390]

■ **బ్యాడ్జి లైసెన్స్‌గల TATA ACE వ్యాన్ డ్రైవర్లు** & షాప్‌లకు క్యాన్స్ వేయుటకు హెల్పర్లు VJA పాయకాపురంలోని మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయుటకు కావలెను. ✆ 99850 26298. [B-599240]

■ **లేడీ హెల్పర్, హిందువు, 30 సం॥లోపు** 10th Pass / Fail. సీతారామపురం ఫర్నిచర్ షాపులో 10am to 8.30 pm చేయుటకు కావలెను. మంచి జీతం+ భోజనం + రూట్ పాస్. ✆ 9247288381. [B-599066]

■ **మచిలీపట్నంలో ప్రముఖ పిల్లల హాస్పటల్** నందు పనిచేయుటకు అనుభవం కలిగిన A.N.M. లేక G.N.M. నర్సులు కావలెను. ఆసక్తి కలవారు సంప్రదించండి. ✆ 08672-221528 [B-579389]

■ **Wanted teachers: Eng., PS, NS, Social** for up to 10th, mostly B.Ed req., Dr. J.Frank Davis High School (E.M), Nidumolu, Movva (M) ✆ 9160123427,9052544333. [B-1788]

■ **ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత** : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94939 78211 [B-0062]

■ **ఇంటి వద్దనే ఉండి చేసుకొనుటకు** Part Time / Full Time Wroks కలవు. Age Limit 18-30yrs. Contact: 90526 48657, 7799529013. [B-599175]

■**ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో** నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597439]

■ **ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే** పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ **మార్కెటింగ్ మిత్రులకు / నిరుద్యోగు లకు** / రిటైర్డ్ / చిరుద్యోగులకు F/M ఫుల్ టైం / పార్ట్‌టైం కమిట్‌మెంట్ శాలరీ / మంచి కమీషన్ + బొనాంజా ✆ 93930 17799 [B-1247]

■ **Computer Operator Jobs for Freshers** / Females, Free Training, No Targets, Direct Placement. Qly: Inter / Degree/ Diploma Pass/Fail. ✆ 9848189218, 7386608708. [B-599181]

■ **క్రాంప్టన్ సర్వీస్ సెంటర్ నందు ఫ్యాన్స్, గీజర్స్** మరియు ఎలక్ట్రికల్ అప్లయిన్స్ రిపేరు చేయుటకు అనుభవం గల ఎలక్ట్రీషియన్స్ కావలెను. శాలరీ లేదా కాల్ బేసిస్. 2 వీలర్ మస్ట్ ✆ 94400 14414 [B-1253]

■ **Govt. Regd. విజయవాడ, భారత్ కంపెనీ** నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 24 సం॥లోపు స్త్రీ/పు కావలెను. Q : 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం + రూం ఫ్రీ. ఇం : ఈ రోజు రేపు. ✆ 82976 03175 [B-434]

■ **పాలకొల్లులో పాండురంగా మెగా ఐస్** పార్లర్ నందు పనిచేయుటకు స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం రూమ్ + భోజనం + టిఫిన్ ఉచితం సెల్ : 9346621376. [P-872740]

■**IDEA Store Recruiting Female Tele** Calling Staff For Ashok Nagar, Vijayawada. Contact : 70363 73722. [NA-7236]

■ **కేశినేని కార్గో క్యారియర్స్ కొరకు** అనుభవజ్ఞులైన (HTV) లైసెన్స్‌డ్ డ్రైవర్స్ కావలెను. ఒరిజినల్ లైసెన్స్‌తో సంప్రదించండి. 9618272233 [H-616924]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ,1 టౌన్ - 9505507331	ఉయ్యూరు - 9010577706	నందిగామ - 9010223734
భవానీపురం - 9010210386	చల్లపల్లి - 9912220545	జగ్గయ్యపేట - 9912220547
2 టౌన్ - 9010201611	గుడివాడ - 9951602865	మచిలీపట్నం - 9912220347
మొగల్‌రాజపురం - 9010131135	నూజివీడు - 9912220544	మచిలీపట్నం - 9912220543
బందరు రోడ్డు - 9010357744	గన్నవరం - 9010210382	కైకలూరు - 9951602985
పటమట - 9505507329	మైలవరం - 9912220546	తిరువూరు - 9951602938

Sf-2, 3nd Floor, గోటేటి అపార్ట్‌మెంట్స్, హోటల్ మురళీఫార్చున్ రోడ్డు, లబ్బీపేట, విజయవాడ.

బెట్టింగులే.. బెట్టింగులు

నంద్యాల ఉప ఎన్నిక ఫలితాలపై రాజధానిలో భారీగా పందేలు

సాక్షి, అమరావతిబ్యూరో : నంద్యాల ఉప ఎన్నికల వేడి రాజధానిని తాకింది. ఎన్నికల బెట్టింగులకు పేరుగాంచిన అమరావతిలో నంద్యాల ఉప ఎన్నికలు కొత్త ఒరవడికి తెరతీశాయి. ప్రతిష్టాత్మకమై ఈ ఉప ఎన్నికల ఫలితంపై కోట్ల రూపాయల బెట్టింగులు సాగుతున్నాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని క్లబ్‌లు, హోటళ్లు, మరికొన్ని కీలక కేంద్రాలు బెట్టింగులకు కేంద్రాలుగా మారాయి. రెండు జిల్లాల్లో బెట్టింగ్‌లు ఇప్పటికే రూ.150కోట్ల వరకు చేరుకున్నాయని అంచనా. ఓట్ల లెక్కింపు రోజుకు దాదాపు రూ.300కోట్లకు చేరుకుంటాయని భావిస్తున్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాలు మొదటి నుంచి ఎన్నికలకు బెట్టింగులు ఎక్కువగా సాగుతుంటాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా వ్యవస్థీకృత రాకెట్‌ను నిర్వహిస్తుండటం గమనార్హం. రాష్ట్రంలోని వివిధ నగరాల తోపాటు హైదరాబాద్‌ను కూడా అనుసంధానిస్తూ బెట్టింగులు కాస్తుంటారు. విజయవాడలోని వన్‌టౌన్, పటమట, కృష్ణలంక ప్రాంతాల్లో పలువురు బెట్టింగులు నిర్వహిస్తున్నారు. నగర పరిధిలోని క్లబ్బులు, కొన్ని హోటళ్లు కేంద్రంగా కూడా పందేలు కాస్తున్నారు. జిల్లా పరిధిలోని బందరు, గుడివాడ, గన్నవరం, నూజివీడులలో కూడా జోరుగా బెట్టింగులు సాగుతున్నాయి. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలపై గుంటూరు, నరసారావుపేటలలోనూ బెట్టింగులు పతాకస్థాయికి చేరుకుంటున్నాయి.

అలా మొదలై...

వారంరోజుల కిందట మొదలై బెట్టింగుల తీరు ఆసక్తికరంగా మారింది. ఎన్నికల ముఖచిత్రం స్పష్టత వస్తున్నకొద్దీ బెట్టింగుల సరళి మారుతూ వస్తోంది. మంగళవారం వరకు వైఎస్సార్ సీపీ, టీడీపీ గెలుపులపై కాస్త అటూ ఇటూగా సమానంగా పందేలు సాగాయి. ఎవరు గెలిచినా ఓడినా రూ.100కు రూ.100 ఇస్తామనే పందేలు కాశారు. ఆ ప్రాతిపదికన గత మూడు రోజుల్లో అమరావతి పరిధిలో దాదాపు రూ.50కోట్ల వరకు పందాలు కాసినట్లు అంచనా. మంగళవారం ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి బెట్టింగులు జోరు పెంచేందుకు పందేపురాయుళ్లు పక్కగా సిద్ధమయ్యారు. అందుకోసం విజయవాడ, గుంటూరు, నరసరావుపేట తదితర చోట్ల ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం పోలింగ్ ప్రారంభమైన రెండు గంటల నుంచి బెట్టింగుల సరళిలో మార్పులు చోటుచేసకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉదయం నుంచే పోలింగ్ శాతం ఎక్కువగా ఉండటం నంద్యాల ఓటర్ల అభిప్రాయాన్ని స్పష్టంచేసింది. ఓటింగ్ సరళి వైఎస్సార్ కాంగ్రెస్‌కు అనుకూలంగా సాగుతోందన్న ప్రాథమిక సమాచారం బెట్టింగులపై ప్రభావం చూపించింది. అంతవరకు సమనంగా సాగిన పందేల్లో మార్పు వచ్చింది. వైఎస్సార్ సీపీ గెలిస్తే రూ.100 ... టీడీపీ గెలిస్తే రూ.150 ఇస్తామంటూ పందేలు సాగాయి. అంటే వైఎస్సార్ సీపీ గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్పష్టమైంది. టీడీపీ గెలుపు అవకాశాలు లేవుకాబట్టే రూ.100కు రూ.150 ఇస్తామనే ధీమా బెట్టింగు నిర్వాహకుల్లో కనిపించింది. టీడీపీ అనుకూలవర్గాలు బెట్టింగులపై కాస్త వెనకడుగు వేశాయి. బెట్టింగు నిర్వాహకులు మాత్రం అవకాశాన్ని ఏమాత్రం చేజారనివ్వకుండా జోరుగా పందేలు కాసేలా కథ నడిపించారు. వైఎస్సార్ సీపీ విజయానికి అనుకూలంగా బెట్టింగులు జోరందుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి కలిగిస్తోంది. వైఎస్సార్ సీపీ, టీడీపీ అభిమానుల తోపాటు తటస్థంగా ఉండే వ్యాపార, పారిశ్రామిక వర్గాలు కూడా పందేలు కాస్తున్నాయి.

మరింత ముమ్మరం..

పోలింగ్ ముగిసినప్పటి నుంచి కొందరు బెట్టింగులపైనే పూర్తిగా దృష్టిసారించారు. రెండు జిల్లాల్లో ఒక్క బుధవారమే రూ.100కోట్ల వరకు పందేలు సాగినట్లు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద ఇప్పటి వరకు రూ.150కోట్ల వరకు బెట్టింగులు కట్టారని అంచనా. ఈ నెల 28న నంద్యాలలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు. ఈ ఐదు రోజులు కూడా రాజధానిలో బెట్టింగులు మరింతగా పెరిగే అవకాశం ఉంది. పోలింగ్ సరళిని విశ్లేషిస్తున్న కొంతమంది గురువారం నుంచి అమాంతంగా బెట్టింగులకు దిగుతారని భావిస్తున్నారు.

కల్తీ పచ్చళ్లపై కఠిన చర్యలు తప్పవు

జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా

గుంటూరు వెస్ట్: 'మీ వ్యాపార కాంక్ష వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఇక నుంచి ఇలాంటి పరిస్థితులను క్షమించబోమ'ని జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్‌సీ సమావేశ మందిరంలో ఆమె పచ్చళ్ల విక్రేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంగళగిరి, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఇటీవల దాడులు చేశామన్నారు. కొందరు కనీస ప్రమాణాలు కూడా పాటించడం లేదని తెలిపారు. మరోసారి ఇటువంటి పరిస్థితులు కల్పిస్తే ఇబ్బందులకు గురవుతారని హెచ్చరించారు. జిల్లా సరఫరాల అధికారి చిట్టిబాబు మాట్లాడుతూ నెలాఖరుకల్లా ప్రతి ఒక్కరూ లైసెన్స్ పొందాలన్నారు.

గాడిద గుడ్డు..!

సాక్షి విజిట్

- గుడ్డుకు గడ్డుకాలం
- మధ్యాహ్న భోజనంలో గోళీ సైజు గుడ్లు
- ఉడికిస్తే నల్లగా మారుతున్న వైనం
- పాడైన గుడ్లను తీసుకునేందుకు ఇష్టపడని విద్యార్థులు
- కాంట్రాక్టర్ లాభం కోసమే ప్రభుత్వం అప్పగింత
- రాజధాని జిల్లాల బడుల్లో అవస్థలు




ఇది ప్రభుత్వ పాఠశాలల్లో సరఫరా చేస్తున్న గుడ్ల పరిస్థితి

సాక్షి, అమరావతి బ్యూరో: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పూర్తి స్థాయిలో పౌష్టికాహారం అందడం లేదు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంలో వారానికి మూడు రోజులు కోడి గుడ్లు ఇవ్వాలన్న ఆశయం మంచిదైనా.. ఆచరణలో అపహాస్యం పాలవుతోంది. గోళీల సైజులో ఉండే కోడిగుడ్లను పెడుతున్నారు. అవీ నాణ్యత లేనివి కావడంతో కొన్ని ఉడక్క ముందే దెబ్బతింటే.. మరి కొన్ని ఉడికి నల్లగా మారి దుర్వాసన వస్తున్నాయి. పాడైన గుడ్లు తినడానికి విద్యార్థులు ఇష్టపడటం లేదు. గోళీ సైజు గుడ్లతో విద్యార్థులకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం ఏ విధంగా అందుతుందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. వంట ఏజెన్సీల నుంచి గుడ్ల కొనుగోలు తొలగించి ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడంపై భారీగానే చేతులు మారాయన్న ఆరోపణలున్నాయి. ధనార్జనే ధ్యేయంగా కాంట్రాక్టర్లు నాణ్యత లేని నాసిరకం గుడ్లను పంపిణీ చేస్తున్నారు.

కృష్ణా జిల్లాలో

కృష్ణా, గుంటూరు జిల్లాల వ్యాప్తంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 6,735 ఉన్నాయి. ఈ పాఠశాలల పరిధిలో 6.91 లక్షల మందికి పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. ప్రైవేటు ఏజెన్సీలు పాఠశాలలకు పంపిణీ చేసే గుడ్లు చూసిన వారు ఎవరైనా ముక్కున వేలేసుకోక తప్పటం లేదు. సహజంగా 45 గ్రాములున్న గుడ్డను అందించాలి. దాంతో 70 క్యాలరీల పోషకాలు అందుతాయి. గుడ్లు సగటు బరువు కనిష్ఠంగా 25 గ్రాములు, గరిష్ఠంగా 35 గ్రాములు ఉంటే 50 క్యాలరీలు కూడా అందే పరిస్థితి లేదు.

ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి..

గత నెల వరకు గుడ్ల కొనుగోలు బాధ్యత ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే వంట ఏజెన్సీలే నిర్వహించే వారు. ప్రభుత్వం ఈ నెల ఒకటో తేదీ నుంచి గుడ్ల సరఫరా చేసే బాధ్యతను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడంతో వారు రెండు వారాలకు ఒక్కసారే ఇస్తున్నారు. దీంతో చాలా వరకు పాడైపోతున్నాయి.

పెట్టేది మూడు రోజులు.. లెక్క కట్టేది ఆరు రోజులు

ప్రతి ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వారంలో మూడు రోజులపాటు గుడ్లు అందించాలి. ఒక్కో విద్యార్థికి రూ.2.35 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇంత వరకు బాగానే ఉన్నా, మూడు రోజులకు బదులు ఏకంగా ఆరు రోజులపాటు గుడ్లు పెడుతున్నట్లుగా చూపుతూ నిర్వాహకుల బిల్లుల నుంచి ఈ మొత్తాన్ని కట్ చేస్తున్నారు. ఒక్కో నిర్వాహకుల బిల్లులో వారానికి రూ.14.10 కోతపడుతోంది. ప్రస్తుత మార్కెట్‌లో గుడ్డు ధర రూ.4 ఉంది. ఈ ప్రకారం చూసినా, మూడు రోజులకు ఒక్కో నిర్వాహకుని ఖాతా నుంచి కేవలం రూ.12 మాత్రమే మినహాయించాలి. ఇందుకు భిన్నంగా రూ.14.10 చొప్పున మినహాయిస్తూ దోచుకుంటున్నారు. బుధవారం 'సాక్షి' కృష్ణా, గుంటూరు జిల్లాలోని పలు మండలాల్లోని కొన్ని బడులను ప్రత్యక్షంగా పరిశీలించి కోడిగుడ్ల నాణ్యతను పరిశీలించింది.

కృష్ణా జిల్లాలో..

- గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేస్తున్న కోడిగుడ్లు నాసిరకంగా ఉన్నాయి. సుమారు 400 మంది విద్యార్థులకుగాను వంట ఏజెన్సీ నిర్వాహకులు గుడ్లు ఉడకపెట్టగా అందులో 35 నుంచి 40 పాడైపోయాయి. గుడ్ల సైజు అతి తక్కువగా ఉండడంతోపాటు కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వస్తుండడంతో పిల్లలు తినేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇదే స్కూల్‌లో వారం రోజుల క్రితం ఒకే రోజు 150 గుడ్లు పాడైపోవడంతో పిల్లలు తినకుండా వెనక్కి ఇచ్చేశారు.
- కైకలూరు ఓరియంటల్ స్కూల్‌లో గుడ్ల సైజులలో మార్పు కనిపించింది. ఎక్కువ శాతం గుడ్లు ఒడిలిపోయాయి. కైకలూరు హైస్కూల్‌లో గుడ్లు నుంచి పురుగులు వస్తున్నాయి. ముదినేపల్లి మండలం నరసన్నపాలెం, మండవల్లి 1, 2 పాఠశాలల్లో కోడుగుడ్లు చిన్నవిగా ఉన్నాయి. ఎక్కువ శాతం గుడ్లు కుళ్లిపోతున్నాయని ఏజెన్సీలు చెబుతున్నాయి.
- గన్నవరం రూరల్ ప్రాంతం చిన అవుటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు అందించేందుకు ఉడికించిన గుడ్లు పాడైపోయాయి. ఈ పాఠశాలలో 55 మంది విద్యార్థులకుగాను 29 గుడ్లు ఉడికించేందుకు ఇచ్చారు. ఇవి ఉడికించగా పైన పచ్చగా, లోపలి వైపు సొన నల్లగా మారింది. ఏజెన్సీ నిర్వాహకురాలు వీటిని ఉపాధ్యాయులకు చూపించడంతో వడ్డించవద్దని సూచించారు.
- మోపిదేవి మండలంలోని 43 పాఠశాలల్లో 3,181 మంది విద్యార్థులకుగాను వారానికి మూడు రోజులకు సరిపడా 9,543 కోడిగుడ్లు ఒకేసారి ఇవ్వడంతో నిల్వ ఉండి కొన్ని పగిలిపోయి దుర్వాసన వస్తున్నాయి. కొన్ని చోట్ల గుడ్లు నుంచి కోడి పిల్లలు బయటకు రావడం గమనార్హం.
- జగ్గయ్యపేట మండలంలోని జయంతీపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలో గుడ్లు సైజు తగ్గడమే కాకుండా విద్యార్థులకు అందజేసే 40 గుడ్లకు రెండు కుళ్లిపోయాయి. ఏజెన్సీదారులు గుర్తించి వాటిని పక్కన పెట్టేశారు. -. -. - - - పెనుగంచిప్రోలులోని కెవెల్ పాఠశాల, ముచ్చింతాల యూపీ పాఠశాలకు గుడ్లు సరఫరా కాలేదు.

గుంటూరు జిల్లాలో..

- వినుకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 900 మందికిగాను 550 మంది భోజనం చేశారు. చాలా మంది ప్లేట్లలో సగం గుడ్డు కనిపించడంతో దీనిపై ప్రశ్నించగా కొన్నిసార్లు అలాగే వస్తున్నాయని సమాధానం ఇచ్చారు.
- ముప్పాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాగంటివారిపాలెంలోని ఎంపీపీ (ఎ.ఎ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 586 మంది విద్యార్థులకుగాను 528 మంది హాజరయ్యారు. వీరిలో 400 మంది మధ్యాహ్న భోజనం చేశారు. గుడ్డు సైజుల్లో స్వల్ప వ్యత్యాసం ఉంది. ఒక్కో అట్టకు ఒకటి, రెండు చొప్పున చిన్న సైజు గుడ్లు ఉన్నాయి.

గుడ్లు పాడైపోతున్నాయి



ప్రభుత్వం ఒక్కొక్క గుడ్డు రూ. 2.35లకు సరఫరా చేస్తుంది. గుడ్డు సైజు తక్కువగా ఉండడంతోపాటు ఎక్కువ గుడ్లు పాడైపోతున్నాయి. గుడ్లు ఉడకపెట్టే సమయం లోనే దుర్వాసన వస్తున్నాయి. ఈ విషయాన్ని ఎంఈవోకు ఫిర్యాదు చేశాం. ఇప్పటికైనా పిల్లలు తినే గుడ్ల నాణ్యతతో ఉండే విధంగా అధికారులు శ్రద్ధ వహించాలి.

–సమ్మక్క, ఏజెన్సీ నిర్వాహకులు, గన్నవరం

గుడ్డు సైజు తగ్గింది



వారం రోజుల కిందట గుడ్డు సైజు తగ్గి నాణ్యత లోపించాయి. కొన్ని గుడ్లు దుర్వాసన వస్తుండడంతో తిన లేక పడేస్తున్నాం. గతంలో బాగుండేవి. ఈ నెల నుంచి ఇచ్చే గుడ్లు బాగాలేవు. ఉడికించినవి నల్లగా మారి వాసన వస్తున్నాయి. వీటిని తింటే అనారోగ్యం పాలవడం ఖాయం.

– వెంకట్రావ్, పదో తరగతి, ఉంగుటూరు కృష్ణా జిల్లా

ఇళ్లల్లో మాకే సక్రమంగా రావడం లేదు



మధ్యాహ్న భోజన పథకం అమలు సక్రమంగానే ఉంది. దాదాపు 900 మంది విద్యార్థులు ఉండగా అందులో 550 మంది వరకు భోజనం చేస్తున్నారు. మా ఇళ్లలో వండుకునే గుడ్లకే పై పెంకు సక్రమంగా రావడం లేదు. బయట కూడా అలాగే ఉన్నాయి.

–సి.హెచ్. లక్ష్మీపద్మజ, ఇన్‌చార్జి హెచ్‌ఎం, వినుకొండ, గుంటూరు జిల్లా

2,296 టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ : స్థానిక ఏఎంసీ ఆవరణలో బుధవారం మిర్చి కొనుగోళ్లు జరిగాయి. పలు గ్రామాల నుంచి రైతులు సుమారు 4,500 టిక్కీలకు పైగా తీసుకురాగా, 2,296 టిక్కీలను వ్యాపారులు కొనుగోలు చేసినట్లు ఏఎంసీ సిబ్బంది తెలిపారు. అత్యధిక ధర రూ.8,100వేలు లభించగా, అత్యల్ప ధర రూ.3,900 వరకు కొనుగోలు చేశారు. మొత్తం 50 మంది రైతులు మిర్చిని తీసుకురాగా, వారిలో 31 మందికి చెందిన మిర్చిని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 15 మంది వ్యాపారులు కొనుగోలు చేశారు.

అడిషనల్ ఎస్పీగా సాయికృష్ణ



కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : జిల్లా అడిషనల్ ఎస్పీగా సోమంచి సాయి కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించిన బీడీవీ సాగర్ రిలీవ్ అయ్యారు. కాకినాడకు చెందిన సాయి కృష్ణ 1985లో ఎస్‌ఐగా హైదరాబాద్ సిటీలో మొదట పోస్టింగ్ పొందారు. అనంతరం 1991లో సీఐగా, 2009లో డీఎస్పీగా, 2014లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతులు పొంది, వివిధ ప్రాంతాల్లో పని చేశారు. ఇటీవల గుంటూరు అర్బన్ అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించారు. అక్కడి నుంచి కృష్ణా జిల్లా అడిషనల్ ఎస్పీగా బదిలీ అయ్యారు. ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ సర్వశ్రేష్ఠత్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సాయికృష్ణను జిల్లాలోని పలువురు డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు, ఏఆర్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

సీపీఎస్ ఉద్యోగుల సంఘ నాయకులు



చిలకలపూడి (మచిలీపట్నం) : ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యాన సెప్టెంబర్ ఒకటో తేదీన నిర్వహించే మహా ర్యాలీ (మిలియన్ మార్చ్)ని విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.సత్యనారాయణ కోరారు. మిలియన్ మార్చ్‌కు సీపీఎస్ ఉద్యోగులతోపాటు అందరూ తరలిరావాలని కోరుతూ కలెక్టరేట్‌లోని వివిధ శాఖల కార్యాలయాల్లో అసోసియేషన్ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబరు 1వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య పాఠశాల మైదానం వరకు మహా ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగ సంఘ నాయకులు ఎం.శ్రీనివాసరావు, లంకేశ్వరరావు, పి.శోభన్‌బాబు, సీహెచ్ రఘురామ్, అక్బర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?



ఎం. సైదులు
సబ్జెక్టు నిపుణులు

జనరల్ స్టడీస్
ఫిజికల్ సైన్స్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. థర్మామీటర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) సెల్సియస్ 2) ఫారన్‌హీట్
3) కెల్విన్ 4) గెలీలియో

2. ఉష్ణోగ్రతకు **S.I.** ప్రమాణం ఏది?
1) కెల్విన్ 2) సెల్సియస్
3) ఫారన్‌హీట్ 4) జౌల్

3. సెల్సియస్ స్కేల్‌లో **0°C** సరిసమాన విలువ కెల్విన్ స్కేల్‌లో?
1) 273k 2) 273.15k
3) 275.15k 4) 270k

4. సెల్సియస్ స్కేల్, ఫారన్‌హీట్ స్కేల్‌లు ఏ ఉష్ణోగ్రత వద్ద సమానంగా ఉంటాయి?
1) 4° 2) –4° 3) 40° 4) –40°

5. ద్రవ థర్మామీటర్‌ల కంటే వాయు థర్మామీటర్‌లు సున్నితత్వాన్ని కలిగి ఉంటాయి. కారణం?
1) వాయువులు స్వల్ప విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
2) వాయువులు అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటాయి
3) వాయువులు అధిక వ్యాకోచ గుణకం కలిగి ఉంటాయి
4) వాయువులు తేలికగా ఉంటాయి

6. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రతలో వ్యత్యాసం **25°C** అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రత వ్యత్యాసం ఎంత?
1) 25°F 2) 45°F
3) 60°F 4) 70°F

7. సెల్సియస్ స్కేల్ ఉష్ణోగ్రత విలువ **25°C** అయితే ఫారన్‌హీట్ స్కేల్‌లో సూచించే ఉష్ణోగ్రత ఎంత?
1) 25°F 2) 45°F
3) 67°F 4) 77°F

8. సెల్సియస్ స్కేల్‌లో పరమ శూన్య ఉష్ణోగ్రత విలువ ఎంత?
1) –200°C 2) –273.15°C
3) –373.15°C 4) –32°C

9. ఒక థర్మామీటర్‌లో నీటి ఘనీభవన, బాష్పీభవన స్థానాలు వరుసగా **20°C, 150°C.** సెల్సియస్ స్కేల్‌లో **60°C** ఇస్తే థర్మామీటర్‌లో సమానమైన విలువ ఎంత?
1) 110° 2) 88°
3) 78° 4) 60°

10. ప్లాటినం నిరోధక థర్మామీటర్ విలువ?
1) –200°C నుంచి 1600°C
2) –200°C నుంచి 1200°C
3) –200°C నుంచి 800°C
4) –0°C నుంచి 1200°C

11. **400°C** క్రమంలో ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే థర్మామీటర్ ఏది?
1) పాదరస థర్మామీటర్
2) ఆల్కహాల్ థర్మామీటర్
3) రేడియేషన్ థర్మామీటర్
4) థర్మోకపుల్ (ఉష్ణయుగ్మ) థర్మామీటర్

12. పాదరస థర్మామీటర్‌ను ఉపయోగించి కొలవగలిగే ఉష్ణోగ్రత విలువ?
1) 260°C 2) 100°C
3) 360°C 4) 500°C

13. ఒక వస్తువు ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం – **50°C** అయితే, కెల్విన్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 50K 2) 60K
3) 70K 4) 323K

14. ఉష్ణ వికిరణ తీవ్రతను కొలవడానికి ఉపయుక్తకరమైన పరికరం?
1) స్థిర ఘనపరిమాణ వాయు థర్మామీటర్
2) ద్రవ థర్మామీటర్
3) థర్మోపైల్ 4) పైవేవీకావు

15. సూర్యుడి ఉష్ణోగ్రతను కొలవడానికి ఉపయోగపడే పరికరం?
1) ప్లాటినం థర్మామీటర్
2) పైరోమీటర్
3) వాయు థర్మామీటర్
4) ఆవిరి పీడన థర్మామీటర్

16. కింది వాటిలో సరైన వాక్యాలు ఏవి?
ఎ) సెల్సియస్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
బి) ఫారన్‌హీట్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 180
సి) కెల్విన్ స్కేల్‌లో స్థిర బిందువుల మధ్య విభాగాల సంఖ్య 100
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

17. మానవుని శరీర ఉష్ణోగ్రత?
1) 37°F, 98.4°K, 310°C
2) 37°F, 98.4°C, 98.4°K
3) 37°C, 98.4°K, 310°F
4) 37°C, 98.4°F, 310°K

18. ఉష్ణశక్తికి **S.I.** ప్రమాణం ఏది?
1) కెలోరీ 2) జౌల్
3) కిలోకెలరీ 4) కెల్విన్

19. ప్రమాణ ద్రవ్యరాశి ఉన్న ఒక పదార్థం ఉష్ణోగ్రతను **1°C**కు పెంచడానికి కావలసిన ఉష్ణశక్తిని ఏమంటారు?
1) విశిష్టోష్ణం
2) మొత్తం శక్తి 3) గుప్తోష్ణం
4) ద్రవీభవన గుప్తోష్ణం

20. సెల్సియస్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలో వ్యత్యాసం **10°C** అయితే, ఫారన్‌హీట్ స్కేల్‌లో ఉష్ణోగ్రతలోని వ్యత్యాసం?
1) 18°F 2) 21°F
3) 10°F 4) 15°F

21. కింది వాటిలో సరైంది ఏది?
1) $\alpha : \beta : \gamma = 1 : 3 : 2$
2) $\alpha : \beta : \gamma = 3 : 2 : 1$
3) $\alpha : \beta : \gamma = 2 : 3 : 1$
4) $\alpha : \beta : \gamma = 1 : 2 : 3$

22. ఒక వృత్తాకార రాగి బిళ్ల మధ్య భాగంలో రంధ్రం చేశారు. ఈ రాగి బిళ్లను వేడి చేస్తే రంధ్రం వ్యాసం ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు ఉండదు
4) పైవేవీకాదు

23. కింది వాటిలో అత్యధిక విశిష్టోష్ణం ఉన్న పదార్థం ఏది?
1) ఇనుము 2) నీరు
3) రాగి 4) పాదరసం

24. గుప్తోష్ణం ప్రమాణం ఏది?
1) cal–gr 2) cal/°c
3) cal/gr 4) పైవేవీకావు

25. కెలోరి మీటర్‌ను సాధారణంగా దేనితో తయారు చేస్తారు?
1) రాగి 2) ఇత్తడి
3) అల్యూమీనియం 4) జింక్

26. **1 Cal = ?**
1) 4186 J 2) 418.6 J
3) 41.86 J 4) 4.186 J

27. **1 Joule = ?**
1) 0.28 Cal 2) 0.32Cal
3) 0.24 Cal 4) 4.2 Cal

28. అత్యధిక ఉష్ణోగ్రతలు కొలవడానికి ఉపయోగించే సాధనం?
1) పైరోమీటర్ 2) థర్మామీటర్
3) బోలోమీటర్ 4) కెలోరీమీటర్

29. కింది వాటిలో ఏ ద్రవ పదార్థాన్ని **4°C** నుంచి **0°C**కు చల్లార్చినప్పుడు సంకోచానికి బదులుగా వ్యాకోచిస్తుంది?
1) ఆల్కహాల్ 2) నీరు
3) పాదరసం 4) నూనె

30. నీటిని **0°C** నుంచి **10°C** వరకు వేడి చేస్తే, దాని ఘనపరిమాణం?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి తర్వాత పెరుగుతుంది

31. ఒక వాయువు సమోష్ణోగ్రతా ప్రక్రియలో స్థిరంగా ఉన్న భౌతిక అంశం ఏది?
1) పీడనం 2) ఉష్ణోగ్రత
3) సాంద్రత 4) 1, 3

32. మంచు ద్రవీభవన స్థానం..?
1) పీడనానికి అనులోమానుపాతంలో ఉంటుంది
2) పీడనానికి విలోమానుపాతంలో ఉంటుంది
3) ఎలాంటి మార్పు ఉండదు
4) పైవేవీ కాదు

33. ప్రెషర్ కుక్కర్‌లో ఆహార పదార్థాలు తొందరగా ఉడుకుతాయి. కారణం?
1) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం కూడా పెరుగుతుంది
2) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం పెరగడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది
3) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీరు మరిగే స్థానం పెరుగుతుంది
4) ప్రెషర్ కుక్కర్‌లో పీడనం తగ్గడం వల్ల నీటి మరిగే స్థానం తగ్గుతుంది

34. ఎత్తైన ప్రదేశాల వద్ద ఆహార పదార్థాలు ఉడికించడం కష్టతరం. కారణం?
1) గాలిలో ఆక్సిజన్ తక్కువగా ఉండటం
2) అధిక ఉష్ణశక్తిని అందించడం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గిపోవడం
3) వాతావరణంలో పీడనం తగ్గడం వల్ల మరిగే స్థానం కూడా తగ్గిపోవడం
4) అధిక తేమ కలిగి ఉండటం

35. కింది వాటిలో ఆహార పదార్థాలు ఉడకడానికి అధిక సమయం పట్టే ప్రదేశం?
1) సముద్రమట్టం వద్ద
2) సిమ్లా వద్ద 3) ఎవరెస్ట్ శిఖరం వద్ద
4) ప్రెషర్ కుక్కర్‌లో

36. పరిపూర్ణ కృష్ణ వస్తువు శోషణ సామర్థ్యం విలువ?
1) 1 2) 0
3) అనంతం 4) –1

37. ఒక వస్తువు ఉష్ణోగ్రత **85°C** నుంచి **80°C** వరకు తగ్గడానికి పట్టే కాలం **5** నిమిషాలు. ఆ వస్తువు **80°C** నుంచి **75°C**కు తగ్గడానికి పట్టేకాలం సుమారుగా?
1) 5 నిమిషాల కంటే తక్కువ
2) 5 నిమిషాల కంటే ఎక్కువ
3) 5 నిమిషాలు 4) పైవేవీకావు

38. **30°C** వద్ద వాతావరణంలో ఒక వస్తువు **60°C** నుంచి **50°C** కు చల్లారడానికి **10** నిమిషాలు పట్టింది. **10** నిమిషాల తర్వాత **50°C** వద్ద అదే వస్తువు ఉష్ణోగ్రత సుమారుగా?
1) 40°C కంటే తక్కువ
2) 40°C కంటే ఎక్కువ
3) 40°C 4) చెప్పలేం

39. ఉన్ని వస్త్రాలు శరీరానికి వెచ్చదనాన్ని ఇస్తాయి. కారణం?
1) ఉన్ని.. శరీరంలో ఉష్ణోగ్రతను పెంచుతుంది
2) ఉన్ని అథమ ఉష్ణవాహకం, కాబట్టి శరీరం నుంచి ఉష్ణాన్ని ప్రసారం చేయనీయదు
3) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని ఉన్ని శోషించుకుంటుంది
4) పరిసరాల నుంచి వచ్చే వికిరణ శక్తిని వ్యతిరేకిస్తుంది

40. కింది వాటిలో ఉష్ణశోషణం లేదా ఉష్ణ ఉద్గారం జరగని ప్రక్రియ?
1) సమ ఘనపరిమాణ
2) సమపీడన 3) సమోష్ణోగ్రత
4) స్థిరోష్ణక

41. కణాల కదలిక వల్ల జరిగే ఉష్ణప్రసారాన్ని ఏమంటారు?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) తరంగ చలనం

42. భూమి వేడెక్కడం అనేది ఏ ప్రక్రియకు సంబంధించింది?
1) ఉష్ణ వహనం 2) ఉష్ణ సంవహనం
3) ఉష్ణ వికిరణం 4) పైవన్నీ

43. థర్మాస్ ఫ్లాస్క్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
1) ఆర్కిమెడీస్ 2) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
3) న్యూటన్ 4) జేమ్స్ డీవార్

44. థర్మాస్ ఫ్లాస్క్‌ను బాగా కుదిపితే దానిలో ఉన్న ద్రవం ఉష్ణోగ్రత ఏమవుతుంది?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు
4) ద్రవ స్వభావంపై ఆధారపడి ఉంటుంది

45. వాహనాల్లోని రేడియేటర్‌లో నీటిని శీతల కారిణిగా ఉపయోగిస్తారు. ఎందుకు?
1) స్వల్ప సాంద్రత కలిగి ఉంటుంది
2) అధిక బాష్పీభవన స్థానం కలిగి ఉంటుంది
3) అధిక విశిష్టోష్ణం కలిగి ఉంటుంది
4) సులభంగా లభ్యమవుతుంది

46. ఒక తెల్లని, నునుపు తలం లక్షణం ఏది?
1) ఉత్తమ శోషణం, అథమ పరావర్తనం
2) అథమ శోషణం, అథమ పరావర్తనం
3) ఉత్తమ శోషణం, ఉత్తమ పరావర్తనం
4) అథమ శోషణం, ఉత్తమ పరావర్తనం

47. నీటిని **10°C** నుంచి **0°C** వరకు చల్లార్చితే, దాని ఘనపరిమాణంలో కలిగే మార్పు?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మొదట పెరిగి, తర్వాత తగ్గుతుంది
4) మొదట తగ్గి, తర్వాత పెరుగుతుంది

48. ఒక పదార్థం ఘనస్థితి నుంచి నేరుగా వాయు స్థితికి మారే ప్రక్రియను ఏమంటారు?
1) ఘనీభవనం 2) నిక్షేపణం
3) ఉత్పతనం 4) ద్రవీభవనం

49. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణవాహకం ఏది?
1) పాదరసం 2) వెండి
3) బెంజీన్ 4) ఇనుము

50. కింది వాటిలో అత్యుత్తమ ఉష్ణ బంధకం ఏది?
1) వెండి 2) చెక్క
3) మానవుని శరీరం 4) వజ్రం

51. శీతాకాలంలో చేతి పంపు గొట్టాల ద్వారా వచ్చే నీరు వెచ్చగా అనిపిస్తుంది. కారణం?
1) మన శరీరం చల్లగా ఉండటం
2) వాతావరణంలో ఉన్న ఉష్ణశక్తిని నీరు గ్రహించడం వల్ల
3) భూమి లోపల ఉష్ణోగ్రతలు బయటి వాతావరణంలో ఎంటే ఎక్కువగా ఉండటం
4) పైవన్నీ

52. రాత్రివేళలో ఎడారి ప్రదేశాలు భూ ఉపరితలంపై కంటే చల్లగా ఉంటాయి. కారణం?
1) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణ ఉద్గారం చేస్తుంది
2) ఇసుక, భూ ఉపరితలం కంటే వేగంగా ఉష్ణశోషణం చేసుకుంటుంది
3) ఇసుక ఎల్లప్పుడూ చల్లగానే ఉంటుంది
4) 1, 2

53. ఉష్ణోగ్రత పెరిగితే కాంతి వేగం..?
1) పెరుగుతుంది 2) తగ్గుతుంది
3) మార్పు చెందదు 4) చెప్పలేం

54. కింది వాటిలో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
1) ఆల్కహాల్ 2) పాదరసం
3) ఈథర్ 4) నీరు

సమాధానాలు

1) 4	2) 1	3) 2	4) 4	5) 1
6) 2	7) 4	8) 2	9) 3	10) 2
11) 4	12) 3	13) 1	14) 3	15) 2
16) 4	17) 4	18) 2	19) 1	20) 1
21) 4	22) 1	23) 2	24) 3	25) 1
26) 4	27) 3	28) 1	29) 2	30) 4
31) 2	32) 2	33) 1	34) 3	35) 3
36) 1	37) 2	38) 2	39) 2	40) 4
41) 2	42) 4	43) 4	44) 1	45) 3
46) 4	47) 4	48) 3	49) 2	50) 4
51) 3	52) 1	53) 3	54) 2	

What is the profession of W?



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No.1-6): Read the following information carefully and answer the questions that follow.

There are eight friends P, Q, R, S, T, U, V and W who live in the same locality in a metropolitan city. Each person pursues a different profession - Author, Lawyer, Doctor, Engineer, Choreographer, Auditor, Professor & Teacher - but not necessarily in the same order. Each person is adept at playing different musical instruments - Flute, Guitar, Harmonium, Saxophone, Sitar, Tabla, Trumpet and Violin - butnot necessarily in the same order.

i) P, who plays tabla, is neither a Choreographer nor a professor, whereas Q is a Lawyer and plays violin. Engineer plays flute. R plays neither guitar nor flute. S does not play harmonium.

ii) Author plays saxophone. The lady who plays guitar is a renowned doctor.

iii) One who plays harmonium is a teacher whereas T and U play trumpet and saxophone respectively. Neither S nor V is an Engineer nor they play Sitar.

iv) R is neither a Choreographer nor an Auditor.

1. Who among the following is a Teacher?
1) Data inadequate
2) V 3) W 4) R
5) None of these

2. What is the profession of W?
1) Data inadequate
2) Teacher 3) Engineer
4) Professor 5) None of these

3. One who plays tabla is:
1) Auditor 2) Lawyer
3) Choreographer
4) Teacher 5) None of these

4. Which of the following pairs represents the person associated with harmonium and flute respectively?
1) W and V 2) V and W
3) P and R 4) Data inadequate
5) None of these

5. Which of the following is correctly matched?

Person	Instrument	Profession
1) R	Guitar	Professor
2) S	Sitar	Doctor
3) T	Trumpet	Author
4) U	Saxophone	Choreographer
5) None of these		

6. Who among the following is Professor?
1) T 2) V 3) W
4) R 5) None of these

Directions (Q.No.7-12): Read the following information fully and answer the questions given below.

Ten friends R, S, T, U, V, M, N, O, P and Q are sitting in two opposite rows, facing each other. Each row has five persons.

- S, who is immediate left of U, is opposite to Q.
- T and N are diagonally opposite to each other.
- V, facing south, is opposite to O who is just next right of M.
- N is immediate right of Q.
- M is at one end of the line.
- P is exactly between N and M in a row.

7. Who is sitting immediate right of O?
1) Q 2) N 3) M
4) P 5) Data inadequate

8. If R shifts to the place of V, V shifts to the place of N, and N shifts to the place of R, then who will be the third to the left of the person opposite to O?
1) Q 2) P 3) V
4) U 5) N

9. Which of the following pair is diagonally opposite to each other?
1) VQ 2) SO 3) RN
4) RM 5) SQ

10. Who is third to the right of S?
1) U 2) T 3) V
4) O 5) M

11. In the original arrangement who is sitting just opposite to N?
1) S 2) R 3) T
4) U 5) V

12. In which of the following combinations is the second person sitting second to the left of the first person?
1) SR 2) NP 3) TV
4) OP 5) RV

Direction (Q.No.13-15): Study the following information to answer the given questions.

In a family of six persons, there are two couples.

The Lawyer is the head of the family and has only two sons - Mukesh and Rakesh - both teachers.

Mrs. Reena and her mother-in-law both are Lawyers

Mukesh Wife is a Doctor and they have a son, Ajay.

13. Which of the following is definitely a couple?
1) Lawyer - Teacher
2) Doctor - Lawyer
3) Teacher - Teacher
4) Can't be determined
5) None of these

14. What is the profession of Rakesh's wife?
1) Teacher 2) Doctor 3) Lawyer
4) Can't be determined
5) None of these

15. How many male members are there in the family?
1) Two 2) Three 3) Four
4) Can't be determined
5) None of these

Directions (Q.No.16-20): In each of the questions below, a group of letters is followed by four combinations of digit symbol coded letters, (16), (17), (18), (19) and (20). You have to find out which of the combinations correctly represents the group of letters based on the following digit symbol code and combinations that follow, based on the given conditions.

Letters	P	M	R	E	T	A	H	I	N	J	U	B	K	O
Digits/ Symbols	2	9	%	1	#	8	6	@	3	©	7	4	$	5

Conditions:

i) If the first letter is a consonant and the last letter is a vowel, both are to be coded as Δ

ii) If the first letter is a vowel and the last letter is a consonant both are to be coded as δ

iii) If the first letter as well as last letter is a vowel, then their codes are to be interchanged.

iv) If the first letter as well as the last letter, and the second letter as well as the last but one letter are consonants then the codes for the first letter and the last letter are to be interchanged.

16. EPHABL
1) δ82648 2) δ24688
3) δ26488 4) δ28648
5) δ26848

17. JMEUON
1) 39175© 2) ©17953
3) ©97153 4) ©91753
5) None of these

18. BTJAPK
1) 4#©82$ 2) $#©284
3) $#©824 4) $2©8#4
5) None of these

19. ARKHBU
1) 7 % 6 $ 4 8 2) 7 % $ 6 4 8
3) 8 % $ 6 4 7 4) 7 $ % 6 4 8
5) None of these

20. MTRABU
1) Δ#%84Δ 2) Δ#%48Δ
3) 9#%84Δ 4) Δ#%847
5) None of these

Directions (Q.No.21-22): Each of the questions are below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer:

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question

2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.

3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.

4) If the data in both the statements I and II together are not sufficient to answer the question

5) If the data in both the statements I and II together are necessary to answer the question.

21. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011
II. He will complete 4 years on February 29, 2012

22. Out of 64 students 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (Q.No. 23-25): Read the following information/ statement carefully and answer the questions.

23. Which of the following expressions follows if the given expression 'A < C ≥ B = D ≤ E' is definitely true?
1) A ≤ D 2) E = C 3) D > C
4) E < B 5) None

24. In which of the following expressions will the expression 'L > P' be definitely false?
1) L > M ≥ N = P
2) P = N ≥ L > M
3) P ≤ M ≤ N < L
4) L > M = N ≥ P
5) All are false

25. Which of the following symbols should be placed in the blank spaces respectively (in the same orderfrom left to right) in order to complete the given expression in such a manner that 'V > Z' definitelyholds true?
V _ W _ X _ Z
1) <, ≤, = 2) >, ≥, <
3) =, <, ≤ 4) >, ≥, >
5) None of these

Key with Explanations

(1-6):

P	Auditor	Tabla
Q	Lawyer	Violin
R	Professor	Sitar
S	Doctor	Guitar
T	Choreographer	Trumpet
U	Author	Saxophone
V	Teacher	Harmonium
W	Engineer	Flute


1) 2 2) 3 3) 1
4) 2 5) 5 6) 4

(7-12):

T	V	U	S	R
↑	↑	↑	↑	↑
M	O	P	Q	N

7) 4 8) 5 9) 4
10) 2 11) 2 12) 2

(13-15):



13) 1 14) 3 15) 2 16) 5
17) 4 18) 3 19) 2 20) 1

(21-22):

21) 3; Yasir was born in the leap year. The leap year between 2005 and 2011 is 2008. Hence, Yasir was born in the year 2008. Hence, I follows.
As Yasir completes 4 years on February 29, 2102, it can be clearly understood that he was born in 2008. Hence, II follows. Hence, either I or II follows.

22) 1; Only I follows.

23) 5; None of the expression follows.

24) 2; P = N ≥ L > M. Hence, P > L is definitely true and L > P is definitely false.

25) 4; V>W≥X > Z. Hence, V > Z

చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలే : కత్తి



పొన్నూరు : ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అబద్ధాలు చెప్పు కుంటూ పాలన సాగిస్తున్నారని నవ్యాంధ్ర పార్టీ వ్యవస్థాపక అధ్య క్షుడు డాక్టర్ కత్తి పద్మారావు ఆరోపించారు. స్థానిక అంబేడ్కర్ కాలనీలోని లుంబిని వనంలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. ఇంటింటికి మద్యాన్ని సర ఫరా చేస్తూ రాష్ట్రంలో బెల్టు షాపులన్నీ ఎత్తివేశా నని చంద్రబాబు పెద్ద అబద్ధమాడారన్నారు. ఈ మూడేళ్ళ నుంచి వీధి వీధిలో బెల్టు షాపులు ఉన్న విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. బీహార్ తదితర రాష్ట్రాలలో మద్య పాన నిషేధం అమలు చేయడం వలన అనేక రంగాల్లో అభివృద్ధి చెందాయని చెప్పారు. గంజాయి సాగు విపరీతంగా పెరిగిందని, మత్తు మందులకు పిల్లలు సైతం అలవాటు పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను అవమానిస్తూ మాట్లాడినప్పటికి ఆయనను ఎందుకు బర్తరఫ్ చేయలేదని కత్తి ప్రశ్నించారు. సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని వెంటనే ప్రకటించడంతో పాటు మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న ఎన్జీ రంగా వర్సిటీ కౌన్సెలింగ్

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీ రంగా వ్యవ సాయ యూనివర్సిటీ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న బీఎస్సీ ఆనర్స్ వ్యవసాయం, బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ, బీవీఎస్సీ, బీఎఫ్ఎస్సీ కోర్సులకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ప్రక్రియ బుధవారం కూడా కొనసా గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్జీ రంగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ కోర్సుల ద్వారా మంచి భవిష్యత్తును పొందవచ్చన్నారు. అనంతరం కౌన్సెలింగ్ ప్రారంభించి ఏయూ పరిధిలో ఎస్టీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 2,161 నుంచి 13,178 ర్యాంకుల వరకూ, ఫార్మర్ కేటగిరిలో 13,245–20,023 వరకూ, ఎస్సీ ఫార్మర్ కేటగిరిలో 9,509–17,281 వరకూ, ఎస్సీ నాన్ ఫార్మర్‌లో 573–9,019 వరకూ, ఎస్వీయూ పరిధిలో ఎస్టీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1,787–9,346 వరకూ, ఫార్మర్ 9,560–16,233 వరకూ, ఎస్సీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 928–7,508 వరకూ, ఫార్మర్ కేటగిరిలో 7,664–13,874 వరకూ, అన్ రిజర్వ్‌డ్ నాన్ లోకల్ కేటగిరిలో ఎస్టీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1,994–7,944 వరకూ, ఫార్మర్ 8,059–14,166, ఎస్సీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1,751–7,406 వరకూ, ఫార్మర్ కేటగిరిలో 9,632–13,151 ర్యాంకుల వరకూ విద్యార్థుల సర్టిఫికెట్లను పరిశీలించి సీట్లను కేటాయించారు. ఎస్సీ నాన్ ఫార్మర్ కేటగిరిల్లో 88 మందికి, ఎస్సీ కేటగిరిలో 59 సీట్లను కేటా యించారు. కార్యక్రమంలో ఎగ్జామినేషన్స్ కం ట్రోలర్ డాక్టర్ ఏ శివశంకర్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె గోపాల్, డాక్టర్ ఏ సుజాత, అసోసియేట్ డీన్ డాక్టర్ వైఎస్సార్ విశ్వవిద్యా లయం డాక్టర్ జేవీ రమణ పాల్గొన్నారు.

విద్యార్థులూ.. బలమైన శక్తిగా ఎదగండి

వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్

ఏఎన్‌యూ : వ్యక్తులుగా కాకుండా బలమైన శక్తి గా ఎదగాలని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ సూచించారు. యూనివర్సిటీ డైక్‌మెన్ ఆడిటో రియంలో బుధవారం జరిగిన వ్యక్తిత్వ వికాస నైపుణ్య కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఉండాలని చెప్పారు. దాన్ని సాధించేందుకు ప్రణాళికాబ ద్ధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రపంచం ప్రస్తుతం భారత్ వైపు చూస్తోందని, ఇక్కడ అపారమైన యువ జ్ఞానులు ఉన్నారన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే జ్ఞాన సముపార్జన, ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని సాధించిన వారు మన దేశంలో అధికంగా ఉన్నారని చెప్పారు. యోగి వేమన యూనివర్సిటీ వీసీ ఆచార్య ఎం. ముత్యాలనాయుడు మాట్లాడుతూ దేహానికి కన్ను ఎంత ముఖ్యమో దేశానికి యువత అంత ప్రధానమన్నారు. బీవీ పట్టాభిరామ్ ఏఎన్‌యూ నుంచి స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌లో రెండో పీహెచ్‌డీ పొందడం అభినందనీయమన్నారు. వీసీ ఆచార్య ఏ.రాజేంద్రప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య కె.జాన్‌పాల్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అబ్దుల్ నూర్‌బాషా, రీసెర్చ్ సెల్ కో ఆర్డినేటర్ ఆచార్య కె.రత్న షీలామణి, ఎడ్యుకేషన్ విభాగ కో ఆర్డినేటర్ డాక్టర్ జి.చెన్నారెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మ టికెట్ ధర తగ్గింపుపై తర్జనభర్జన



అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే.. అన్నది భక్తుల భావన. అందుకే ఆమె కరుణ పొందేందుకు దుర్గమ్మను దగ్గర నుంచి చూడాలని చాలా మంది భక్తులు కోరుకుంటారు. అయితే, గతంలో వంద రూపాయలు ఉండే అంతరాలయ దర్శనం టికెట్ ధరను రూ.300 కు పెంచేశారు. దీంతో భక్తులు నిరాశకు గురవుతు న్నారు. దీన్ని తగ్గించాలని పాలకవర్గం కూడా భావిస్తోంది.

- రూ.300 నుంచి రూ.150కు తగ్గించాలని పాలకమండలి పట్టు
- ఆదాయం పడిపోతుందని ఆలయ అధికారుల ఆందోళన
- ఆర్జిత సేవ టికెట్ల రేటు కూడా తగ్గేనా అనే సందేహాలు

సాక్షి, విజయవాడ : దుర్గమ్మను అంతరాలయం నుంచి దర్శనం చేసు కునేందుకు టికెట్ ధరను రూ.300 నుంచి రూ.150కు తగ్గించేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతరాలయ దర్శనం టికెట్ ధర ఎక్కువగా ఉన్నందున దాన్ని తగ్గించాలని పాలకమండలి పట్టుబడుతోంది. అయితే అది ఇప్పటి వరకు అమలు కాలేదు. ధర తగ్గిస్తే ఆదాయం తగ్గిపోతుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ విషయం దేవస్థానం లో చర్చనీయాంశంగా మారింది.

వచ్చే సమావేశంలో తీర్మానం..

రూ.300 టికెట్ ధర తగ్గించే విషయంలో తొలి సమావే శంలోనే నిర్ణయం తీసుకోవా లని పాలకమండలి భావిం చింది. అయితే, ఎజెండాలో చేర్చ కపోవడంతో దానిపై చర్చించలేదు. ఈసారి సమావేశానికి ముందుగానే పాలకమండలి సభ్యులు టికెట్ ధర తగ్గించే విషయంపై తమ ప్రతిపాదన ఇవ్వాలని నిర్ణ యించారు. ఈ ప్రతిపాదనపై చర్చించి టికెట్ ధర తగ్గిస్తూ తీర్మానం చేసి దాన్ని ప్రభుత్వానికి పంపాలని భావిస్తున్నారు. త్వర లోనే పాలకమండలి సమావేశం ఉంటుందని సభ్యుడు ఒకరు తెలిపారు.

ధర తగ్గిస్తే ఆదాయం పడిపోతుంది..

అంతరాలయం టికెట్ ధర తగ్గిస్తే దేవస్థానం ఆదాయం తగ్గిపో తుందని అధికారులు భావిస్తున్నారు. ఆదాయంలో ఇప్పటికే ఆలయం 7వ స్థానంలో ఉంది. ఇక దేవస్థానం డిపాజిట్లు సైతం తరిగిపోతున్నాయి. అలాగే, అమ్మవారి ఫిక్స్‌డ్ డిపాజిట్లు కూడా హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూ.130 కోట్లు ఉండాల్సిన డిపాజిట్లు ప్రస్తుతం రూ.83 కోట్లకు చేరాయి. అభివృద్ధి పనుల కోసం, స్థల సేకరణ కోసం అమ్మవారి డిపాజిట్లన్నీ ఈఓ వినియోగించేశారు. ప్రస్తుతం సిబ్బంది జీతాలు ఇవ్వా లన్నా హుండీ డబ్బుల పైనే ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో ఆదాయం పెంచడంపై ఈవో సూర్యకుమారి దృష్టి సారించారు. ఇందు లో భాగంగా టికెట్ల ధర లు, ఆర్జిత సేవల ధరలు పెంచేశారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కావాల్సిన నిధు ల్ని దాతల నుంచి తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రూ.300 ఉన్న టికెట్ ధరను రూ.150 చేయడమంటే దేవస్థానం ఆదాయాన్ని తగ్గించుకోవడమేననే భావన దుర్గ గుడి అధికారుల్లో వ్యక్తమవుతోంది. అయితే పాలక మండలి పట్టుబడుతున్న నేపథ్యంలో టికెట్ ధర తగ్గించే విషయా న్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు అధికారులు సిద్ధమౌతు న్నట్లు సమాచారం. ఆదాయం తగ్గినా భక్తుల సంఖ్య పెరుగు తుందని, ఎక్కువ మంది అంతరాలయ దర్శనం చేసుకునే అవ కాశం ఉంటుందని పాలకమండలి భావిస్తోంది.

ఆర్జిత సేవల టికెట్ల ధరలు తగ్గేనా..?

ఆర్జిత సేవల టికెట్ల ధరలు కూడా ఎక్కు వగా ఉన్నాయనే భావన భక్తుల నుంచి వ్యక్తమవుతోంది. వస్త్రాలంకరణ సేవకు రూ.25 వేలు, ఖడ్గమాల పూజకు రూ.5,000, స్వర్ణపుష్పార్చన సేవకు రూ.2,500 టికెట్ ధరగా నిర్ణ యించారు. ఇంకా ఇతర పూజలకు రూ.1,000 నుంచి రూ.1,500 చొప్పున వసూలు చేస్తున్నారు. వస్త్ర సేవకు రూ.25 వేలు ఉండటంపై భక్తులు పెదవి విరుస్తున్నారు. రూ.5 వేలు చెల్లించి ఖడ్గమాల పూజ టికెట్ తీసుకుంటే అమ్మవారి సన్నిధిలో గంట సేపు కూర్చోవచ్చని, అదే వస్త్ర సేవలో కేవలం పావుగంట మాత్రమే ఉంచుతున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో అంతరాలయ దర్శనం టికెట్ ధర తగ్గించిన తర్వాత ఆర్జిత సేవల టికెట్ల ధరలపైనా పాలకమం డలి దృష్టి సారించే అవకాశాలు లేకపోలేదు. అయితే, అమ్మవారి పూజలు సామాన్యులకూ అందుబాటు లోకి తీసుకురావాలని భక్తులు కోరు కుంటున్నారు.

ఇసుక క్వారీలో కృష్ణా జిల్లా జేసీ పరిశీలన

- ఏకపక్ష ధోరణితో రైతులపై ఆగ్రహం
- ఆవేదన చెందుతున్న అన్నదాతలు

కొల్లూరు (వేమూరు) : పంట భూములకు ముప్పులా పరిణమిస్తున్న పొట్టిదిబ్బ ఇసుక క్వారీని కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు బుధవారం పరిశీలించారు. కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం దేవరపల్లి శివారు పొట్టిదిబ్బ వద్ద చేపడుతున్న క్వారీని ఆ జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం ఆదివారం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కృష్ణా జిల్లా జేసీ చంద్రుడు ఆ క్వారీని పరిశీలించేందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న రైతులు తమ గోడును విన్న వించుకునేందుకు వెళ్లగా ఆయన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక తవ్వకాలకు అనుమతించిన 3.50 ఎకరాల భూమిలో తవ్వకాలు జరపడం వల్ల వచ్చే నష్ట మేమిటంటూ జేసీ వారిని ప్రశ్నించారు. ఆ పొలానికి సంబంధించిన రైతు బాగు పడుతుంటే ఓర్వలేక ఆరోప ణలు చేస్తున్నారంటూ ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని గుంటూరు జిల్లా కొల్లిపర మండల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, కొంత మంది ప్రయివేటు వ్యక్తు లను వెంట తీసుకువచ్చి రైతులపై దురుసు వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే అధికార యంత్రాంగం ఇసుక తవ్వ కాలు చేపడుతున్న బినామీలకు మద్దతుగా నిలుస్తున్న ట్లుందన్న భావన రైతుల్లో వ్యక్తమవుతోంది. జిల్లా కలె క్టర్ రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిన క్వారీని తిరిగి ప్రారం భించేందుకు ప్రయత్నాలు సాగుతున్నట్లు రైతులు అను మానిస్తున్నారు. ఆర్డీవో, మైనింగ్ ఏడీలను విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదే శించగా జేసీ విచారణకు వచ్చి రైతుల వివరణ ఆలకించకపో వడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్త మవుతోంది. తవ్వకాలు కొనసాగితే 1,800 ఎకరాల విస్తీర్ణం ఉన్న పొట్టిదిబ్బలోని పొలాలతోపాటు, సుమారు 400 మంది జనాభా నివసిస్తున్న పొట్టిదిబ్బ లంక గ్రామం వరదలకు కోతకు గురై నదిలో కలిసి పోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





పొట్టిదిబ్బ వద్ద ఇసుక క్వారీని పరిశీలిస్తున్న కృష్ణా జిల్లా జేసీ చంద్రుడు

కేఎల్‌యూలో బళ్లారి రాఘవ జయంతి

తాడేపల్లి రూరల్ (మంగళగిరి) : తాడేపల్లి మండల పరిధిలో వడ్డే శ్వరం గ్రామంలో ఉన్న కేఎల్ యూనివర్సిటీలో బుధవారం ప్రపంచ ప్రఖ్యాత రంగస్థల నటుడు బళ్ళారి రాఘవ 137వ జయంతి ఉత్స వాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం హాబీ క్లబ్స్‌లోని అభినయ క్లబ్స్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా హాబీ క్లబ్స్ కో–ఆర్డినే టర్ డాక్టర్ ముదిగొండ జ్యోతి, హాబీ క్లబ్ ప్రొఫెసర్ ఇన్‌ఛార్జి డాక్టర్ ఆర్.శుభాకరరాజు తదితరులు రాఘవ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు నాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన గొప్ప వ్యక్తి బళ్ళారి రాఘవ అని కొనియాడారు. అభినయ అధ్యాపకులు వి.గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ బళ్ళారి రాఘవ నట శిక్షణ ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రచారం చేశారని చెప్పారు. భక్త రామ దాసుగా, సారంగధరగా, యముడిగా, హిరణ్యకశిపుడిగా, కీచకుడి గా.. రాఘవ అనేక పాత్రలను జనరంజకంగా పోషించారన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ విద్యార్థులకు బళ్ళారి రాఘవ జీవితచరిత్ర – నాటక రంగానికి ఆయన అందించిన సేవలు అనే అంశంపై పత్ర సమర్పణ పోటీ నిర్వహించారు. అనంతరం విజేత లకు బహుమతి ప్రదానం జరిగింది.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

నీడలో ఉన్న వస్తువుకి నీడ ఎలా పడుతుంది?



ఏదైనా ఒక వస్తువుపైపడే కాంతి ఆ వస్తువుకు ఉండే భౌతిక స్వభావాన్ని అనుసరించి దాని ద్వారా చొచ్చుకొని పోవడం, వివిధ దిశల్లోకి పరావర్తనం చెందడం, లేదా ఆ వస్తువుచే శోషింప బడడం పీల్చివేయబడడం) జరుగుతుంది. ఆయా వస్తువుల స్వభావాన్ని బట్టి ఈ మూండిట్లో ఏదో ఒకటి జరగవచ్చు, లేదా ఈ మూడు ప్రక్రియలు వివిధ నిష్పత్తులలో చోటుచేసుకోవచ్చు. ఒక వస్తువు ద్వారా కాంతి ప్రయాణించలేనప్పుడు ఆ వస్తువు తాలూకు నీడ... ఆ వస్తువుపై కాంతి పడిన దిశకు రెండోవైపున పడుతుంది. అయితే సూర్యుడు లాంటి ఒక పెద్దశక్తివనరు నుంచి కాంతి వస్తున్నప్పుడు ఆ కాంతి తావరణంలోనూ, పరిసరాలలోని వివిధ భౌగోళిక స్వరూపాల వల్ల, కృత్రిమ కట్టడాలవల్ల అన్ని దిశలకూ చెదురుతుంది. ఇలా పరిసరాలలోని శిలలు, చెట్టు చేమలు తదితరాల వల్ల చెదిరిన కాంతి 'నీడలో ఉన్న వస్తువు'పై పడినప్పుడు, ఆ వస్తువు కూడా మొదటి వస్తువులాగా కాంతిని తన గుండాపోనివ్వనిది అయినప్పుడు... అప్పటికే నీడలోఉన్న వస్తువుకి కూడా మరో నీడ ఏర్పడుతుంది. అయితే మొదటి వస్తువునీడలాగా ఈ నీడ సాంద్రంగా ఉండక, ఉండీ లేనట్లుగా కనిపిస్తుంది. ఉదాహరణకు మేఘం తాలూకునీడలో ఉండే ఓ పెద్ద బండరాయి పైన,దూరంగా ఉన్న మరో శిలపైన పడిన సూర్యకాంతి పరావర్తనం చెంది పడడం వల్ల, ఆ బండరాయి నీడలో ఉన్నప్పటికీ దానికి మరోనీడ ఏర్పడుతుంది.

మీకు తెలుసా?

పాలపుంత మొదలు నుంచి చివరకు కాంతివేగంతో ప్రయాణించినా లక్ష యేళ్లు పడుతుంది




అమెరికాలో సెలవుల్లో విశ్రాంతి తీసుకోవడాన్ని నామోషీగా భావిస్తారు



స్మార్ట్‌ఫోన్ ఉన్నవాళ్లు ఫేస్‌బుక్‌ను రోజులో సగటున 14సార్లు చూస్తారని సర్వేల్లో తేలింది




రంగులు వేయండి




దారి కనుక్కోండి

కింద ఉన్న కూరగాయ తన స్నేహితుల గుంపు నుంచి తప్పిపోయింది. పాపం! అది తన స్నేహితుల దగ్గరకు వెళ్లడానికి సహాయం చేస్తారా?



కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



చిక్కుల వలలో చేపపిల్లలు

సిరుల కోసం విసిరిన వల చిక్కుల్లో పడింది. ఒకనాడు ఉజ్వలంగా వెలిగిన చేపల చెరువుల మనుగడ నేడు ప్రశ్నార్థకమవుతోంది. మార్కెట్లో పెరిగిన పోటీ, దళారుల జోక్యం, వనామీ రొయ్యల పెంపకంపై మోజు, కొరవడిన ప్రభుత్వ సహకారం ఇందుకు కారణం. వీటికితోడు సీజనులో వర్షాభావ పరిస్థితులతో నీటికొరత వెన్నాడింది. ఫలితంగా ఒకప్పుడు కోస్తాలోనే ప్రప్రథమంగా గుర్తింపు పొందిన తెనాలి ప్రాంత చేపపిల్లలల ఉత్పత్తి కేంద్రాల మనుగడకు ముప్పు ఏర్పడింది. ఉన్న వనరులను వదులుకోలేక అక్కడక్కడా కొన్ని కేంద్రాలు కొనసాగుతున్నాయి.

- తగ్గిపోతున్న చేపల హేచరీలు
- దళారుల జోక్యం, రొయ్యల మోజు ఫలితం

తెనాలి : జిల్లాలో చేపల హేచరీలకు తెనాలి ప్రాంతం నిలయం. దివంగత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ నన్నపనేని నరసింహారావు 1982లో ఇక్కడ చేప పిల్లల ఉత్పత్తికి శ్రీకారం చుట్టారు. డెల్టా ప్రాంతంలో పంట కాలువలకు నీరు పుష్కలంగా అందుబాటులో ఉండడం ఇందుకు కారణం. ఆశించినట్టుగానే ఇక్కడ చేపపిల్లల ఉత్పత్తి జోరుగా సాగింది. తెనాలితో పాటు నందివెలుగు, సంగం జాగర్లమూడి, కూచిపూడిలో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటయ్యాయి. నందివెలుగులో ప్రభుత్వం తరపున మరో కేంద్రం ఆవిర్భవించింది.



గుడ్లు స్పాన్‌గా మారే బావి



బ్రీడరు చేప

పరిశ్రమ స్థాయికి ఎదిగి...

ఆరంభంనుంచీ ఇక్కడ రాగండి, కట్ల, మోసు రకాల చేపల పిల్లలను ఉత్పత్తి చేస్తున్నారు. వీటికి మంచి డిమాండ్ ఏర్పడడంతో రైతులతో పాటు వ్యాపారులూ ఈ రంగంలోకి ప్రవేశించారు. అతిశీఘ్రంగానే కోస్తా ప్రాంతానికే కాకుండా హైదరాబాద్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ, చేపపిల్లల ఉత్పత్తి పరిశ్రమ స్థాయికి ఎదిగింది. దశాబ్దకాలంపైగా లాభాల పంట పండించారు. బ్రీడరు చేపలు పెంచుతూ వాటికి ఓవ ఫ్రీన్ లేదా పిట్యూటరీ గ్లాండ్ ఇంజక్షన్లను నిపుణులుతో చేయిస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా వైద్యనిపుణుడిని కేటాయించుకుంటారు. ఆరు గంటల తర్వాత సగ్గ బియ్యంలాగ ఆడచేప నుంచి గుడ్లు విడుదలవుతాయి. ప్రత్యేక బావుల్లో వీటిని ఉంచితే 72 గంటల్లో స్పాన్ తయారవుతుంది. వీటిని చెరువులోకి మళ్లిస్తారు. మూడు వారాలకు అరంగుళం నుంచి ముప్పాతిక అంగుళం పిల్లగా పెరుగుతుంది. అప్పట్నుంచి క్యాన్లు, ట్రేలలో ఆక్సిజనును నింపి ఎగుమతి చేస్తుంటారు. ప్రస్తుతం నాగపూర్, నెల్లూరు, చెన్నై, కన్యాకుమారి, హైదరాబాద్‌కు పంపుతున్నారు.



ఎగుమతికి సిద్ధమైన చేపపిల్లలు

గోదావరి ఎఫెక్ట్

1995 ప్రాంతంనుంచి గోదావరి జిల్లాలో ఇదొక పరిశ్రమగా విస్తరించింది. అక్కడే చేపల పెంపకం చెరువులు అధికంగా ఉండడంతో స్థానికంగానే అక్కడ ఉత్పత్తి చేసే చేపపిల్లలకు మార్కెట్ ఏర్పడింది. అక్కడ ముందుగానే పంటకాలువలకు నీరు విడుదల చేస్తున్నందున సీజను కూడా అప్పుడే ప్రారంభమవుతూ వస్తోంది. గుడ్లు నుంచి 'స్పాన్' ఏర్పడి చేపపిల్లగా మారి ఎదిగేందుకు ఇక్కడతో పోల్చుకుంటే తక్కువ వ్యవధి పడుతోంది. ఫలితంగా తక్కువ మేతతోనే చేపపిల్లల తయారవుతున్నందున లక్ష కౌంట్ల చేపపిల్లల ధర కూడా ఆ ప్రకారం ఇక్కడితో పోల్చుకుంటే తక్కువ ఉంటోందని చెబుతున్నారు.

దళారుల రంగప్రవేశం

ఈ పోటీతోనే తెనాలి ప్రాంతంలో చేపపిల్లలకు గిరాకీ తగ్గింది. చెడులోనూ ఒక మంచి ఏమిటంటే గోదావరి జిల్లాల చెరువుల్లో 'జిలేబి'గా వ్యవహరించే చెడు చేప పెరుగుతుంది. చేపపిల్లతో పాటు ఇది కూడా రవాణా అయి, చేపల చెరువుల్లో వేగంగా పెరుగుతుంది. దీనివల్ల అవసరమైన చేప పరిమాణం తగ్గుతుంది. దీనికితోడు తెనాలి ప్రాంతంలో చేపపిల్లల ఉత్పత్తి జూలైలో ఆరంభమై సెప్టెంబరు వరకు కొనసాగడం, డిసెంబరు వరకు అమ్మకాలు జరుగుతుండటం వంటి కారణాల వల్ల కొన్ని చెరువులైనా నిలబడగలిగాయి. గతంలో చేపల పెంపకందార్లు నేరుగా ఈ కేంద్రాల్నుంచి చేపపిల్లలను ఆర్డరిచ్చి కొనుగోలు చేసేవారు. ఇటీవల దళారులు రంగప్రవేశం చేసి, వెయ్యి పిల్లలు రూ.150కి మాట్లాడుకుని, పెంపకందార్లకు రూ.180 చొప్పున రవాణా చేస్తున్నారు. మరోవైపు చేపల పెంపకం తగ్గి వనామీ రొయ్యల సాగు పెరగడం కూడా వ్యాపారంపై ప్రభావం చూపింది. ఇవన్నీ చాలవన్నట్టు వర్షాకాలాల్లో వర్షాభావం నెలకొనడం, పంటకాలువలకు నీటి విడుదల లేకపోవడం కూడా చేపపిల్లల ఉత్పత్తికి అవరోధం కలుగుతూ వస్తోంది.



బ్రీడరు చేపలను చెరువు నుంచి తీస్తున్న కార్మికులు

ఇజ్రాయెల్ ఎంబసీ ప్రతినిధులతో సీఆర్‌డీఏ అధికారుల సమావేశం

విజయవాడ : ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ప్రతినిధి బృందం సభ్యులు సీఆర్‌డీఏ అధికారులను కలిశారు. సీఆర్‌డీఏ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఇజ్రాయెల్ రాజకీయ వ్యవహారాల సలహాదారు, ఫస్ట్ సెక్రటరీ ఆధ్వావిల్ చింక్షి నేతృత్వంలో ప్రతినిధులు సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహరరావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ అధికారులు తమ సంస్థ చేపట్టే కార్యక్రమాలు. నూతన రాజధాని అమరావతి నిర్మాణ విశేషాలు, అమరావతిలో ఇజ్రాయెల్ కంపెనీల పెట్టుబడులకు గల అవకాశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఆర్‌డీఏ ప్రత్యేక కమిషనర్ వి.రామమనోహర్ మాట్లాడుతూ రానున్న 35ఏళ్ల కాలానికి అమరావతి 35 మిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా మార్పు చేసే దిశలో ఒక బృహత్తర ప్రణాళిక రూపొందించినట్టు వివరించారు. సమావేశంలో ఇజ్రాయెల్ ప్రతినిధులు మంత్రి డిట్టా ప్రోయిం, డాన్ అప్, వెషాల గుజరాజ్, లటాచీ రకేలీ ముల్లా పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి పర్యటనకు అధికారుల కసరత్తు

విజయవాడ : ఈనెల 26వ తేదీన అర్బన్ గృహ నిర్మాణ పథకం శంకుస్థాపన నిమిత్తం జిల్లాకు వస్తున్న ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై బుధవారం పోలీసు, రెవెన్యూ అధికారులు కసరత్తు జరిపారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై ఏర్పాట్లను సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26ఉదయం గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు ఉపరాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం ప్రత్యేక వాహనంలో వెళతారన్నారు. ఈ సందర్భంగా త్రివర్ణ పతాకాలు చేపట్టిన విద్యార్థినీ, విద్యార్థులు గ్రామైఖ్య సంఘాలు, విమానాశ్రయం నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు రోడ్డుకు ఇరువైపులా స్వాగతం పలుకుతారన్నారు. సమావేశంలో సిటీ జాయింట్ పోలీసు కమిషనర్ బి.వి. రమణకుమార్, డీసీపీలు క్రాంతి రాణా టాటా, గజారావు భూపాల్, జేసీ గంధం చంద్రుడు, డీఆర్వో వేణుగోపాలరెడి పాల్గొన్నారు.

నదుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమం
- విజయవాడలో సెప్టెంబరు 13న ప్రత్యేక కార్యక్రమం

లబ్బీపేట(విజయవాడ తూర్పు) :

దేశంలో కృశించిపోతున్న నదులను సంరక్షించడానికి ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించినట్టు ఫౌండేషన్ అధికార ప్రతినిధి జోగులాంబ తెలిపారు. దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. స్థానిక మినర్వాగ్రాండ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నదుల పరిరక్షణపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన నదులకు పునరుజ్జీవనం చేసేందుకు నదులకు ఇరుపక్కలా కనీసం ఒక కిలోమీటరు మేర ప్రభుత్వ భూముల్లో అడవులు, వ్యవసాయ భూముల్లో పండ్లతోటలు పెంచే ప్రతిపాదనలు చేస్తున్నట్టు తెలిపారు.

ఈ విధానం వలన సంవత్సరమంతా ఆడవుల్లోని తడినేల మెల్లమెల్లగా నదులలోకి నీరు విడుదల చేయడం వలన వరదలు, మట్టి కోసుకుపోవడం, కరువు వంటి సమస్యలు నివారణ అవుతాయన్నారు. నదుల పరిరక్షణ ఉద్యమంలో భాగంగా సెప్టెంబరు 13న నగరంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జోగులాంబ తెలిపారు. మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా 80009 80009 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా నదుల పరిరక్షణకు ఒక సమగ్ర పాలసీ రూపొందించడానికి కోట్లాది మంది ప్రజల సహకారాన్ని ఈశా ఫౌండేషన్ కోరుతున్నట్టు జోగులాంబ తెలిపారు. ప్రజలందరిలో అవగాహన తేవడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



నదుల సంరక్షణపై మద్దతు కోరుతూ ఫోన్‌నంబరును చూపుతున్న ఈశా ఫౌండేషన్ సభ్యులు

రాష్ట్ర జూనియర్ త్రోబాల్ జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్: ఈనెల 24 నుంచి 27వ తేదీ వరకు మాండియా (కర్ణాటక)లోని పీఈఎస్ కళాశాలలలో జరుగనున్న జూనియర్ నేషనల్ త్రోబాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జట్లను త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ.సులోచన బుధవారం విడుదల చేశారు. జట్టు కర్ణాటకకు పయనం కానున్న నేపథ్యంలో ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో స్పోర్ట్ అధారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఓఎస్‌డీ పి.రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో త్రోబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇ.సులోచన, సంయుక్త కార్యదర్శి రాము, పీడీ అప్పారావు, డీఎస్‌డీవో బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాలుర జట్టులో.. బి.సందీప్, ఎస్కే దుగల్ మీరా, బి.వంశీనాయక్, పి.వంశీ, ఎం.అనీల్‌కుమార్, కె.వెంకట్ సుభాష్‌రెడ్డి, ఎస్.దుర్గారావు, పి.విష్ణువర్ధన్, ఎల్.వాసు, ఎం.చరణ్‌సాయి, ఎం.శ్రీగణేష్, ఆర్.త్రినాథ్, డి.శివసుధీర్, బి.వంశీ, ఎ.అఖిల్ ఎంపికయ్యారు.

బాలికల జట్టులో.. ఇ.సౌమ్య, పి.శైలజ, ఆర్.సుప్రియ, ఎస్.సునీత, ఎ.పూజిత, ఇ.మౌనిక, డి.నీలిమ, ఎన్.నానిక, జి.మాధురి, సీహెచ్.నవ్య, ఆర్.తులజీ, జె.వందన, ఆర్.సుప్రియయ, బి. మానవి, పూర్ణభవాని ఎంపికయ్యారు.



రాష్ట్ర జూనియర్ త్రోబాల్ జట్లతో శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ, ఇ.సులోచన తదితరులు

పెరటి తోటల సాగు.. లాభాలు బాగు !

- స్థలం ఉన్నా, లేకున్నా పెరటి తోటలు సాగు చేయొచ్చు
- సబ్సిడీపై కూరగాయ విత్తనాలు
- అర్బన్ ఫామింగ్‌తో డాబాలపై కూరగాయల సాగు
- ఉద్యానశాఖ అధికారి పి. శ్రీలక్ష్మి



అర్బన్ ఫామింగ్‌లో భాగంగా డాబాపై కూరగాయల సాగు

కంకిపాడు : ఉన్న కొద్దిపాటి పెరటిస్థలంలోనూ కూరగాయలను పండించి గృహావసరాలకు వినియోగించుకోవచ్చు. సేంద్రీయ పద్ధతితో పండించే కూరగాయలను భుజించటం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవు. పెరటి స్థలం లేకపోయినా అర్బన్ ఫామింగ్ కింద డాబాలపై కూరగాయలను సాగు చేసుకోవచ్చంటున్నారు కంకిపాడు ఉద్యానశాఖ అధికారి పి.శ్రీలక్ష్మి. పెరటిలో కూరగాయాల సాగుపై సూచనలు చేశారు. పెరటి స్థలం వినియోగించుకోవటంలో ప్రజల్లో చైతన్యం పెరుగుతుంది. పెరటిలో కూరగాయల మొక్కలను పెంచి కుటుంబానికి అవసరమైన కూరగాయలను సమకూర్చుకుంటున్నారు. దీన్ని మరింతగా ప్రోత్సహించేందుకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద సబ్సిడీపై ఉద్యానశాఖ కూరగాయల విత్తనాలను సరఫరా చేస్తుంది. కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం వెంకట్రామన్నగూడెం నుంచి కూరగాయల మినీ కిట్‌లను ఉద్యానశాఖ అందుబాటులోకి తెచ్చింది.

అర్బన్ ఫామింగ్ కిట్‌లో ఉండే వస్తువులు

సిల్పాలిన్ కవర్లు : 4 కవర్లు
మట్టి మిశ్రమం : 52 ఘనపు అడుగులు
కూరగాయల విత్తనాలు : 3 ప్యాకెట్లు
కరివేపాకు మొక్క : ఒకటి
వేపపిండి : 25 కిలోలు
వేపనూనె : 500 మిల్లీలీటర్లు
పనిముట్లు: కుర్ఫీ,సికేచర్ (కత్తెర), స్ప్రేయర్, జాలి
మెష్ : టమాటా కేజ్
పాలీఫీడ్ : 1 కిలో
చేతి సంచి : 1

13 రకాల కూరగాయల విత్తనాలు

కూరగాయల మినీ కిట్ పూర్తి విలువ రూ 100. వీటిని 50 శాతం సబ్సిడీపై రూ. 50కే అందిస్తున్నారు. ఉద్యానశాఖ కార్యాలయాల్లో కిట్లు అందుబాటులో ఉన్నాయి. కిట్‌లో టమోట, వంగ, బెండ, పొట్ల, కాకర, బీర, మెంతికూర, తోటకూర, పాలకూర, గోంగూర, దోస, గోరు చిక్కుడు ఉన్నాయి. రైతులకు, డ్వాక్రా మహిళలకు, న్యూట్రిషన్, కిచెన్ గార్డెనింగ్ కింద అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్నారు.

అర్బన్ ఫామింగ్...

పెరటి స్థలం లేకపోయినా కూరగాయలను పండించుకోవచ్చు. డాబాపైనా, గచ్చు ప్రదేశంలోనూ అర్బన్ ఫామింగ్ కింద కూరగాయలను పండించవచ్చు. ప్రత్యేకంగా రూపొందించిన సిల్పాలిన్ కవర్లలో మట్టి మిశ్రమాన్ని నింపి కూరగాయల విత్తనాలను నాటుకోవటం ద్వారా కూరగాయలను పండించొచ్చు. అర్బన్ ఫామింగ్ కింద యూనిట్ విలువ రూ.6 వేలుగా నిర్ణయించారు. యూనిట్‌ని ఏర్పాటు చేసుకోవాలనుకునే దరఖాస్తుదారులు తమ ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు ఫొటోతో దరఖాస్తును నింపి, ఏడీ ఉద్యాన శాఖ, విజయవాడ పేరున డీడీ తీయాలి. పూర్తి చేసిన దరఖాస్తును విజయవాడ పటమట సెంటరులోని శాఖా కార్యాలయంలో అందించాలి.



సబ్సిడీపై పంపిణీకి సిద్ధంగా ఉంచిన కూరగాయల విత్తనాలు

తయారీ ఇలా...

సిల్పాలిన్ కవర్లలో మట్టిని నింపి కూరగాయల విత్తనాలను నాటి వాటిని సంరక్షించుకోవాలి. వేపపిండిని మట్టి మిశ్రమంలో కలుపుకోవాలి. వేపనూనె లీటరు నీటికి 5 మిల్లీలీటర్లు కలిపి ప్రతి పది హేను రోజులకోసారి మొక్కలపై పిచికారీ చేసుకోవటం ద్వారా మొక్కలు పురుగులు, తెగుళ్లు బారిన పడకండా ఉంటాయి. వేపనూనెతో పాటుగా సర్ఫు పౌడరు లేదా, సబ్బు పొడి కలిపి పిచికారీ చేసుకుంటే ప్రయోజనం ఉంటుంది.



సేంద్రియ పంటలు ఆరోగ్యకరం



ఆరోగ్యంపై ఇటీవల కాలంలో శ్రద్ధ పెరుగుతుంది. సేంద్రియ పద్ధతిలో పండించిన పంటకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఎరువులు, పురుగు మందులు వాడకుండా పండించిన కూరగాయలు ఆరోగ్యదాయనిలు. సేంద్రియ కూరగాయలతో కూరగాయలకు అయ్యే వ్యయం తగ్గుతుంది. ఆరోగ్యం కూడా బావుంటుంది.

– పి.శ్రీలక్ష్మి, ఉద్యానశాఖ అధికారి, కంకిపాడు

న్యాయవిజ్ఞానం అందరికీ అవసరం

సీనియర్ సివిల్ జడ్జి పీఆర్ రాజీవ్

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమం) : విద్యార్థులందరికీ న్యాయవిజ్ఞానంపై అవగాహన అవసరమని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి పీ.ఆర్.రాజీవ్ అన్నారు. కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కన్స్యూమర్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సును ఆ కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన పీఆర్ రాజీవ్ మాట్లాడుతూ సమాజంలోని ఇతరుల మనోభావాలను దెబ్బతీసే ప్రతి చర్య చట్టరీత్యా నేరమేనన్నారు. తమ చుట్టూ సమాజంలో ఎలా నడుచుకోవాలనే అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ర్యాగింగ్ వంటి చర్యలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. కృష్ణాజిల్లా లీగల్ సెల్ అథారిటీ పక్షాన అవసరమైన వారికి ఉచితంగా న్యాయసేవలందించేందుకు లీగల్ సెల్ అథారిటీ పనిచేస్తుందన్నారు. న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందాలంటే ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయనే అపోహ అందరిలో ఉందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి, మహిళలు, చిన్నారులకు న్యాయపరమైన సేవలందించేందుకు లీగల్‌సెల్ అథారిటీ పని చేస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రతి ఏటా ఆయా అంశాలపై అవగాహనా సదస్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.భాగ్యకుమార్, కన్స్యూమర్ క్లబ్ కన్వీనర్ టి.విజయబాబు తదితరులు ప్రసంగించగా కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్ వి.ఎస్.రావు నిర్వహించారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి పీఆర్ రాజీవ్

విటులకు వలవేసి.. మీడియా పేరుతో బ్లాక్‌మెయిల్ చేసి !

అమాయకులను బెదిరించి డబ్బు గుంజుతున్న వ్యభిచార ముఠా అరెస్టు

గుడివాడ : డబ్బున్న విటులకు వలవేసి.. ఆపై మీడియా పేరుతో బ్లాక్‌మెయిల్‌చేసి డబ్బులు గుంజుతున్న వ్యభిచార ముఠాను పోలీసులు అరెస్టు చేసారు. బుధవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌చార్జ్ సీఐ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక సత్యనారాయణపురం బిగ్గబజార్‌లో వ్యభిచారం నిర్వహిస్తున్న వారిని అరెస్టు చేసినట్లు చెప్పారు. గతంలో వీరు వ్యభిచారం నిర్వహించి మానేసారు. అయితే వీరు కొందరు నకిలీ విలేకరులతో కుమ్మక్కై సరికొత్త దందాకు తెరలేపారు. డబ్బున్న విటులకు ఆకర్షించి వారు ఇంట్లో ఉండగా నకిలీ విలేకరులు ఇంట్లోకి రంగప్రవేశం చేస్తారు. తాము రహస్యంగా చిత్రీకరించామని ఇవి మీడియాలో వస్తే మీ పరువు పోతుందని బెదిరిస్తారు. ఇవి ఆపాలంటే పెద్ద ఎత్తున డబ్బులు కావాలని బెదిరిస్తారు. విటులు ఇవి బయటపడితే తమ పరువుపోతుందనే ఉద్దేశ్యంతో వారు అడిగినంత డబ్బులు ఇవ్వటానికి సిద్ధపడి ఇచ్చేస్తున్నారు. అయితే వీరి బారిన పడిన ఓవ్యక్తి టూటౌన్‌పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. తనకు జరిగిన అన్యాయం చెప్పటంతో టూటౌన్ ఎస్ఐ శ్రీహరిబాబు విచారణ జరిపి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న వారిని వారితోపాటు ఇద్దరు నకిలీ విలేకరులను అరెస్టు చేసారు. సుమారు 70 ఏళ్ల వయస్సు గల వ్యక్తిని బ్లాక్ మెయిల్ చేసి అతనిని రూ.80 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అయితే రూ.30 వేలు ఇవ్వగా మరో రూ.50 వేలు కోసం వేధిస్తుండటంతో పోలీసుల వద్ద తన గోడు చెప్పుకున్నాడని వివరించారు. అదుపులోకి తీసుకున్న వారిలో అర్జా అనీల్, అర్జా నాగమణి, బోశెట్టి మంగతాయారు. చల్లా కృష్ణ, కొణతం రవికుమార్, తమ్మిశెట్టి కుమారి, ఎస్‌కే ఆషాబేగం లను అదుపులోకి తీసుకుని వారివద్ద ఉన్న రూ.27 వేలు నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి దొరకాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీహరి, కానిస్టేబుల్ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్సై శ్రీహరిని సీఐ దుర్గారావు అభినందించారు.



మాట్లాడుతున్న సీఐ, వెనుక నకిలీ విలేకరులు, వ్యభిచార గృహ నిర్వాహకులు

ఏసీబీ జిల్లా కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయింపు

గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానం

గొల్లపూడి(విజయవాడరూరల్) : గ్రామంలో ఏసీబీ జిల్లా కార్యాలయం నిర్మించడానికి 1600 గజాల స్థలాన్ని ఆఘమేఘాల మీద కేటాయిస్తూ గ్రామ పంచాయతీ పాలకవర్గం సమావేశం తీర్మానం చేసింది. బుధవారం గ్రామ సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జైన్‌కాలనీలో కోటి 50లక్షల రూపాయల విలువచేసే 16 వందల గజాల స్థలాన్ని ఏసీబీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించారు. సమావేశంలో ఉపసర్పంచి చిగురుపాటి నాగరాజు కామన్ స్థలాన్ని స్థానికుల సౌకర్యార్థం ఖాళీగా వుంచాలని గతంలో కోరినట్టు ఆయన పేర్కొన్నారు. అయితే సమావేశం స్థలం మొత్తాన్ని ఏకగ్రీవంగా ఏసీబీ కార్యాలయం నిర్మించడానికి కేటాయించారు. సమావేశంలో 18 అంగన్వాడీ కేంద్రాలకు స్థలాలు కేటాయించే విషయం, బీసీలకు కల్యాణమండపం నిర్మించేందుకు 50 సెంట్ల స్థలం, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ కార్యాలయం నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయించే విషయమై చర్చించారు. సమావేశంలో పాలకవర్గం సభ్యులు ముమ్మనేని వెంకటేశ్వరావు, కోగంటి సూరిబాబు, నూతలపాటి జగన్, శ్రీనునాయక్, ఎంపీటీసీ సభ్యుడు బొర్రాతిరుపతిరావు, ఏసీపీ జి.రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాహాబాహీపై కమిషనర్ సీరియస్

నివేదిక ఇవ్వాల్సిందిగా సీఎంఓహెచ్‌కు ఆదేశం

విజయవాడ సెంట్రల్ : నగరపాలక సంస్థ కార్యాలయంలో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ల బాహాబాహీపై కమిషనర్ జె.నివాస్ సీరియస్ అయ్యారు. ఘటనకు సంబంధించి నివేదిక ఇవ్వాల్సిందిగా సంబంధిత అధికారుల్ని ఆదేశించినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. బాహాబాహీ ఘటన పత్రికల ద్వారా వెలుగుచూడటంతో ఇన్‌చార్జ్ ఎస్ఐలు రామ్మోహన్, ప్రతాప్‌కుమార్ కంగుతిన్నారు. చీఫ్‌మెడికల్ ఆఫీసర్ ఎం.గోపీనాయక్‌ను కలిసి వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. కమిషనర్ సీరియస్‌గా ఉన్నారు కాబట్టి తానేమీ చేయలేనని, వెళ్లి ఆయన్నే కలవాల్సిందిగా సీఎంఓహెచ్ సూచించినట్లు తెలుస్తోంది. కంటింజెంట్ వర్కర్ అయిన రామ్మోహన్‌కు ఇన్‌చార్జ్ ఎస్ఐగా పోస్టింగ్ ఇవ్వడంపై కూడా కమిషనర్ గుర్రుగా ఉన్నట్లు భోగట్టా. సాధ్యమైనంత త్వరలోనే బాధ్యులపై చర్యలు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

కృష్ణాజిల్లా | గురువారం | ఆగస్టు | 24 | 2017 సాక్షి

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

లబ్బీపేట (విజయవాడ తూర్పు) : మహిళలకు ప్రస్తుతం అనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకుని ముందంజలో ఉండాలని కవి, గాయకుడు గోరెటి వెంకన్న అన్నారు. ఝాన్సీలక్ష్మి, రుద్రమదేవి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. శ్రీ దుర్గామల్లేశ్వర సిద్ధార్థ

ప్రముఖ కవి, గాయకుడు గోరెటి వెంకన్న

మహిళా కళాశాల ఉమెన్స్ సెల్, మాస్టర్ మైండ్ పవర్ సంయుక్త ఆధ్వర్యాన బుధవారం ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి కార్యక్రమం నిర్వహించారు. 'ఆడపిల్ల నిర్భయంగా జీవించాలని కోరుతూ' అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా గోరెటి వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చక్కటి కవితలు, పాటలతో విద్యార్థినుల్లో ఉత్సాహం నింపారు. మంచి, చెడు రెండూ ఉంటాయని, మంచిని ఆచరించాలని సూచించారు. మహిళలకు గ్రామదేవతల దీవెనలు ఉంటాయని, రాజకీయ మార్పు కూడా మహిళల వల్లే సాధ్యమవుతుందన్నారు. తొలుత గజల్ గాయకుడు కేశిరాజు కృష్ణ గజల్ గానం చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, సమాచార హక్కు చట్టం ఐక్య వేదిక రాష్ట్ర నాయకుడు కోట శ్రీకృష్ణ భగవాన్, కోడూరు నరేంద్రకుమార్, ఉమెన్ సెల్ కన్వీనర్ ఎస్.కల్పన, కె.శైలజ, కె.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.





ప్రసంగిస్తున్న గోరెటి వెంకన్న, కార్యక్రమానికి హాజరైన విద్యార్థినులు



ఉర్రూతలూగించిన విద్యార్థినుల జానపద నృత్యం

26న అన్నమయ్య పద నృత్య యజ్ఞం



కంకిపాడు (ఉయ్యూరు) : ఆంధ్ర ప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మువ్వ గోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యాన ఈ నెల 26వ తేదీన విజయవాడ మొగల్రాజపురం సిద్ధార్థ ఆడిటోరియంలో 'అన్నమయ్య పద నృత్య యజ్ఞం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు అకాడమీ అధ్యక్షురాలు నందిరాజు అరుణకళ్యాణి, ఆర్గనైజర్ ఎన్ఎస్ఎన్ కృష్ణ తెలిపారు. కంకిపాడులోని జగద్గురు పీఠంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నమయ్య పద నృత్య యజ్ఞం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అరుణకళ్యాణి మాట్లాడుతూ నందిరాజు కావ్యకళతో ప్రత్యేక నృత్య ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు గురువులకు జీవిత సాఫల్య పురస్కారాలు, కళాపురస్కారాలు అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జగద్గురుపీఠం అధ్యక్షుడు ఎన్.దుర్గాప్రసాద్‌రావు, భాగ్యలక్ష్మి, కోలవెన్ను భవాని పాల్గొన్నారు.

నేడు హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

విజయవాడ స్పోర్ట్స్ : స్థానిక కృష్ణలంక ఏపీఎస్ఆర్ఎం హైస్కూల్‌లో జిల్లా అండర్-15 హ్యాండ్‌బాల్ సబ్ జూనియర్ జట్ల ఎంపికకు గురువారం సెలెక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తామని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఆర్.సీజర్‌రెడ్డి తెలిపారు. ఎంపికైన జట్లు సెప్టెంబరు 2, 3 తేదీల్లో జి.కొండూరు జెడ్పీ హైస్కూల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ టోర్నీలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తాయని పేర్కొన్నారు. ఆసక్తిగల బాలబాలికలు గురువారం ఉదయం 9గంటలకు వయసు ధ్రువీకరణపత్రం, ఆదార్‌కార్డుతో హాజరకావాలని సూచించారు.

జిల్లా ఎస్‌జీఎఫ్ జిమ్నాస్టిక్స్ జట్ల ఎంపిక



విజయవాడ స్పోర్ట్స్ : గుంటూరులో నిర్వహించనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి జిమ్నాస్టిక్స్ పోటీల్లో పాల్గొనే జిల్లా అండర్-14, 17 జట్లను ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి కె.శకుంతలాదేవి విడుదల చేశారు. జట్టు సెలెక్షన్ ట్రయల్స్‌ను వీపీ సిద్ధార్థ స్కూల్‌లోబుధవారం నిర్వహించారు. బాలికల జట్టులో ఎస్.ఐశ్వర్య, ఎస్.ప్రజ్ఞ, కె.సూర్యకళ, ఎం.నాగలక్ష్మి లలితాదేవి, ఎం.కీర్తన, బాలుర విభాగంలో ఎం.వేణుగోపాల్, ఎస్.ధీరజ్, ఎం.రుష్యేందర్‌రెడ్డి ఎంపికయ్యారు. సెలెక్షన్ ట్రయల్స్‌ను సాయ్ జిమ్నాస్టిక్స్ కోచ్ పి.అంజనాదేవి, పీఈటీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, అధ్యక్షుడు సీహెచ్.సుధాకర్ పర్యవేక్షించారు.

బేస్‌బాల్ సెలక్షన్స్ వాయిదా : ఈ నెల 26న నిర్వహించాల్సిన బేస్‌బాల్ జిల్లా జట్ల సెలెక్షన్ ట్రయల్స్ వాయిదా వేసినట్లు శకుంతలాదేవి తెలిపారు.

విజయవాడ డివిజన్ అథ్లెట్లకు అభినందనలు



విజయవాడ స్పోర్ట్స్ : ఇటీవల తిరుచ్చి (తమిళనాడు)లో జరిగిన ఆల్ ఇండియా రైల్వేస్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన విజయవాడ డివిజన్ అథ్లెట్లను డీఆర్ఎం ఆర్.ధనుంజయులు అభినంధించారు. ట్రావెలింగ్ టికెట్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మణికందన్‌రాజ్ ఆల్ ఇండియా రైల్వేస్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ఫాస్టెస్ రన్నర్‌గా నిలిచాడు. డివిజన్‌కు చెందిన కార్తీక, అఖిల, సౌమ్య కూడా పతకాలు సాధించారు. వీరు ఓపెన్ నేషనల్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ నలుగురు డీఆర్ఎంను బుధవారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. డీఆర్ఎంతోపాటు ఏడీఆర్ఎం కె.వేణుగోపాలరావు, సీనియర్ డీఎంఈ డి.కృష్ణమూర్తి, సీనియర్ డీసీఎం షిఫాలి, డీఈ (కో-ఆర్డినేషన్స్) రాజు, స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్ఆర్ గాంధీ, స్పోర్ట్స్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ ఎన్.అర్జునరావు తదితరులు అభినందించారు.



టైం బాగాలేదు

■ ఒకటి మెషీన్ ఆధారంగా పనిచేసే గడియారం. మరొకటి ఎలక్ట్రానిక్ గడియారం. ఈ రెండు విజయవాడ రైల్వేస్టేషన్ బయట ఉన్నాయి. వంద మీటర్ల దూరంలోనే ఉన్న ఈ రెండు గడియారాలు ఒకే సమయాన్ని మాత్రం చూపించడం లేదు. బుధవారం మధ్యాహ్నం క్లాక్ టవర్‌పై ఉన్న గడియారం 12.10 గంటలు చూపిస్తుండగా... స్టేషన్ గోడకు అమర్చిన ఎలక్ట్రానిక్ గడియారం మాత్రం 10.31 గంటలు అయినట్లు చూపించింది. ఈ రెండు గడియారాల్లో ఏది సరైనదని ప్రయాణికులు గందరగోళానికి గురవుతున్నారు.

- ఫొటో : రూబెన్ బెసాలియేల్



కాలం కాంతి కంటే వేగంగా పరిగెడుతుంటే.. టెక్నాలజీ డే టూ డే అప్‌డేట్ అవుతుంటే.. అప్పటిదాకా డామినేట్ చేసినవి కొన్ని కాలచక్రంలో మరుగునపడతాయి. ఇంకొన్ని కరిగిపోతాయి. అలాంటి జ్ఞాపక చక్రం మనముందు మెదిలినప్పుడు ప్రతి ఒక్కరికీ గుంటూరు మాయాబజార్ కళ్ల ముందు తప్పక మెదులుతుంది. పాత కాలం నాటి బైకులే కాదు.. కార్ల అన్ని రకాల విడిభాగాలు ఇక్కడ కోకొల్లలు. అంతేకాదు.. క్షణాల్లో ఏ బైకునైనా రిపేరు చేస్తారు కాబట్టి దీన్ని మాయా బజార్ అంటారు.


మాయాబజార్ ఇదే..

పాతగుంటూరు (గుంటూరు పశ్చిమ) : పాత వాహనాలు, స్పేర్ పార్టులు కావాలంటే మనకు వెంటనే గుర్తొచ్చేది గుంటూరు నగరంలోని లాల్‌బహదూర్ మార్కెట్. దీన్నే మాయాబజార్ అని కూడా అంటారు. ఈ పాత వస్తువుల వ్యాపారాన్ని ఆసరాగా చేసుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వందల కుటుంబాలు జీవిస్తున్నాయి. కొత్తపేట పరిధిలోని మాయబజార్‌లో సుమారు 60ఏళ్ల కిందట ప్రధాన మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి, ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి సందర్శించారు. నిరుపేదలు జీవించేందుకు ఈ ప్రాంతాన్ని వారికి కేటాయించారని వ్యాపారులు చెబుతున్నారు. అప్పటి నుంచి దీనికి లాల్‌బహదూర్ మార్కెట్‌గా పేరు పెట్టారు. ఏదో మాయ చేసినట్టుగా.. ఎటువంటి బైక్‌ను అయినా నిమిషాల్లో రిపేర్ చేసి ఇస్తారు కాబట్టి.. ఈ ప్రాంతానికి మొదట్లో మాయాబజార్ అని పేరొచ్చింది.

ఎంతోమందికి జీవనోపాధి

ఆరు దశాబ్దాలుగా ఇక్కడ పాత వాహనాలు, వాహనాల విడి భాగాలు అమ్మే వ్యాపారం జరుగుతోంది. ఈ మార్కెట్‌లో వాహనాలకు సంబంధించి లేని వస్తువు అంటూ ఏది ఉండదు. పాత టూ, త్రీ, ఫోర్ వీలర్‌కు సంబంధించిన పాత వస్తువులను విక్రయించే సుమారు వందకుపైగా దుకాణాలు ఇక్కడ ఉన్నాయి. హెడ్ రిపేర్, క్రాంక్ రిపేర్ చేసే 25 దుకాణాలు ఉన్నాయి. పాత టైర్లు అమ్మే 50కి పైగా దుకాణాలు ఉన్నాయి. ప్రత్యక్షంగా వెయ్యిమంది వరకూ దీనిపై ఆధారపడి జీవిస్తుంటే, పరోక్షంగా నగరంలోని సుమారు 3వేల నుంచి 4వేల మంది మెకానిక్‌లు కుటుంబాలతో బతుకుతున్నారు. గుంటూరు నగరమే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మెకానిక్‌లు, వినియోగదారులు ఇక్కడకు వచ్చి సెకండ్‌హ్యాండ్ వస్తువులను కొంటారు.

వసతులు శూన్యం

నగరపాలక సంస్థ, ఎమ్మెల్యే నిధి, దుకాణదారుల ఆధ్వర్యంలో 1999వ సంవత్సరంలో లాల్‌బహదూర్ మార్కెట్‌లో 88 గదులతో నూతన కాంప్లెక్స్ ఏర్పాటైంది. అప్పటినుంచి నగరపాలక సంస్థకు అద్దె రూపంలో ఆదాయం సమకూరుతున్నా, మౌలిక వసతులు(మరుగుదొడ్లు, నీటి వసతి) కల్పించకపోవడంతో వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. అద్దె చెల్లింపులు సక్రమంగా చెల్లిస్తున్నా వసతులు కల్పించట్లేదు. ఈ మార్కెట్‌లో ఒకరిద్దరు తప్ప అంతా మైనారిటీలే ఉన్నారు. వారసత్వంగా ఈ వృత్తినే కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు టూ, త్రీ వీలర్‌కు చెందిన పాత సామగ్రి విక్రయిస్తుంటే, మరికొందరు నాలుగు చక్రాల వాహనాల వ్యాపారం చేస్తున్నారు. వీరిలో అధికశాతం లో నిరక్షరాస్యులే. తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు అందడంలేదని వ్యాపారులు చెబుతున్నారు. మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.

వేలంలో పాడుకుంటారు

ఆర్టీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో ద్విచక్ర వాహనాల ఆక్షన్ పెట్టినపుడు వ్యాపారులంతా కలిసి పాటపాడి దక్కించుకుంటారు. వాటిలో పనికొచ్చే వాహనాలను మార్కెట్‌లో అమ్ముతారు. కొన్నింటిలో పనికొచ్చే పార్టులు తీసి వాటిని సెకండ్ హ్యాండ్ వస్తువులుగా అమ్ముతారు. చేతక్, బాక్సర్, సుజుకి, యమహా, ఎన్‌ఫీల్డ్ బులెట్, రాజ్‌దూత్, కవాస్కి వంటి వాహనాలకు కూడా ఇక్కడ సెకండ్ హ్యాండ్ వస్తువులు దొరుకుతాయి.



మాయాబజార్‌లో కుప్పలుగా పోసిన పాత బైకులు, కార్లు





కష్టపడితేనే జీవనం

ఉదయం నుంచి సాయంత్రం వరకూ పాత వాహనాలను పగలగొట్టి విడిభాగాలను బయటికి తెస్తేనే మాకు జీవనోపాధి. దశాబ్దకాలంగా ఈ ప్రాంతంలో పనిచేసి జీవిస్తున్నా.
– షేక్ అలీమ్, కార్మికుడు



ఆదరణ ఉంది

50ఏళ్లుగా ఈ వ్యాపారం చేస్తున్నా. బేరింగ్‌ల కోసం ఇతర రాష్ట్రాల నుంచి మెకానిక్‌లు వచ్చి కొనుగోలు చేస్తుంటారు. వాహనాల స్పేర్ పార్టులకు ఇప్పటికీ గిరాకీ ఉంది. అందుకే దీన్నే నమ్ముకుని జీవిస్తున్నాం. వసతులు కల్పిస్తే బాగుంటుంది.
– మిర్జా హిదాయితుల్లా, ఓల్డ్ బేరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు



వసతులు కల్పించండి

మార్కెట్‌లో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నాం. మరుగదొడ్లు, నీటి వసతి లేకపోవడంతో అసౌకర్యానికి గురవుతున్నాం. వెంటనే వసతులను కల్పించాలని కోరుతున్నా.
– రజాక్. వ్యాపారి



సబ్‌కా మాలిక్ ఏకో హై

పర్యావరణ హితమే సర్వమత సారమని నిరూపించారు ఆ ముస్లిం విద్యార్థులు. జీఈవీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో బుధవారం మట్టి వినాయక ప్రతిమలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీఈవీ ప్రాజెక్టు అధినేత వీరమాచనేని రంగప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. కెమికల్స్‌తో చేసిన వినాయక విగ్రహాలకు బదులుగా మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే ఉపయోగించాలని, అందుకోసమే తాము యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో ఈనెల 25 తేదీ వరకూ ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకూ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తామన్నారు. పటమట సూర్య విద్యానికేతన్‌లోని ముస్లిం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అటుగా వెళ్లేవారికి మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు.

– మొగల్రాజపురం (విజయవాడ తూర్పు)

పదం పలికితే పరవశం, పాదం కదిలితే అద్భుతం. ప్రపంచవ్యాప్తంగా వేదికలెన్నో వరించి తరించిన పరవశాల అద్భుతం పేరే భాగవతుల సౌమ్య. భారతీయ కళలకు సుసంపన్నమైన చిరునామాగా, చిరకాలంగా వర్ధిల్లుతున్న ఈమె 'భాగవతుల' వంశంలో నాట్యానికి అంకితమైన మొట్టమొదటి అమ్మాయి. తండ్రి భాగవతుల వెంకటరామశర్మ దగ్గర తన ఐదో ఏటనే నాట్యాభ్యాసం ప్రారంభించింది. మహిషాసురమర్దిని, శ్రీమద్భగవద్గీత, సరస్వతిపూజ వంటి విలక్షణ అంశాలను అక్కున చేర్చుకుంది. నర్తిస్తూ, బోధిస్తూ, తండ్రితో కలిసి నృత్య దర్శకత్వం వహిస్తూ, నాట్యశాస్త్రం అధ్యయనం చేస్తూ విజయవాడ ఖ్యాతిని ఖండాంతరం చేస్తున్నారు సౌమ్య. ఇటీవల విజయవాడలో ప్రదర్శన ఇచ్చేందుకు వచ్చిన ఆమె 'సాక్షి'తో కొద్దిసేపు మాట్లాడారు.

– ఫీచర్స్ ప్రతినిధి, సాక్షి, విజయవాడ

రస రమ్యం

నాట్యం.. సౌమ్యం

సాక్షి : నాట్యం ఏ వయస్సులో ప్రారంభించారు?

సౌమ్య : నా ఐదో ఏటనే. తాతగారు భాగవతుల యజ్ఞనారాయణశర్మ, నాన్నగారు భాగవతుల వెంకటరామశర్మ నాట్యం చేయడం చూసి, నేను కూడా పాడుకుంటూ, అడుగులు వేసేదాన్నట. అది చూసి నాన్నగారు నాకు ఆ వయసులోనే నాట్యం నేర్పడం ప్రారంభించారట.

సాక్షి: కూచిపూడికి సంబంధించి ఏమైనా కోర్సులు చేశారా?

సౌమ్య : కూచిపూడిలో ఎంఏ, భరతనాట్యంలో పూణెలోని గంధర్వ మహావిద్యాలయ నుంచి ఎంఏ చేశాను. బీబీఎం పూర్తయ్యాక ఎంఏ ఇంగ్లిష్ చదువుకున్నాను. యూనివర్సిటీ ఆఫ్ గ్లోబల్ పీస్, పాండిచ్చేరి వారు 'గౌరవ డాక్టరేట్' ప్రదానం చేశారు. కూచిపూడిలో కొత్తదనంపై పీహెచ్‌డీ చేయాలని ఉంది.

సాక్షి : నాన్నగారితో కలిసి చేసిన నృత్య కల్పనలు ఏమైనా ఉన్నాయా?

సౌమ్య : కూచిపూడిలో యక్షగానాలు, జోగిని, సమైక్య భారతి, అమరావతి నృత్య రూపకాలకు నాన్నగారితో కలిసి పనిచేశాను.

సాక్షి : వివాహం కాగానే మహిళలు కుటుంబానికే అంకితమైపోతారు. మీరెలా సమర్థించుకుంటున్నారు?

సౌమ్య : తల్లిదండ్రులతో పాటు మావారు కూడా నన్ను ప్రోత్సహిస్తున్నారు. మాకు ఒక అబ్బాయి. ఒకటో తరగతి చదువుతున్నాడు. ఇంటికి, నాట్యానికి సమప్రాధాన్యత ఇస్తున్నాను.

సాక్షి : నేటితరం నాట్యం పట్ల అంకితభావం కోల్పోతున్నారు. అందుకు కారణం?

సౌమ్య : గతంలో ఉన్న అంకితభావం ఈరోజుల్లో లేదు. ప్రస్తుతం ఉన్న విద్యావిధానం కూడా ఇందుకు కొంత కారణం. తల్లిదండ్రులు కళలకు ద్వితీయ ప్రాధాన్యత ఇస్తున్నారు. గురువులకు గౌరవ మర్యాదలు ఇవ్వడం కూడా తగ్గిపోయింది. నాలుగైదు అంశాలకే ప్రదర్శనలు ఇవ్వాలనుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో కూడా నాట్యాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెడితే విద్యార్థులకు నాట్యంపై శ్రద్ధ కలిగే అవకాశం ఉండొచ్చు.

సాక్షి : మీ నాట్య ప్రయాణం గురించి..

సౌమ్య : ఇప్పటివరకు దేశవిదేశాల్లో నాలుగైదువేల ప్రదర్శనలిచ్చాను. 'కళామండపం'లో విజిటింగ్ టీచర్‌గా వెళ్తుంటాను. మైసూరు దసరా ఉత్సవాల్లో, తంజావూరు బృహదీశ్వరాలయం, దుబాయ్ షాపింగ్‌మాల్‌లో నాట్యం చేయడం ఒక మధురానుభూతి. అన్నిచోట్లా నాట్యం చేస్తూ వివరిస్తాను. సమైక్యాంధ్రప్రదేశ్ నిర్వహించిన కూచిపూడి యక్షగాన పోటీల్లో పాల్గొన్న మొత్తం 30 బృందాల్లో ప్రథమస్థానంలో నిలిచాం. ఢిల్లీ స్కూల్‌లో మూడురోజుల పాటు కూచిపూడి ప్రాధాన్యాన్ని వివరించాను. 'సరస్వతి' నృత్యరూపకం విజయవాడలో మొదటిసారి ప్రదర్శించాను.

సాక్షి : కూచిపూడిలో వింత పోకడలు కనిపిస్తున్నాయి? సంప్రదాయ నాట్యం అవుతుందా?

సౌమ్య : కూచిపూడితో ఫ్యూజన్, ఫీట్లు చేయకూడదు. డ్యాన్స్ డ్రస్ వేసుకుని.. సినిమా పాటలకు నర్తించడం, కేన్ రింగులు, కుండలు, మేకులు, గాజు పెంకులపై నాట్యం చేసి కరతాళ ధ్వనులు అందుకుంటూ అదే కూచిపూడి అంటుంటే బాధగా అనిపిస్తుంది. కూచిపూడి జతులను విలక్షణంగా ప్రదర్శించినా కొత్తదనమే అవుతుంది కదా. 'తరంగం' నర్తించేటప్పుడు తలపై చెంబు కూడా ఉండకూడదన్నారు డాక్టర్ వెంపటి చినసత్యం గారు. పళ్లెం మీద కేవలం ఒక్క నిమిషం మాత్రమే నాట్యం చేయాలన్నారు.



ఏయే అంశాలు ఇష్టపడతారు?

స్త్రీశక్తికి నిదర్శనమైన 'మహిషాసురమర్దని', 'ఇదిగో విశ్వమోహిని' లో మోహిని చాలా ఇష్టం. శ్రీమద్భగవద్గీత, రామాయణం, వివేకానంద, అన్నమయ్య ఎన్ని చేసినా నాకు 'కృష్ణుడు' అంటే విపరీతమైన భక్తి. శ్రీమద్భగవద్గీతలో కృష్ణ వేషధారణకు 'స్వర్ణసిద్ధేంద్రయోగి' ప్రప్రథమ పురస్కారం అందుకున్నాను.


మహిషాసుర మర్దనిగా సౌమ్య

Interview